THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

Third day of the Fourth Session of the

Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Monday, the 29th June 1964.

The House met at Half past Eight of the Clock.

(*Mr. Speaker in the Chair*)

ORAL ANSWERS TO QUESTIONS

Tahsildars in West Godavari District

21—

*33 (2811) Q.—*Sri A. Sarveswara Rao (Eluru)*;- Will the hon. Minister for Revenue be pleased to state :

(a) the number of Tahsildars appointed after the post was Gazetted in West Godavari District ;

(b) whether the salaries of the said Tahsildars were not paid for six months; and

(c) if so, the reason ?

The Minister for Revenue (Sri N. Ramachandra Reddy) :— (a) EIGHT

(b) and (c) :

After the posts of Tahsildars have been made Gazetted with effect from 1-6-1961, the Accountant General has refused to issue payslips unless the temporary appointments made by collectors are ratified by Government. In three cases, there was correspondence between the Collector, Accountant General and the Government as a result of which ratification of their appointments was held up for about six months and consequently they could not be paid salaries for that period. The Government issued clarification in the matter and orders ratifying the temporary appointments have also been issued. Their salaries are now being drawn regularly.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు :— అధ్యక్షా, ఈ ఆరునెలల పీరియడ్‌కు ఎప్పుడు పే చేశారు ?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి :— మొత్తము ఇచ్చేసినారు.

శ్రీ వి. సత్యనారాయణ :—(పెనుగొండ) :— అధ్యక్షా, హైవేస్ డిపార్టుమెంట్‌కు యీ లాండ్‌ఎక్విజిషన్ చేయటం కొరకు లాండ్‌ఎక్విజిషన్ తహశీల్‌దార్స్ అని—కొంతమంది తహశీల్‌దార్స్‌ను నిర్ణయించారు. గత సంవత్సరంనుండి ఒక్కనయాపైసకూడ వెస్టుగోదావరి జిల్లాలో ఆ తహశీల్‌దార్స్‌కు జీతాలు అందలేదు. ఆ విషయం ప్రభుత్వదృష్టికి వచ్చిందా ? వస్తే, తక్షణమే చర్యలు తీసుకొంటారా ?

Sri N. Ramachandra Reddy :— No, Sir. Anyway I will take the information and find out the details.

శ్రీ టి. నాగిరెడ్డి (పుట్లూరు) :— అధ్యక్షా, అసలు ఎపాయింట్ చేసిన తర్వాత రేటిఫికేషన్‌కు అన్ని నెలలు ఎందుకు పట్టిందండి ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:— పూర్వం ఆంధ్రలో తహశీల్‌దార్స్ నాన్‌గెజిటెడ్‌గా ఉండేది. తర్వాత వారిని గెజిటెడ్ చేసిన తర్వాత, ఫస్టు ఎపాయింట్‌మెంట్ ఏదైతే ఉన్నదో, అది గవర్నమెంట్ రేటిఫికేషన్ కావలసిన అవసరం ఉంటుంది. కలెక్టర్స్ అక్కడ టెంపరరీ ఎపాయింట్‌మెంట్స్ ఇచ్చినారు. ఇచ్చి, దాని రేటిఫికేషన్ పంపలేదు. దానిపై ఎకౌంటెంట్ జనరల్ అబ్జక్షన్ చేసినాడు. రేటిఫికేషన్ వస్తుందని, మొదటి మూడు మాసాలు ఇచ్చినారు. తర్వాత యీ అబ్జక్షన్ చేసినారు. తర్వాత, ఎకౌంటెంట్ జనరల్ నుండి గవర్నమెంట్‌కు, గవర్నమెంట్ నుండి కలెక్టర్‌కు జరిగిన కరస్పాండెన్స్‌లో కొంత ఆలస్యం అయినది.

శ్రీ పి. గున్నయ్య (కొత్తూరు) :— అధ్యక్షా, 8 మంది తహశీల్‌దార్స్‌ను వేశామని మంత్రిగారు చెబుతున్నారు. ఒక్క పశ్చిమగోదావరిజిల్లాలోనే యీ 8 మందిని వేశారా? రాష్ట్రం మొత్తంమీద ఆ ఎపాయింట్‌మెంట్స్ వేయటం జరిగిందా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— ఎక్కడెక్కడ వేకెన్‌సీస్ ఉంటాయో, అక్కడ వేశారు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) :— ఎపాయింట్‌మెంట్స్ అయిన తర్వాత రేటిఫికేషన్ చేయకపోతే ఆ ఇన్‌కంబెంట్స్ నష్టపడుతున్నారుకదా దానిమీద కలెక్టర్ చేసిన పొరపాటుకు ఏదైనా చర్యతీసుకొన్నారా? వారినుండి ఏదైనా ఎక్స్‌ప్లనేషన్ అడిగారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— వ్రాసి పంపించటం జరిగింది. These lapses will not occur in future. వెంటనే గవర్నమెంట్ రేటిఫికేషన్ తీసుకోవలసిన అవసరం ఉంటుంది, అప్పుడు జరిగిన పద్ధతి ఏమీ బాగాలేదు" అని కలెక్టర్స్ అందరికీ వ్రాయటం జరిగింది

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా, ముందు ఏమి తీసుకొంటామన్నదికాదు. అసలు చేసిన తప్పుకు శిక్ష పడిందా, లేదా? అసలు సెన్సూర్ అయినా చేశారా, లేదా? లేకపోతే ఇట్లాగే పోతుంది.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— సెన్సూరైతే చేయలేదుగాని — These should not be repeated in future అని వ్రాయటం జరిగింది.

శ్రీ వి. విశ్వేశ్వరరావు (మైలవరం) :— అధ్యక్షా, మంత్రిగారు రేటిఫికేషన్‌కు ఆరునెలలు పట్టిందని చెప్పారు. ఎకౌంటెంట్ జనరల్‌కు గవర్నమెంట్‌కు మధ్య కరస్పాన్‌డెన్స్ జరగటానికి ఆరు నెలలు పట్టిందని చెబుతున్నారు. గవర్నమెంట్, అకౌంటెంట్ జనరల్ కూడ ఇక్కడ హైదరాబాద్‌లోనే ఉన్నారు కదా. కలెక్టర్ నుండి ఒకసారి రిపోర్టు వస్తే సరిపోతుంది. ఎందుకని ఆరునెలలు పట్టింది? ఇంత కాలం ఆలస్యం కావటానికి కారణం ఏమిటో? ప్రభుత్వం పరిశీలించి, యీ ఆలస్యానికి కారణమైన రెడ్‌టేపిజానికి ఉన్న కారణాలు పరిశీలించి, ప్రభుత్వం తగు విచారణ చేస్తారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— ఇందులో రెడ్‌టేపిజమ్ ఏమీ లేదండి, ఎకౌంటెంట్ జనరల్ నుండి ఇక్కడకు ఆరునెలలు పట్టిందని నేను మనవిచేయలేదు. మొత్తము పీరియడ్ ఆరు నెలలు అయిందని మనవిచేశాను.

శ్రీ టి. నాగిరెడ్డి :— అధ్యక్షా, అసలు ఇట్లాంటి విషయం జరిగినపుడు, ఎందుకు ఇది జరిగింది అనేది విచారణ చేయక, దానికి ఒక తాఖీదు పంపించి–ఇక మీదట ఇలాంటివి జరగకూడదు అని వ్రాసినంత మాత్రమునే పరిస్థితులు బాగుపడవు అనేది మన గత అనుభవములో తెలిసినదే కదా! ఎందుకు యీ విధమైన పరిస్థితి ఏర్పడింది, అని ప్రభుత్వం ఎందుకు విచారణ చేయలేదు?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— విచారణ చేసిన తర్వాతనే వ్రాసి పంపించారు.

శ్రీ టి. నాగిరెడ్డి :— అధ్యక్షా, ఈ ఆలస్యానికి కారణం ఏమిటో, ఆ విచారణ లో తేలిన ఫలితం ఏమిటో చెబుతారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— ఫలితం ఏమంటే— "ఇక ముందు జరగ కూడదు, అక్కడ ఇన్‌కంబెంట్స్ ఎవరైతే ఉన్నారో వారికి చాలా నష్టం జరుగుతుంది" అని ఒక విధమైన వార్నింగే అనుకోండి—వార్నింగ్ అని వ్రాయక పోయినప్పటికీ– ఇవ్వటం జరిగింది.

That is a warning itself. And the Collecter is a senior officer and he should not repeat and he will not repeat.

శ్రీ టి. నాగిరెడ్డి :— అధ్యక్షా, నా ప్రశ్న అదికాదు. ఎందుకు యీ ఆలస్యం జరిగింది అన్నదానిమీద విచారణ జరిపారు, అని చెప్పారు. ఎందుకు జరిగింది? అని ఆ విచారణలో తేలింది? అన్నది నా ప్రశ్న. అది నాకు కావలసిన సమాధానము. అప్పుడే ప్రభుత్వం ఇచ్చిన లెటర్– "ఇక మీదట ఇట్లాంటివి జరగకూడదు" అన్నది. అసలు సక్రమమైనదా? కాదా? అని విచారించటానికి వీలుంటుంది, లేకపోతే ఉండదు అని నా మనవి.

Mr. Speaker :— Why are you taking such serious notice ?

Sri T. Nagi Reddy :— That is because we have found out in a number of Reports that Government does not take such lapses seriously and does not go into the causes for the delay and therefore they are not able to control the administrative machinery.

Mr. Speaker:— It is not as though this is only a case of delay of six months, There are cases where there is a delay of six years or ten years.

(Laughter)

Sri. T. Nagi Reddy :— Therefore, they should be able to explain the reasons for the delay. Otherwise, they will not be able to check up. How are they going to administer the medicine if they do not know what the disease is.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— ఇదివరకే మనవిచేశాను. ప్రత్యేకంగా ఏమీ లేదు. వారు క్లేరిఫికేషన్ అడిగారు. గెజిటెడ్ ఆఫీసర్స్ ఆంధ్రప్రాంతంలో తహశీల్దార్స్ లేరుగనుక, యీ జి. ఒ. బహుశా వారిదృష్టికి రాకపోవచ్చు.

Anyway that is a lapse. That is why they have been instructed not to repeat it in future and that they should be careful.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు :— అధ్యక్షా, ఇకముందు ఆలస్యం జరగకూడదు. అన్న విషయం ఒక్క పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ కే పంపించారా? ఈ సందర్భములో ఇలాజరిగింది, జాగ్రత్తగా ఉండాలి; అని ఇతరకలెక్టర్స్ కు కూడ పంపించారా?

Sri. N. Ramachandra Reddy:— A general circular has been issued.

District Gazetteers

22—

* 740 (1519) *Q— Sri N. Venkataswamy* (*Paruchura*) :— Will the hon. Minister for Revenue be plased to state:

(a) Whether any District Gazetteers for Anatapur and Cuddapah districts were published in the recent past; and

(b) Whether District Gazetteers have also been published in the recent past for any other districts, beside the above two districts ?

Sri. N. Ramachandra Reddy:

(a) No, Sir.

(b) No, Sir.

State Editor of District Gazetteers

23—

* 798 (3323) *Q.— Sri M. Pitchaiah (Pekaraopet)* :— Will the hon. Minister for Revenue be pleased to state :

(a) the work done by the State Editor of District Gazetteers during 1962-1963; and

(b) the amount of expenditure incurred for the maintenance of the said Office during the said year ?

Sri. N. Ramachandra Reddy :—

(a) Compilation of various draft Chapters pertaining to Cuddapah district and collection of material pertaining to Cuddapah, Anantapur, Kurnool and to a lesser extent, Guntur districts. Simultaneously material was also collected about other districts including some preliminary village accounts partaining to some of the Telangana districts.

(b) Rs. 1,80, 827 (Rupees one lakh eighty thousand eight hundred and twenty seven only.)

శ్రీ ఎస్. వేమయ్య (బుచ్చిరెడ్డిపాలెం) :— అధ్యక్షా, ఈ జిల్లాగెజిట్లు పబ్లిష్ చేయటం, దానియొక్క పర్పస్ తీరిపోయిన తర్వాత ఎప్పుడో ఆలస్యంగా పబ్లిక్‌కు మెంబర్స్‌కు వస్తున్నవి. వాటి ఉపయోగము కనబడటములేదు. సకాలంలో ఇవి అందజేయటానికి ఏవైనా ప్రయత్నాలు జరుగుతున్నాయా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :—వారు అడిగింది వేరండి. వారు అడిగింది ఎడ్మినిస్ట్రేషన్ రిపోర్ట్స్ అనుకుంటాను. గెజిటీర్స్ క్వశ్చన్ వేరు; ఎడ్మినిస్ట్రేషన్ రిపోర్ట్స్ వేరు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— వారు జిల్లా గెజిట్స్ సంగతి అడుగుతున్నారు. ఈ ప్రశ్న గెజిటీర్స్ సంగతి. గెజిటీర్స్ మళ్ళీ రివైజ్ చేసి పబ్లిష్ చేయాలని గవర్నమెంట్ ప్రపోజల్స్ పెట్టింది. ఇప్పటికి ఆరు సవంత్సరాల నుండి నడుస్తున్నది. ఒక ఆఫీసర్ అక్కడ ఉన్నారు. ఒక్క రిపోర్టు రాలేదు. స్టాఫ్ రోజురోజుకు తగ్గిస్తున్నారు. అతడు అసమర్థుడని తొలగించి, ఇంకొకరిని అక్కడ పెట్టటానికి ఆలోచిస్తున్నారా? లేకపోతే గెజిటీర్స్ మానుకోదలచుకొన్నారా?

Sri N. Ramachandra Reddy :— I had a discussion with the Hon'ble Member in this connection two months back and we have taken a decision to reorganise the whole thing and of course the matter will be expedited.

శ్రీ ఎస్. వెంకటస్వామి :— అధ్యక్షా, ఈ జిల్లా గెజిటీర్స్ విషయంలో ఏ ఏ జిల్లాలకు ఇంతవరకు పబ్లిష్ చేశారు? రిసెంట్ ఇన్‌ఫర్మేషన్ ఏ పద్ధతిలో ఇస్తున్నారు? అది సెలవిస్తారా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— ఏ జిల్లావీ పబ్లిష్ కాలేదని ఇంతకుముందే మనవి చేశాను. గెజిటీయర్స్ డిపార్ట్‌మెంట్ ఏర్పాటయి నాలుగు సంవత్సరాలైనది, నాలుగు సంవత్సరాలనుండి ఒక జిల్లాకు సంబధించి కూడ పరిశీలన కాలేదు. బహూశా 10, 15 రోజులలో కడపజిల్లాది మాత్రం పబ్లిష్ అవుతుంది. దాంతోబాటే సైమల్‌టేనియస్‌గా మిగతా జిల్లాలయొక్క ఇన్‌ఫర్మేషన్ కూడ చాల వరకు సేకరించ బడింది. ముఖ్యంగా కర్నూలు, కడప జిల్లాల ఇన్‌ఫర్మేషన్ సేకరించబడింది. మిగతా జిల్లాలకు కొంత వరకు సేకరించబడింది.

అయితే All India Gazeteers department నుంచి ప్రత్యేకంగా యిది Administration report వలె తయారు కాకూడదు. దీనిలో కొంత research పద్ధతి గా కూడ ఉండాలి, పాత procedure ప్రకారం చేస్తే బాగా ఉండదు అన్న ధోరణిలో కాంప్ బెలియన్ system ప్రకారం వీటి యొక్క విచారణ జరుగుతున్నది. సమాచారం అంతా సేకరించ బడుతున్నది. కొంత research కూడ చేయబడుతున్నది కనుక కొంత ఆలస్యం జరిగింది. మిగతా రాష్ట్రాలలో కూడ యిదేవిధంగా మొదటి ప్రచురణకు మాత్రం 4,5 సంవత్సరాలు పట్టినట్లుగా నా దగ్గర ఫిగర్స్ ఉన్నది.

For example, among the Indian States, Andhra Pradesh ..

The organisation was set up in 1949 and the first publication was released in 1954. This is in Maharashtra. Similarly, in Bihar the organisation was set up in 1952 and the first publication was brought in 1957. In U. P. the organisation was set up in 1955 and the first publication was brought out in 1959. We have taken four years for the publication of the first issue. Anyway, as suggested by Mr. Vavilala Gopalakrishnayya, we have taken a decision to reorganise the whole thing and I think the subsequent issue will come out as early as posible.

శ్రీ ఎమ్. పిచ్చయ్య:-State Gazetteers Officer కు ఖర్చు లక్షరూపాయల పైగా అయింది అన్నారు. లక్షరూపాయలుఖర్చుపెట్టిన సంవత్సరంలో ఎంతపని జరిగింది? ఏమిచేశారు? ఆ గెజిటీర్ బోర్డు ఏమిపని చేయడానికి నియమించ బడిందో చెప్పారు తప్ప. Amount of work ఎంత జరిగిందో వివరించ లేదు. Actual గా ఆ సంవత్సరంలో వారు చేసిన పని ఏమిటో తెలియచేయాలని కోరుతున్నాను.

Sri N. Ramachandra Reddy : :- Compilation, research and collection of information --these are there. And we cannot weigh these things in a balance. Some Research Departments are there. If we want to just see the volume of the work, it is not possible. Research is a thing and we have to go deep into the matter and find out details and investigate into all the connected matters. It is difficult to weigh all these in a balance. We are collecting valuable information and the Gazetteers will be published as early as possible.

శ్రీ ఎస్. వేమయ్య .— Immediate గా uptodate గా తీసుకువచ్చేంత వరకు Skeleton staff అనేది లేకుండా ఆఫీసర్స్ను పెంచుతూ establishment ను కూడ పెంచినట్లు అయితే uptodate గా తీసుకు వచ్చిన తరువాత మరల తగ్గించు కోవచ్చు కాబట్టి Special Officer ను staff ను పెంచడానికి immediate గా steps తీసుకుంటారా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— ఆదేమనవి చేశాను. whole thing is being reorganised ఒక్క ఆఫీసర్ నే ఉంచి అన్ని Districts ను చేయమని చెప్పాలా? లేకుంటే time limit fix చేసి నలుగురు ఆఫీసర్స్ ను వేసి తొందరగా ముగించే ప్రయత్నం చేయవలెనా? అని.

All these are being looked into and an early decision will be taken and I think this delay will not be repeated.

శ్రీ బి. శ్రీరామమూర్తి (విజయనగరం) :— Reorganise చేయబడుతుంది అన్నారు. Reorganise చేయడం అంటే స్థూలంగా అందులో ఉన్న వివరాలు తెలియజేస్తారా? Time limit పెట్టి యింత కాలంలో పని పూర్తి చేయాలని ఏమైనా నిర్ణయం తీసుకున్నారా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి:-Time limit అనేది యిప్పుడే మనవి చేశాను. ఒక ఆఫీసర్ ను incharge గా పెట్టి వారికి వేరే నాలుగు జిల్లాలు ఏర్పాటు చేసినట్లయితే

తొందరగా ముగుస్తుంది. ఒకే ఆఫీసర్ పూర్తిగా మొత్తం State లో 20 Districts compile చేయాలంటే కొంత ఆలస్యం జరుగుతుంది కనుక ఏవిధంగా economy, efficiency, speedy disposal యివన్నీ దృష్టిలో పెట్టుకొని ఎట్లా చేయాలి అని ఆలోచన చేస్తున్నాము.

శ్రీ డి. సీతరామయ్య (మదనపల్లె) :— కడప జిల్లా గెజిటీర్ త్వరలోనే, 15 రోజులలో వస్తుందని చెపుతున్నారు, ఇప్పటికి దాదాపు 5 సంవత్సరములు అయింది. ఇంక 20 జిల్లాలలో చేయాలంటే చాల కాలం పడుతుంది. అందువల్ల నలుగురినో అయిదుగురినో Assistant Editors ను వేసి ఒక్కొక్కరికి రెండు జిల్లాలు యిస్తే అవి త్వరగా వచ్చే దానికి అవకాశం కలుగుతుందని మనవిచేస్తున్నాను. ఆవిషయమై ఆలోచన చేస్తారా?

Sri N. Ramachandra Reddy :— I have already answered this question.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— Gazetteers అని British timeలో వేశారు. వాటిని complete గా మరచి పోయేటట్లుగా వ్రాస్తున్నారా? ఆ meterialను కూడ తీసుకొని దాని తరువాత develop చేస్తున్నారా? నాకు యిచ్చిన information లో అదంతా కూడ బ్రిటిష్ కాలంనాటిది పనికిరాదని ఆ information అంతా త్రోసివేస్తాము అంటున్నారు. Actual material లో యిప్పటివరకు ఏమీ చిక్కులేదు. ఒక వేళ conclusions లో తేడావస్తున్నది. కాని actual material అప్పుడు ఉన్నది మరచిపోవడానికి వీలులేదు. ఆ విషయమై ఏమైనా ప్రభుత్వం చెప్పగలదా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి :— పాత material మనదగ్గర ఉండనే ఉన్నది. క్రొత్త material collectచేస్తున్నారు.

If there is any difference, of course research is being made and conclusions are arrived at.

Vamsadhara Project

24—

* 17 (1105) Q:— *Sri Vavilala Gopala Krishnayya* :— Will the hon. Minister for Public Works be pleased to state :

whether any fresh agreement has been reached with Orissa relating to construction of Vamsadhara Project and if so, what were the conditions, benefits derived and at what stage the construction stands?

The Minister for Public Works (Sri A. C. Subba Reddy) :—A statement is placed on the Table of the House

Statement Placed on the Table of the House.

At the Conference held on 4th September, 1962 and 30th September, 1962, between the representatives of Andhra Pradesh and Orissa, it was agreed that :-

(1) the design proposed for the flood bank and arrangements proposed for the drainage sluice under Neradi Bank were generally acceptable

(2) an outfall sluice on Orissa side has to be provided by the A. P Government for discharging a run-off of 1" per hour from the intercepted catchment behind the flood banks (the flood banks being formed with a free board of 6').

(3) the Orissa Government may be permitted to have a sluice on the left flood bank of Neradi Barrage at their cost to irrigate areas in Orissa on payment of proportionate cost of the barrage on the ayacut basis to the Andhra Pradesh Government.

(4) The demands of the existing irrigation both in Orissa and in Andhra Pradesh should be a first charge on the river, and

(5) water requirements of the existing irrigation in Andhra Pradesh would be about 10 TM. Cft., the utilisation of 47.4 TMC proposed to be utilised under the Vamsadhara Project being separate; and

(6) to share the yields of the Vamsadhara river on a 50 : 50 basis.

2. The benefit that accrued to this State consequent on the above agreement is that the dispute in respect of sharing the water has been amicably settled and the Andhra Pradesh State Government is now in a position to go ahead with the execution of the Project soon after the technical clearance of the Central Water and Power Commission, is received.

3. For the Neradi Barrage, the stage of works is as follows :—

1. The construction of permanent and temporary buildings at Amadalavalasa and Neradi are physically completed.

2. The special repairs to the Inspection Bungalow at Singidi have also been completed.

3 An approach road from M. 45/0 of Alikam and Battili road to Neradi Barrage site is physically completed.

4. For the construction of low diversion weir across Vamsadhara River at Neradi, well foundation work has been taken up departmentally to observe the departmental data for well sinking work and is in progress. About 26 out of 280 wells have been sunk to final depth and further work on the well foundations is in progress. The investigation of Right Bank High Level Canal from the Neradi Barrage is in progress.

5. The Project has not yet been technically cleared by the Central Water and Power Commission.

G. A. NARASIMHA RAO,
Additional Secretary to Government.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—వంశధార విషయంలో యిదివరకు 1959వ సంవత్సరంలో ఒక ఒడంబడిక జరిగింది. ఆ ఒడంబడిక ఏమైనదో చెప్పగలరా? దానికి దీనికి చాల తేడా అవుపడుతున్నది.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :—1962లో యింకొక ఒడంబడిక జరిగింది. latest ఒడంబడిక.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అందువల్ల fifty, fifty యివ్వడం జరిగేటప్పటికల్లా చాల నష్టపడ్డాము వంశధార water లో fifty, fifty అనేది latest agreement గా అవుపడుతున్నది. అంతకు ముందు agreement ప్రకారం water యింత యివ్వాలని లేదు. నేరేడు దగ్గర ఉన్నటువంటి కాలవ యిస్తాము అని చెప్పారు. ఇప్పుడు water అంతా చెరి సగం తీసుకున్నారు. అందువల్ల పెద్ద నష్టం వస్తున్నది వచ్చే ప్రాజెక్టు ఏమీ అవుపడడంలేదు. కనుక ఈ మార్పు ఎందుకు చేయవలసి వచ్చినదో ప్రభుత్వంవారు చెప్పగలరా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— వంశధార ప్రాజెక్టు తొందరగా తెద్దాము అని మార్పు చేయవలసి వచ్చినది. రెండు ప్రావిన్స్‌ల మధ్య dispute లో ఉంటే C. W. P. C. consent యివ్వదు. అందువల్ల fiifty, fifty percent యిస్తే మనకు కావలసినది, మనకు వస్తుంది, తప్పకుండా water ఉన్నది. అందువల్ల చేయవలసి వచ్చినది.

శ్రీ తెన్నేటి విశ్వనాథం (మాడుగుల) :— మొదటి clause విషయమై పెట్టిన cost కు proportionate గా నీటి supply తీసుకుంటాము అని వ్రాశారు. మొత్తం మీద river కు మాత్రం fifty, fifty అన్నారు. Expenditure కూడ fifty, fifty చేస్తే dispute ఉండదు. పని తొందరగా అవుతుంది.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— ఆయకట్టు proportion లో cost యిస్తారు. ఎక్కడ కట్టుకున్నా స్కీము, ఆయకట్ల proportion cost bear చేసుకొనేది, ఒప్పుకోవడమైనది.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :— ఒప్పుకోవడమైనది. బాగానే ఉన్నది. చివరికి మాత్రం fifty, fifty అనేశారు.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— Water distribution, fifty, fifty అన్నారు. వాళ్ళు ఒక స్కీము ఎక్కడైనా కడితే మనం use చేసుకొన్నంత మనం కడతాము. మనం కట్టినప్పుడు వాళ్ళు use చేసుకొన్నంత proportionate గా కడతారు.

శ్రీ కె. గోవిందరావు :— నేరేడు బ్యారేజ్ క్రింద ఏ ఏ తాలూకాలలో ఎంత ఆయకట్టు సాగులోకి వస్తుందో చెప్పగలరా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :- ఆ details యిక్కడ లేవు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :- ఈ మధ్యకూడ పత్రికలలో చూశాము. తుంగభద్ర ప్రాజెక్టు నుండి ఆంధ్రకు కావలసిన వాటా తగ్గించి వేశారని పత్రికలలో వచ్చింది. ఒరిస్సాతో దీనికి కూడ అటువంటి ప్రమాదం ఉన్నదేమో, దానికి steps తీసు కున్నారా? ఈ agreement లో అటువంటిది ఏమీ కనపడడం లేదు. దానిని గురించి ప్రభుత్వంవారు ఏమైనా ఆలోచిస్తారా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :- తుంగభద్ర నుంచి water తగ్గించలేదు. ఆదే మాదిరి ఉంటుంది. ఇది కూడ ఒక దఫా consent వచ్చిన తరువాత compromise అయిన తరువాత తగ్గించడానికి వీలులేదు.

శ్రీ కె. రాఘవులు (జనగాం) :— 1962 ఒడంబడిక ననుసరించి చెరిసగం నీరు యివ్వడానికి ఏర్పాటు అయినట్లుగా తెలుస్తున్నది. దీని వల్ల మనం ఆశించిన ఆయకట్టులో తగ్గింపు ఏమైనా జరుగుతుందని అంచనా వేయబడిందా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:— లేదండి మనకు కావలసినంత నీరు, మనం ఉప యోగించ దలచినంత నీరు ఈ సగంలోనే ఉన్నది.

శ్రీ పి. గున్నయ్య:— వంశధార విషయంలో ఎప్పుడూ ఒడంబడికలే. నేను పుట్టిన దగ్గర నుంచి చూస్తున్నాను. ఆ పనిని ప్రారంభించడానికి ప్రభుత్వం ఎప్పుడైనా ఏర్పాటు చేస్తుందా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:— C. W. P. C. వారు యింత వరకు consent యివ్వక పోయినప్పటికి పని ప్రారంభించి ఉన్నారు. నేరేడు బారేజ్ క్రింద 280 Wells sink చేయవలసి ఉంటే, 26 పూర్తిచేశారు. కొదమవి మరల ఈ సంవ త్సరం మొదలు పెట్టి పూర్తి చేస్తున్నారు.

శ్రీ టి. పాపారావు (నగరికటకం):— వంశధార క్రొత్త ఒడంబడికలో స్థల నిర్ణయం ఏమైనా చేశారా? ఈ ఒడంబడిక ప్రకారంగా Fifty, fifty, percent అయినప్పుడు ఈ estimation ప్రకారంగా ఎన్ని ఎకరాలు మన ఆంధ్రలో కలుస్తుందో తెలవిస్తారా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:— ఎకరాల information నా దగ్గర లేదు. వంశ ధారలో 100 T. M. C. of water వున్నదవి. దానిలో మనకు కావలసినది. 47. 44 T. M. C. అంతకు ముందు మనం definite గా 7 T. M. C. use చేస్తున్నాము. ఇంకా 4, 5 T. M. C. జాస్తి ఉన్నది.

శ్రీ పి. గన్నయ్య:— గొట్టవద్ద ప్రాజెక్టు కట్టడానికి ఏర్పాటుచేశారు. రెగ్యులేటర్ గనుక కట్టినట్లయితే మూడు లక్షల ఎకరాలకు పైగా కలుస్తుందని ఇంజనీర్సు, ముఖ్యమంత్రి గారు కూడా చెప్పారు. అందువల్ల గొట్టవద్ద రెగ్యులేటర్ కట్టడానికి ప్రభుత్వం పూనుకుంటుందా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:— C. W. P. C. వారు ఉత్తరువు యిచ్చిన తర్వాత, ధనాభావం లేక పోయినట్లయితే వెంటనే ప్రయత్నంచేస్తాం.

శ్రీ టి. పాపారావు:— అక్కడ రిజర్వాయరు కడతారో, రెగ్యులేటర్ కడతారో సెలవిస్తారా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:— ఇప్పుడు బ్యారేజి కడుతున్నాం. గొట్టవద్ద రిజర్వాయరు కడతాం.

శ్రీ కె గోవిందరావు:— వంశధార ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం చెబుతున్న విషయాలు మాకు స్పష్టంగా తెలియడంలేదు. ఎందుకంటే — ఒకసారి రిజర్వాయరు అంటున్నారు, ఒకసారి రెగ్యులేటర్ అంటున్నారు, మరోసారి బ్యారేజి అంటున్నారు మొత్తం మీద ఎంత ఆయకట్టు వస్తుందో కూడా తెలియడం లేదు. ఆవివరాలే వైనా మంత్రిగారు తెలియజేస్తారా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి — నేరడి వద్ద బ్యారేజి, గొట్టవద్ద రిజర్వాయరు, యీ రెండు స్కీమ్సు కూడా మీడియం స్కీమ్సు క్రిందవున్నవి. ఆ రెండూ వస్తాయి. ఇందులో indefinite గా ఏమీ చెప్పలేదు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు:— మంత్రిగారు తమ సమాధానంలో ఒక ఒడంబడిక జరిగిందని చెప్పారు. అసలు దానికిమళ్ళీ objections ఏమిటి? ఒక ప్రక్కన ఒరిస్సా ప్రభుత్వం, ఆంధ్ర ప్రభుత్వం, ఒక ఒప్పందానికి వచ్చిన తర్వాత సెంటర్ చెప్పే objections ఏమిటి? స్పెసిఫిక్ గా మంత్రిగారు చెబుతారా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:— ఆ details అన్నీ యిక్కడ ప్రస్తుతంలేవు objections వచ్చాయి. వాటికి reply మన యింజనీర్సు యిటీవలే పంపించారు. ముందు డిస్ప్యూట్ వున్నదని ఒకటి తర్వాత ఒకటిగా objections పంపుతూవుంటే వాటికి reply యిస్తూరావడం జరిగింది. జాస్తిగానే objections వచ్చాయి. ఇప్పుడవన్నీ పోయినవి. వెంటనే వస్తుందని ఆశిస్తున్నాం.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— మూడో ప్రణాళిక తయారు జేసేప్పుడు పోచంపాడు తర్వాత గీత గీసి or వంశధార అన్నారు. ఇప్పుడది or అయిందా, and అయిందా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి:— పోచంపాడు అండ్ వంశధార,

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— అది ఎప్పుడు వచ్చింది?

(No answer)

Rightside Canal For Thummur Anicut

25—

* 64 (1897) Q.—*Sri P. Bapayya(Tiruvuru):*—Will the hon. Minister for Public Works be pleased to state :

(*a*) the length of the left and right side canals dug from the anicut constructed at Thummur across the river Tammileru flowing between Krishna and WestGodavary Districts ;

(*b*) Whether the Government are aware that if the right canal is extended towards the south, an extent of 5,000 acres of land in the villages of Bharinipadu, Parvatipuram and Chinnampeta can be irrigated ; and

(*c*) whether any petitions regarding the said matter have been submitted to the Government from the ryots of those villages ?

Sri A. C. SubbaReddy :—

a) The length of the right side canal for Tumburu anicut is approximately 4 miles and that of left side canal is 8 miles 2 furlongs.

b) There is a proposal under investigation for extending the right side channel to benefit about 1000 acres. This proposal will benefit Bharinipadu village Another schcme namely Kotapadu-Chinnampeta channel to irrigate about 1,500 acres is under execution. This Schems is intended for filling tanks of Chinnapeta village. There is no possibility of feeding any anicut in Parvatipuram village.

Rambhotla-Palem Kavuru Cherukupalli Scheme for Electrificatian

26—

*68 (2137) Q.—*Sri K. Satyanarayana* (*Put by Sri M. Pitchayya*):— Will the hon. Minister for Public Works be pleased to state:

(a) whether Rambhotla-Palem-Kavuru-Cherukupalli scheme for Electrification was withheld after some partial work;

(b) if so, what are the reasons;

(c) what is the amount spent already on the above scheme; and

(d) whether the scheme will be completed in 1963-64?

Sri A.C. Subba Reddy:—

(a) The matter relates to the State Electricity Board, Andhra Pradesh. It has been reported that the scheme referred to, could not be completed in 1962-63.

(b) For want of funds.

(c) Rs. 1,33,000/-

(d) It is proposed to be completed in 1963-64

శ్రీ యం. పిచ్చయ్య:— చెరకుపల్లి వరకు ఎలక్ట్రిసిటీ యివ్వడం జరిగింది. తరువాత, చెరకుపల్లి. ఐలవరం మధ్యగ్రామాలు వ్యవసాయ రీత్యా చాలా బలమైన గ్రామాలు, ఇప్పటికి లక్ష రూపాయిల వరకు, అక్కడ ఖర్చుపెట్టడం జరిగింది. ఆ గ్రామాలకు కూడా ఎలక్ట్రిసిటీ యివ్వడానికి ఏర్పాటు చేస్తారా?

శ్రీ ఎ. పి. సుబ్బారెడ్డి:— ప్రయత్నం చేస్తాము.

Reservoir across Jalleru

27—

*134 (3165) Q.—*Sri K. Babu Rao* (*Polavaram*):— Will the hon. Minister for Public Works be pleased to state:

(a) whether investigation has been made by the Government for the construction of a reservoir across the Jullem at Jidipudi in Polavaram Taluk, West Godavary District;

(b) if so, the estimated amount of expenditure therefor;

(c) the total extent of land that can be brought into cultivation by the said reservoir; and

(d) whether the Government will take up and complete the same during Third Five-Year Plan period itself?

Sri A. C. Subba Reddy:—

(a) Yes, Sir. Detailed ievestigation has been carried out for forming a Reservoir across Jalleru near Jidipudi village, Polavaram Taluk.

(b) Rs. 45.57 lakhs including direct and indirect charges.

(c) 3,041 acres.

(d) There is no proposal to take up the scheme and complete the same during the III Five Year Plan.

Gottipalli Reservoir Scheme

28—

*159 (3382) Q.—*Sri P. Gunnayya:—* Will the hon. Minister for Public Works be pleased to state:

(a) when the construction work of the Gottipalli reservoir in Pathapatnam taluk Srikakulam District will be taken up as the same is under investigation of the Government since ten years; and

(b) the estimated amount of expenditure therefor?

Sri A.C. Subba Reddy:—

(a) The Government deferred the proposal of the Gottipalli Reservoir Scheme in 1957 in view of its low financial return.

(b) 9.33 lakhs.

శ్రీ పి. గున్నయ్య — 1957వ సంవత్సరం నుండి యిది పెండింగ్‌లో వున్నదని చెబుతున్నారు. ఎప్పుడు తిరిగి ప్రారంభిస్తారో తెలియజేస్తారా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— దీనిలోవచ్చే వడుంబడి చాలా తక్కువ కాబట్టి 1957వ సంవత్సరంలో యిది ఆపివేయబడింది.

శ్రీ పి. గున్నయ్య :— ఆ విషయం ఏ యింజనీరు వ్రాశారో తెలియదు. అప్పుడు పి డబ్ల్యు. డి మంత్రిగారు రెవిన్యూ మంత్రిగారి ఎదుటనే చెప్పారు, "చేస్తాం" అని. ఇప్పుడు "వరుంబడి తక్కువగా వస్తుంది కాబట్టి", అంటున్నారు అయిదారు గ్రామాలకు, నాలుగువేల ఎకరాలవరకు కలుస్తుందని చెప్పారు. కాబట్టి దానిని పునః పరిశీలించి పని చేయడానికి ప్రయత్నిస్తారా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ;— మైనర్ యిర్రిగేషన్ అభివృద్ధి చేయాలనే వుద్దేశంతో వీలువుంటే శాంక్షన్ చేద్దామని పునః పరిశీలించవలిసిందిగా యింజనీర్సుకు ఆజ్ఞ యివ్వడమైనది. వారు పునః పరిశీలన చేస్తున్నారు.

Inland Navigation

29—

*181 (3616) Q.—*Sri E. Ayyapu Reddy (Midthur):—* Will the hon. Minister for Public Works be pleased to state:

(a) whether the Central Planning Commission has allotted any amount for Inland Navigation in 3rd plan;

(b) whether any proposal for construction of a link canal from Srisailam project to the Sea via, Somasila Dam, as provided in the Krishna Pennar Project, is under consideration; and

(c) whether there are proposals to devise canals for inland navigation from the proposed Srisailam Dam?

Sri A.C. Subba Reddy:—

(a) Yes Sir. The Govenment of India Ministry of Transport have allotted Rs 10 lakhs for I.W.T. in Andhra Pradesh during the 3rd Five Year Plan period.

(b) No, Sir.

(c) No, Sir.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :- సెంట్రల్ గవర్నమెంటు పదిలక్షలు యిచ్చింది అన్నారు. ఇది బకింగ్‌హామ్ కెనాల్ అభివృద్ధి చేయడానికా; Inland navigation ఎక్కువ చేయడానికా? మంత్రిగారు చెబుతారా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :- Inland navigation మన రాష్ట్రంలో improve చేయడానికి—అందులో బకింగ్‌హామ్ కెనాల్ చాలాకాలం నుండి అధమస్థితి లో వున్నది—దానిని improve చేయాలని. కంట్రాక్టర్సు సరిగా చేయరేమోనని యీ పదిలక్షలతో రెండు డ్రెడ్జర్స్‌కొరకు ఆర్డరువేయడం జరిగింది.

శ్రీ యస్. వేమయ్య :- ఈ plan కొరకు పదిలక్షలు ఎప్పుడు ఇవ్వడం జరిగింది? అందులో ఎంత ఖర్చు పెట్టబడింది? బకింగ్‌హామ్ కెనాల్ గురించి పదేపదే ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది. పడవలపై జీవించే వేలకొలది ప్రజలు ఎన్నో యిబ్బందులకు గురి కావలసి వస్తున్నది. దీనిని, యిప్పుడు కొత్త మెషినరీ తీసుకొచ్చి చేయాలి అంటున్నారు. అది ఏస్థాయిలో వున్నది; ఇంకా అందులో యిబ్బందులేమైనా వున్నాయా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :- ఈ పదిలక్షలతో రెండు డ్రెడ్జర్స్‌కొరకు ఆర్డరివ్వడం జరిగింది. అవి యితరదేశాలనుంచి రావాలి. దానికి కావలసిన foreign exchange allow చేశారు. ఆర్డర్ చేశాము. త్వరగానే వస్తుందని నేను ఆశిస్తున్నామ.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- రెండవ పంచవర్షప్రణాళికలో సెంట్రల్ గవర్నమెంటు బకింగ్‌హామ్ కెనాల్‌ను డెవలప్ చేయడానికి మూడుకోట్ల రూపాయలు యివ్వడం, దానిపై suggestions పంపించమని Planning Commission ను కోరడం, కొన్ని సలహాలు దానిపై యివ్వడం జరిగింది. అది ఏస్థాయిలో వున్నదో? మంత్రిగారు చెప్పగలరా?

Sri A. C. Subbareddy:— **That is a separate question, Sir.**

శ్రీ ఎన్. వెంకటస్వామి :— రెండు డ్రెడ్జర్స్ తెప్పిస్తాం అంటున్నారు. వాటి ఖరీదు ఎంత? వాటికి పోగా, ప్రత్యేకం పనికొరకు ఎంత మిగులుతుంది?

శ్రీ ఎ. సి సుబ్బారెడ్డి ;— రెండు డ్రెడ్జర్స్ దాదాపు పదిలక్షలు అవుతుంది.

శ్రీ వి. విశ్వేశ్వరరావు ;— మంత్రిగారు డ్రెడ్జర్స్ తెప్పిస్తాం అంటున్నారు. Inland navigation కు యివి ఎంతవరకు ఉపయోగపడతాయి కెనాల్ improvement కు యివి వుపయోగపడతాయా? దానికేమైనా plan వేశారా?

శ్రీ ఎ. సి సుబ్బారెడ్డి ;— ఇప్పుడు బకింగ్‌హామ్ కెనాల్‌ను improve చేయాలంటే డ్రెడ్జర్స్ కావాలి. వావిలాల గోపాలకృష్ణయ్యగారు చెప్పినట్లుగా మూడు కోట్లు యిచ్చినా, కంట్రాక్టర్సుకు యిస్తే, అందులో 50 లక్షలకు తగిన పని అయినా జరుగుతుందా? అని నాకు సందేహముగా వున్నది. ఎంతచేసినా ఈపని నీళ్ళలో కాబట్టి ఎట్లాగో అట్లా యిసక త్రోసి డబ్బుతీసుకోవడం తప్ప యింకేమీ జరగదనే వుద్దేశంతో లోతు చేయడానికి డ్రెడ్జర్స్ వుపయోగ పడతాయని ఆర్డర్ చేయడం జరిగింది.

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య :— ఇప్పుడు మన ప్రభుత్వం ఖర్చుపెట్టే బదులు మూడు కోట్లరూపాయలు సెంట్రల్ గవర్నమెంటు పెడతామంటున్నది కాబట్టి, ఆ డబ్బును వుపయోగించుకుంటే, మనం ఖర్చు పెట్టవలసివచ్చే డబ్బు యింకొక దానికి వుపయోగపడుతుందికదా. ఆ విషయం తిరిగి ఆలోచిస్తారా, ఆ కాగితాలు కావాలంటే నావద్ద వున్నాయి, యిస్తాను.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :- అది separate question అని మనవిచేశాను. అయినా, వారు చెప్పారు కాబట్టి నేను అది వుందో, లేదో చూస్తాను. వుంటే ఎందువల్ల ఆగింది అనేది ఆలోచిస్తాను.

Houses to the Police Constables

30—

*567 (3930) Q. -*Sri S. Vemayya:*- Will the hon. Minister for Home be pleased to state:

(a) the estimated amount required for the department of Police to build houses to Police Constables in the State now; and

(b) whether the Government of India has given any financial assistance for the construction of houses for

Police Constables in the State during 1961-62, 1962-63 and 1963-64?

The Minister for Home (Sri Mir Ahmed Alı Khan):—

(a) It is estimated that roughly about Rs. 18,22,28,000/ will be required to build residential accommodation for such of those Police Constables and Head Constables as have not so far been provided with Government-built residential accommodation.

(b) Yes, Sir.

Sri S.V‹ mayya: May I know what is meant by "Yes" and what is the actual amount that has been received for the purpose referred to under question (b).

Sri Mir Ahmed Ali Khan:

1961-62:	40 lakhs.
1962-63:	36 lakhs.
1963-64:	29.50 lakhs.

Sri S.Vemayya: May I know what is the actual amount spent and what is the amount on hand?

Sri Mir Ahmed Ali Khan. The amount received in 1961-62 and 1962-63 is wholly spent and the accounts of 1963-64 are not yet received.

Sri S. Vemayya: May I know what are the places in which the buildings have been constructed so far and what are the places in which the buildings are in progress.

Sri Mir Ahmed Ali Khan: Almost the whole amount of 1961-62 was spent in building quarters for 317 persons at Yousuf Guda and out of the amount of 1962-63 also about 21 lakhs were spent on the second floor of the same quarters for 312 constables.

Sri M.Pitchayya: The amount granted in the year 1963-64 is less than the previous years' amounts. May I know the reason?

Sri Mir Ahmed Ali Khan: The amounts of 1963-64 are not wholly spent but there is a propos al to construct 101 quarters at Amberpet and 100 quarters at Saidabad and two barracks for accommodating 100 bachelors and purchases to construct under the subsidised industrial scheme at khammam which are under the occupat on of the police personnel on rental basis. and purchase 140 tenements constructed under the S. I H. S. scheme for the police personnel on rental basis at Warangal and acquisition of a private building in Nizamabad which is in the occupation of the Superintendent of Police on rental basis. These are the proposals and some work is already taken up fo' 1963-64.

Mr Speaker: The question is why the provision this year is less than in the previous. That is the question.

Sri Mir Ahmed Ali Khan: The Government of India sanctioned that much amount. We have represented to increase the amount for the coming years.

Mr.Speaker: That is the answer which you should have given, but you went on giving some other answer.

Sri A.Venkateswarao: Whether the Scheme would be extended to district and taluk headquarters.

Sri Mir Ahmed Ali Khan: According to the amount received, we will make the proposals.

Sri T.V.S. Chalapathirao: Are the Government constructing the new quarters to the police constables on the same design as the Britishers did or have they improved the plynth area and the pattern of the buildings

Mr. Speaker: Please repeat the question so that the Minister might understand.

Dr. T V.S. Chalapathirao: May I request the Minister to please state whether the Government is constructing the same type of quarters which the British did for these poor constables or are they improving the pattern of the quarters that they are at present being constructed?

Sri Mir Ahmed Ali Khan: The same type of quarters. For Head Constables they required fittings for all the sanitary arrangements costing Rs 6 or 7 thousand. Spending such an amount is an improvement. There is no other improvement

Dr T.V.S. Chelapathirao: Whether at least in the future constructions will the Government be pleased to consider that they should provide better type of quarters to the Police constables?

Sri K. Brahmananda Reddy: I think so subject to confirmation. I have seen some houses constructed in Guntur and elsewhere. They are of much better type and I have gone into one house in Guntur one year ago and I found them quite good. It is just an old type. But any way, I will confirm that impression and inform the House.

Sri Pillalamarri Venkateswarlu: Is there no difference in the plynth area of the quarters that are being constructed now and the quarters that were constructed previously.

Sri K. Brahmananda Reddy: I do not know what is ment by plynth area. I know definitely that there is much better improvement. From the houses I have seen I can say that there is an improvement.

Mr. Speaker: Please put the question to the Home Minister. The Chief Minister is not expected to reply all the supplementaries unless he wants to take up the responsibility of answering all the supplementaries

Sri Tenneti Viswanadham: He has personally visited a house and he just wanted to inform the House. Is there

any improvement in the sanitary arrangements or in the size and the number of rooms.

Sri K. Brahmananda Reddy: In the sanitary arrangements, in the convenience of the house and all that there is improvement.

Sri S. Vemayya: Arising out of the answer given by Home Minister, may I know whether the Goverment has got any programme to spend the 80 crores and odd and what is the time-limit that has been fixed to spend the amount?

Sri Mir Ahmed Ali Khan: The amouut is being spent on loans given by the Government of India. It instead of givng 30 to 40 lakhs, if they give 2 crores, if will be completed in 9 years. It depends on the loan amount given by the Government of India. The State Government has no resources for this because of the emergency and other necessities.

Sri Vavilala Gopalakrishnayya: When the Chief Minister said that there is improvement, is it in patterns. He has no complete knowledge of what is there inside the house. Probably it is in appearance. Is the pattern quite allright?

Sri K. Brahamananda Reddy: The patterns, the conveniences and sanitary arrangements are all quite allright. There is a good well-covered verandah and then there is a big room. There is another verandah and something else for kitchen etc; and there is separate provision for lavatory etc.

Reservation Of Posts For The Harijans In Zilla Parishads

31—

* 525 (3013) Q.—*Sri G. Suryanarayna (Ramthirtham:-)* Will the hon. Minister for Panchayati Raj be pleased to state :

(*a*) whether the Government have directed the Zilla Parishad to adhere to the reservation fixed for the Harijans in preparation of the panel of selected candidates by their selection committees for apointment as clerks, gramsevaks, gramasevikas and teachers ;

(*b*) whether all the Zilla Parishads in the State are implementing the orders ?

The Minister for Panchayat Raj :(Sri M. N. Lakshminarasayya):—

(a) Yes, Sir.

(b) Yes, Sir.

(ఎ.) అవును.

(బి.) అవును.

శ్రీ జి. సూర్యనారాయణ :— జిల్లా పరిషత్తుల ఉద్యోగాల సెలక్షను కమిటీలో హరిజనులకు రిప్రజెంటేషను లేదు. ఇకపైన అయినా ఆ సెలక్షను కమిటీలలో హరిజనులకు రిప్రజెంటేషను యిస్తారా?

శ్రీ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య :— ఈ ప్రశ్న అది కాదు.

Whether the Government have direcied the Zilla Parishad to adhere to the reservation fixed for the Harijans in the preparation of the panel of selected candidates by their selection committees for appointment as clerks... ఒక సైకిలు వుంది. ఆ ప్రకారం హరిజన కేండిడేట్స్ను వేస్తున్నాము. వారడిగే ప్రశ్న వేరు. ఉద్యోగాల సెలక్షను కమిటీలోనే హరిజనులను వేస్తారా అని అడుగుతున్నారు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ) :— (బి) కి అవును అన్నారు. మా అనుభవంవల్ల కృష్ణా జిల్లాలోగాని, ఇతర జిల్లాలలోగాని హరిజనులకు ప్రటెక్షనేటుగా యిస్తున్నట్లు లేదు. రిపోర్టులు తెప్పించి పరిశీలిస్తారా?

శ్రీ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య :— వచ్చిన రిపోర్టులు వున్నాయి. అన్ని జిల్లాలలోను సరిగా ఇంప్లిమెంటు చేస్తున్నట్లు రిపోర్టులున్నాయి. హరిజన కేండిడేట్స్ లేకపోతే విధిగా వేరేవారిని వేయవలసి వుంటుంది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :- హరిజన కేండిడేట్సు లేరని ఇంప్లిమెంటు చేయడం జరగడం లేదంటున్నారు. హరిజన కాండిడేట్సు లేనందువల్ల ఇంప్లిమెంటు కాకుండా పోతోందని మంత్రిగారి దృష్టికి వచ్చిందా?

శ్రీ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య :- వచ్చింది. ఏమి చేస్తాము? ఆ పోస్టు వేకెంట్‌గా పెట్టడానికి లేదు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :- Candidates ఉన్నప్పటికి వారిని సెలెక్టు చేయకుండా candidates లేరని త్రోసివేయడం జరుగుతోంది. ఈ సెలక్షన్ కమిటీలో హరిజనులకు రిప్రెజెంటేషన్ ఉంటేనే న్యాయంగా జరుగుతుందనే విషయం అంగీకరిస్తారా?

శ్రీ ఎమ్. ఎన్. లక్ష్మీనరసయ్య :- Candidates ఉన్నా, వారిని త్రోసి వేయడం జరిగిందని ఎటువంటి రిపోర్టులు నావద్ద లేవు. ఇటువంటివి ఏవైనా specific గా ఇస్తే, చర్య తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- గుంటూరు జిల్లాలోని గ్రామాలలో వున్న డిస్పెన్సరీలలో ఆయుర్వేదం డాక్టర్లను వేయడానికి హరిజనులు, Backward classes, scheduled tribes, నుంచి అప్లికేషన్లు రావాలి అని అన్నారు. ముగ్గురు అప్లికేషన్లు పెట్టారు. వాటిని త్రోసివేసి ఇతరులపై కమ్యూనిటీల వారికి ఇవ్వడం జరిగింది. ఈ విషయం ప్రభుత్వానికి రిప్రెజెంటు చేసుకోవడం కూడా జరిగింది. దానిని గురించి మంత్రిగారు ఏమైనా ఆలోచించారా? లేక ఆ కాగితం వారి వద్దకు ఇంకా రాలేదా?

శ్రీ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య :— Specific గా రాలేదు. నోట్ చేసుకుని పరిశీలనచేస్తాము. Required qualifications వుంటే తప్పకుండా తీసుకోవలసిందే, దానిని దర్యాప్తు చేసి సమాచారం అందజేస్తాం.

శ్రీ ఎం. పిచ్చయ్య :— ఉద్యోగాలు ఇచ్చేటప్పుడు employment exchange నుంచి పేర్లు తెప్పించడం, నిరాకరించడం జరుగుతోంది. Temporary appointments లో హరిజనులకు tribes కు అన్యాయం జరుగుతోంది. Temporary appointments లో కూడా communal rotation ప్రకారం వారికి ఇవ్వాలి, ప్లానింగ్, పంచాయతీరాజ్ డిపార్టుమెంటులలో హరిజనులకు tribes కు చాలా అన్యాయం జరుగుతోంది, Bureau of Economics and Statistics లో కూడా హరిజనులకు tribes కు ఒక్క ఉద్యోగం కూడా పది సంవత్స

రాలలో దొరకలేదు. వీటిని serious గా మంత్రిగారు ఆలోచించి పరిచేయడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ ఎం. ఎన్. లక్ష్మీనరసయ్య :— నేను కూడా రెండున్నర సంవత్సరాలు జిల్లాపరిషత్ ఛేర్మెన్‌గా పని చేసాను. నాకు తెలిసినంతవరకు candidates employment exchange నుంచి డైరెక్టు రిక్రూట్‌మెంటు కనుక ఆయా cadres లో ప్రపోర్షన్ ప్రకారం cycle అమలులో ఉంటుంది. ఆ ప్రకారం సెలక్షను అవుతుంది. ఎక్కడైనా అట్లా లేకుండా జరిగితే specific instances ఇస్తే చర్య తీసుకుంటాను అని చెబుతున్నాను. జిల్లా పరిషత్తు సెక్రటరీలు పైకిలు ప్రకారం సక్రమంగా అమలు చేస్తున్నామని వ్రాసారు.

శ్రీ ఎల్. లక్ష్మణదాసు (పాతపట్నం) :— హరిజనులు, గిరిజనులు candidates గా లేనప్పుడు ఇతరులకు ఇస్తామని అన్నారు. ఇతరులకు ఇచ్చేటప్పుడు backward communities కు preference ఇస్తారా?

శ్రీ ఎమ్. ఎన్. లక్ష్మీనరసయ్య:— Backward classes కు ఒక proportion ఉన్నది. General seats, scheduled castes seats, scheduled tribes seats అని ఉన్నాయి. Scheduled castes, tribes లేనపుడు backward classes కు ఇస్తున్నారు.

శ్రీ బి. శ్రీరామమూర్తి :— హరిజనులకు కేటాయించిన కోటా fillup కానపుడు అందుకు కారణాలు వివరిస్తూ ఎన్ని అప్లికేషన్లు వచ్చాయో, ఏ కారణం చేత పూర్తిగా నింపడం, సాధ్యం కాక పోయిందో వివరాలు అన్ని జిల్లా పరిషత్తు జనరల్ బాడీ మీటింగులో టేబిల్ మీద place చేసేటట్లు instructions జారీ చేస్తారా?

శ్రీ ఎమ్. ఎన్. లక్ష్మీనరసయ్య :— నాకు అభ్యంతరం లేదు— ఆ విధంగా జారీ చేయడానికి.

శ్రీ ఎస్. వేమయ్య :— ఎంత పర్సెంటేజి scheduled castes కు scheduled tribes కు fix చేసి implement చేయాలి అన్నారు. హరిజనులు, గిరిజనులు లేనందువల్ల ఇతరులకు ఇచ్చిన సందర్భాలలో జిల్లాల నుంచి ఏమైనా రిపోర్టులు ఉన్నాయేమో ఛోగట్టా ఇస్తారా?

శ్రీ ఎ. ఎన్. లక్ష్మీనరసయ్య :— Proportions ఇక్కడ ఉన్నాయి.

Village Level Workers :

No. of candidates selected	...	50
No. of candidates to be selected from the scheduled castes ...		8

No. of candidates selected. One. దీనికి candidates రాలేదు.

శ్రీ పి. గున్నయ్య :- హరిజనులకు, గిరిజనులకు ఉద్యోగాలు ఇవ్వడంలో బ్లాకులలోను, జిల్లా పరిషత్తులలోను, దరఖాస్తులు లేవని పూజ్య మంత్రి గారు సెల విస్తున్నారు. వారు జిల్లాలలో పర్యటన చేస్తూంటారు. కనుక జిల్లాలలో హరి జనులు, గిరిజనులు ఎంత మంది దరఖాస్తు పెడితే ఎంత మందిని వేస్తారో పరిశీలన చేసి వచ్చే శాసన సభలో నైనా సభముందు పెడతారా?

శ్రీ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య :— నేను పోయినపుడు విచారణ చేస్తూనే ఉంటాను. ఏమైనా ఉంటే instructions ఇచ్చి వస్తూంటాను. అప్లికేషన్లు అనేకం ఉంటాయి, Age, qualifications ఇటువంటివి ఎన్నో ఉంటాయి. జిల్లాలలోనికి వెళ్లినపుడు తప్పకుండా పరిశీలన చెస్తాను.

శ్రీ టి. వి. రాఘవులు :— మినిస్టరుగారి సమాధానం ఊహించుకున్న విధంగా చెబుతున్నారు. నేను Appointments Committee member గా చెబుతున్నాను. రూల్సు విషయంలో ఏమీ తకరారు లేదు. మనం ఉద్యోగాలు ఇవ్వడం గురించి ఒక Proforma ఇక్కడకు పంపాలి, హరిజనులకు సంబంధించినంతవరకు సెలెక్షన్ కమిటీలలో జాగ్రతగానే వ్యవహారాలు జరు గుతున్నాయి. కొన్ని కేడర్లలలో హరిజనుల అప్లికేషన్లు ఉండవు.' B. Ed. అసి స్టెంట్లు కావాలి అనుకోండి, ఒక్కొక్కప్పుడు కావలసినంత మంది రావడం లేదు. వచ్చిన వారికి ఇవ్వడం జరిగింది, కొన్ని కేడర్లలో హరిజనులు ఇతరుల కంటె ఎక్కువగా ఉద్యోగాలకు రావడం జరిగింది. వాటికి మేము బాధపడడంలేదు, రూల్సు లోకాని ఇప్పుడు జరిగేవిధానాలలో కాని అసంతృప్తి ఏమీలేదు. ఇటువంటివి ఉంటే జనరల్‌బాడీలో ఈ విషయం ప్రస్తావనకు వచ్చి చర్చకు తేవడానికి శాసన సభ్యులు అక్కడ Ex-officio members గా ఉన్నారు అని మనవి చేస్తున్నాము.

శ్రీ జి. సి. కొండయ్య (నెల్లూరు) :— ఈ ప్రశ్నసందర్భంలో గౌరవ సభ్యులు ఒక స్పష్టమైన సప్లిమెంటరీ ప్రశ్న వేశారు; గత పది సంవత్సరాలలోను Bureau of Economics and statistics లో హరిజనులకు ఒక్క-

ఉద్యోగం కూడా దొరకలేదని చెప్పారు. గత పది సంవత్సరాలలో హరిజనుల నుంచి ఎన్ని అప్లికేషన్లు వచ్చాయి, వస్తే వారికి, ఇప్పటివరకు ఇతరులకు ఇవ్వడానికి కారణాలు ఏమిటో వచ్చే సమావేశంలో నైనా సభముందు పెట్టిస్తారా?

శ్రీ ఎమ్. ఎన్. లక్ష్మీనరసయ్య:— ఇది Bureau of Economics and Statistics విషయంకాదు; ప్రత్యేక ప్రశ్న వేస్తే పరిశీలన చేస్తాము. ఇది జిల్లా పరిషత్తులకు సంబంధించినది.

శ్రీ టి. బాలకృష్ణయ్య (సత్యవేడు):— హరిజనులు, గిరిజనులు, తదితర వెనుకబడ్డ జాతులకు కేటాయించి ఉద్యోగాలు సక్రమంగా వారికి అందే రకంగా చూడడానికి ప్రభుత్వం ఏదైనా ఒక కమిటీ వేసి పరిశీలిస్తుందా? ఇది వరకు ఇటువంటిది చేసినదా; చేయకపోతే ఇక ముందైనా చేస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ ఎమ్. ఎన్. లక్ష్మీనరసయ్య:— Separate కమిటీ అవసరం లేదు. నేను ఊహించి చెప్పడం లేదు. నా వద్ద రిపోర్టులున్నాయి. We are strictly implimenting the Government orders అని ప్రతి జిల్లా పరిషత్తు సెక్రెటరీ వ్రాస్తున్నారు. దీనికి సెపరేట్ కమిటీ అవసరం లేదు.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:— రాఘవులుగారు West Godavari లోని అనుభవాన్ని బట్టి చెప్పిఉంటారు. ఆయన వంటి హరిజననాయకుడు మిగతా చోట్ల సెలక్షన్ కమిటీలలో లేనందువల్ల అన్యాయం జరుగుతుంది. మిగతా చోట్లకూడా హరిజనులు తప్పకుండా సెలక్షన్ కమిటీలలో ఉండాలని ప్రభుత్వం Instructions ఇస్తారా?

శ్రీ ఎమ్. ఎన్. లక్ష్మీనరసయ్య:— పరిశీలన చేస్తాము. ఇపుడే చెప్పటానికి వీల్లేదు.

District Marketing Societies

32—

* 826 (3845) Q—*Sri A. Venkateswar Rao* (*Narsampet*):—Will the hon. Minister for Co-operation be pleased to state :—

(a) whether any District Marketing Societies were organised in the State in the Co-operative year 1963-64; and

(b) if so, the names of the districts in which they were organised ?

(The Minister for Panchayat Raj deputised the Minister for Cooperation and answered the questions)
Sri M. N. Lakshminarasayya:—

(a) Yes, Sir. Three Districts Co-operative Marketing societies were organised in the year 1963-64.

(b) Khammam, Adilabad and Warangal Districts.

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు:— వరంగల్ నుంచి నామినేట్ చేసి పంపిస్తే దీనిని ఇంకా శాంక్షన్ చేసి పంపలేదు. అందువల్ల అక్కడ ఫంక్షన్ చేయడం లేదు కాదా!

శ్రీ ఎమ్. ఎన్. లక్ష్మినరసయ్య:— మొన్ననే రిజిష్టర్ అయినాయి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— క్రొత్త మినిస్టర్ గారు వచ్చి ఈ ప్రశ్నకైనా సమాధానం చెబుతారని అనుకున్నాము.

Mr. Speaker:— Some marriage is taking place in his house.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— ఈ House కు దర్శనం ఇవ్వలేదు.

శ్రీ టి. వి. ఎస్. చలపతిరావు (విజయవాడ సౌత్):— మార్కెటింగ్ సొసైటీలు ఆర్గనైజ్ చేశారు అంటున్నారు, అవి ఏమి చేస్తున్నాయి? ప్రభుత్వ direction లో వున్న Consumer Co-operetive Societies లో మాత్రమే కనీసం మాటికి 5 వంతులు అయినా తక్కువ ఉండాలని అన్నారు. అది అమలు జరుగుతున్నట్లు రిపోర్టు ఇచ్చారా?

శ్రీ ఎమ్. ఎన్. లక్ష్మినరసయ్య:— నా వద్ద Information లేదు, కోఆపరేటివ్ సొసైటీల ఉద్దేశమే అది. బజారులో కంటే తక్కువ ధరలకు దొరుకతాయని.

శ్రీ టి. వి. ఎస్. చలపతిరావు:— అమలు జరుగుతున్నట్లు ప్రభుత్వం తృప్తి చెందిందా?

Sri M. N. Lakshminarasaiah:— Please put a separate question.

Mr. Speaker: Question No. 33.

Sri A. C. Subba Reddy: Sir, Questions 33 and 34 may be taken up together.

Sri T. Nagi Reddy : Sir there is lot of difference between the two questions. The first question (No. 33) has been sent to the Assembly and then to the department somewhere in 1961-62 and 1962-63. It is very good that at least now the answer has come in 1964 June. Therefore, let the first question be answered first and we will know what exactly the answer is.
The amount proposed to be allotted to Kurnool district during 1962-63 is the question. We would like to know whether the Minister has given the amount allotted or proposed to be allotted.

Amount Sanctioned For Sinking New Irrigation Wells In Kurnool District

33—

* 3A (934) Q.— *Sri P. O. Satyanarayana Raju* (*Kosigi*) :— Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) the amount sanctioned during 1961-62 to Kurnool District as subsidy for sinking new irrigation wells ;

(b) the nember of such wells sunk during 1961-62; and

(c) the amount proposed to be allotted to Kurnool District during 1962-63 ?

(*The Minister for Public Works deputised the Minister for Agriculture and answered the questions*)

Sri A. C. Subba Reddy :—

(a) The amount sanctioned during 1961-62 to Kurnool District as subsidy for schemes under irrigation wells - Rs. 3.0 lakhs and odd.

(b) The number of wells sunk during 1961-62 is 60.

(c) The amount proposed to be allotted to Kurnool district during 1962-63 . . . . I am sorry, it is wrong, Sir. I will give it later.

Sri T. Nagi Reddi : The mistake arises because the question has come to be answered in 1964:

Mr. Speaker : The question itself was sent before allotment was made for 1962-63, some two years back. Now the question is answered after the year.

Sri T. Nagi Reddi : After two years are over.

Mr. Speaker : We have come to 1964 and the answer is being furnished now after 2 years.

Sri. T. Nagi Reddi: This is one of the glaring instances as to how our questions are being answered And this question is very simple to be answerd, within a course of a month or two. Will the hon Minister himself make enquiries as to how this question has not been answered so far? He must take very serious action on the departmental people who have refused to send an answer till 1964. What is the control of the Minister over the department?

Sri. A.C. Subba Reddi: Perhaps it was due to prorogation. I do not know how this has happened.

Mr. Speaker: The question was sent 2 years back and the Members have again revived it. You don't take shelter under the point that the Assembly was prorogued. When the question lapsed, they have got a right to revive it and the Speaker gives them the right.

Sri. A.C. Subba Reddi: I will request the Minister concerned to look into the matter.

Mr. Speaker: As a matter of fact, this delay was noticed by me and we called for explanation from the concerned department. That is what I said on this.

Sri. Pillalamarri Venkateswarlu: What is the explanation, Sri?

Mr. Speaker: They are taking action against the persons responsible. The concerned Minister is taking action.

Sri. Pillalamarri Venkateswarlu: What is the action?

Mr. Speaker: That remains to be seen. This was sent to the Agriculture Department and they will be responsible for the delay. I have written like this: 'Anyhow I would like to know as to who was responsible for the delay before the question comes up for answering in the House. It is now evident that the Agriculture Department is responsible for the delay. I would like to speak to the hon. Minister about this matter on the 27th regarding the action to be taken.' I spoke to the Minister day-before-yes erday and he promised to take action against persons responsible.

Irrigation Wells

34—

*818 (3721) Q.—*Sarvasri N. Venkata Swamy, T. Balakrishnaih & P. Gunnaiah:—* Will the hon. Minister for Agriculture be pleased to state:

the number of irrigation wells sanctioned in each district during 1962 63 and 1963-64 and the wells completed from among them so far?

Sri A.C Subba Reddy:—

A Statement showing the details of the number of wells sanctioned during 1962-63 and those completed so far in each of the districts in the State is placed on the Table of House.

Statement placed on the Table of the House

	Districts	Wells allotted 1962–63	Wells completed 1962–1963	Wells allotted 1963–64	Wells completed 1963 1964
1.	Anantapur	1,670	Nil	1,196	Nil
2.	Chittor	1,538	Nil	864	Nil
3.	Cuddapah	1,124	Nil	822	Nil
4.	East Godavari	610	134	314	3
5.	West Godavari	330	11	316	Nil
6.	Guntur	330	2	566	Nil
7.	Krishna	330	23	536	Nil
8.	Kurnool	1,390	Nil	818	Nil
9.	Nellore	1,030	30	784	Nil
10.	Srikakulam	760	42	586	Nil
11.	Visakhapatnam	1,018	200	586	Nil
12.	Adilabad	350	71	254	Nil
13.	Hyderabad	676	48	616	Nil
14.	Karimnagar	720	2	388	Nil
15.	Khammam	445	8	404	Nil
16.	Mahboobnagar	850	Nil	652	Nil
17.	Medak	600	8	430	Nil
18.	Nalgonda	693	16	616	Nil
19.	Nizamabad	240	34	236	Nil
20.	Warangal	495	Nil	276	Nil

శ్రీ ఎ. వెంకటేశ్వరరావు :— ఒకటికూడా కంప్లీటు కాలేదు కదండీ.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— టైము 1964 end వరకు ఉంది. ఈ month లో అయినా కంప్లీటు చేయవచ్చును.

శ్రీ ఎన్. వెంకటస్వామి :— అధ్యక్షా, 1964 మార్చి వరకు టైము ఉంది అంటున్నారు. ఇప్పుడు ఉదాహరణకు అనంతపురం జిల్లా తీసుకుంటే, 62—63 సంవత్సరంలో 1670 బావులు allot చేస్తే ఆ సంవత్సరంలో పూర్తి చేసినవి nil. 1963—64 లో కూడా nil ఉంది. ఆ సంవత్సరం మొదలుపెట్టినా యింతవరకు

పూర్తి కాకుండా 20 జిల్లాల పరిస్థితి అట్లాగే ఉంది. అసలు గవర్నమెంటుకి దీనిని పూర్తి చేయాలని ఉద్దేశ్యంలేకనా? తీసుకునే మనుష్యులు లేకనా? ఎందుకు lapse అవుతోందో తెలవిస్తారా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— ఈ wells అన్నీ జూన్ ఆఖరికి కంప్లీటు చేయాలి. తప్పకుండా అయిఉంటాయి. లేకపోతే They are not going to get this money as subsidy. They have to pay with interest. అందువల్ల తప్పకుండా కంప్లీటు అవుతాయి.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :— ఇప్పుడు 62-63 సంవత్సరంలో 15,199 allot చేస్తే 618 మాత్రం కంప్లీటు అయినవి. దాదాపు ఆరు జిల్లాలలో ఒకబావి కూడా complete చేయకుండా ఉన్నారు. దీనికి కారణాలు ఏమిటి? ఎందువల్ల ఇట్లా జరుగుతోందో ప్రభుత్వం పరిశీలించిందా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— బావులు త్రవ్వడం అంటే 2-3 సీజన్సు పడుతుంది. రైతుల యిబ్బందులు మనకు ఏమి తెలుస్తాయి? పాపం, వారికి చాలా డబ్బుకావాలి. 750 రూపాయలే కాదు. సీడెడ్ డిస్ట్రిక్టులలో బావులు త్రవ్వాలంటే మూడు నాలుగు వేలు అవుతుంది. మనం యిచ్చే 750 రూపాయలకు అయ్యేదా? పెట్టేదా? అందువల్లనే మనం 2000 రూపాయలకే రివైజు చేసుకొన్నాం, గవర్నమెంటు అప్పు యిచ్చేటట్లుగా. అందువల్ల అప్పు రానప్పుడు ఆలస్యం చేస్తుంటారు. అందువల్లకొంత ఆలస్యం అవుతుంది. ఆలస్యమును కొంత క్షమించి వారిచేత చేయించవలసిన బాధ్యత ఉంది.

శ్రీ టి. నాగిరెడ్డి :— The question Sir is : 62-63 లో allot చేసిన wells 62-63 లో ఎన్ని complete అయినవి? సాధారణంగా allotmen డిసెంబరులోనో, సెప్టెంబరులోనో జరుగుతుంది. 62 63 లో కంప్లీటు కావడం అసాధ్యం.

Therefore, if the question had been what wells were completed in 1963-64 and what allotments were made for 1962-63, then we would have got some answer. On the other hand, if we want to know what wells were completed in 1962-63 out of the allotments made for 1962-63, naturally there won't be many. That is how I understand the answer.

Sri A. C. Subba Reddy :— My answer has not been understood properly. I said, జూను తరువాత allotment s two

years టైము ఉంటుంది. Two years లోపలే చేయవలసి ఉంటుంది. అందువల్ల we cannot force them to do in that particular year అని clear గా చెప్పాను.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :— అధ్యక్షా, Wells పూర్తి చేయడంలో రెండు సంవత్సరాలుందని మంత్రిగారు చెబుతున్నారు. నిజమే, అయితే డిశంబరులో యివ్వడం జరుగుతున్నది. ఆ సంవత్సరంకూడా సగము సంవత్సరముగా ఉండి పోతుంది. పూర్తి సంవత్సరం ఉండడంలేదు. సరిగా సిమెంటు దొరకడంలేదు. తాలూకా ఆఫీసు చుట్టు తిరిగి నిస్పృహ చెందడం జరుగుతున్నది. ప్రత్యేకించి వెల్సుకి సిమెంటు కోటా యిచ్చేటట్లు చేస్తారా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— వెల్సుకి సిమెంటు కోటా అప్లయి చేస్తే తప్పకుండా యిస్తున్నారు. ప్రియారిటీకూడా ఉంది. జూనులో యిస్తున్నారంటే official year ending మార్చికి కాదు, జూన్, జూన్‌కి అన్నీ తయారు కావాలి. జూను లోపల కాకపోతే సెప్టెంబరు లోపల గ్రాంట్లు యిస్తున్నారు. అందులో జిల్లా పరిషత్తు సమితులకు యిచ్చినారు. తప్పకుండా త్వరగా యివ్వాలని యింతకుముందు రివెన్యూ డిపార్టుమెంటు దగ్గర ఉండేదానిని తీసి పరిషత్తులకు డిస్ట్రిబ్యూటు చేయమన్నారు. చేస్తే త్వరగా చేస్తాను. రైతులకు త్వరగా అందుతుంది అనే ఉద్దేశ్యముతో ఆ మాదిరిగా చేయడమైనది. త్వరగా అందాలని ప్రభుత్వఉద్దేశ్యము.

శ్రీ ఎం. లక్ష్మణస్వామి (కంకిపాడు) :— దీనిలో proportionate గా allot చేసిన దానికి పూర్తి చేసినదానికి కొంత percentage అయినా పూర్తి అవుతుందని నమ్మకం ఉంటుంది. కాని ఆ అవకాశం కనిపించడంలేదు. అందువల్ల మంత్రిగారు సీరియస్‌గా ఆలోచించి తొందరగా పూర్తి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటారా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— దానికి జవాబు నాగిరెడ్డిగారికి చెప్పాను. ఏమి టంటే సెప్టెంబరులోనో, అక్టోబరులోనో యిచ్చినవి కూడా పూర్తి అయిన బావులు అంతా ఇక్కడ రాలేదు. అందువల్ల యిబ్బంది ఉంటుంది గాని వేరేఏమీలేదు.

శ్రీ ఎం. రామగోపాలరెడ్డి (మైదారం) :— అధ్యక్షా, ఈ స్టేటుమెంటు చూస్తే తెలిసేది ఏమిటంటే, మన achievement 100 పర్సంటుకి against గా 0.2% achievement ఉంది. అందుకోసం ఇది నిరర్థకమని గ్రహించి ఈ స్కీముకి స్వస్తి చెబితే బాగుంటుంది. బావులు కావాలని అనుకుంటే ప్రభుత్వ పరంగానే ఎక్కడెక్కడైతే అనుకూలంగా ఉన్నాయో, కంటాక్టర్ల ద్వారా నిర్వహిస్తే బాగుంటుందని ప్రభుత్వానికి సూచిస్తున్నాను.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— సొంతంగా రైతు త్రవ్వుకునేబడులు కంట్రాక్టరు చేత త్రవ్వించమంటారు ఎందుకో, నాకు ఏమీ అర్థం కాలేదు వారి సూచన.

శ్రీ జి. సి. వెంకన్న (ఉరవకొండ) :— అధ్యక్షా, బావులుత్రవ్వడంలో 750 రూపాయలు సబ్సిడీ యిస్తే, మూడువేల రూపాయల వరకు బావులు త్రవ్వడానికి అవసరం ఉంటుంది. ఆస్తి ఎక్కువగా ఉన్నప్పటికైనా బావి కంప్లీటు చేయలేదు కాబట్టి, రెండవ పర్యాయం తాకట్టు పెట్టి అప్పు యివ్వడానికి చట్టం అడ్డం వస్తుంది కాబట్టి, బావులను పూర్తి చేయడానికి ఆస్తి ఉన్నవారికి, ప్రభుత్వం అప్పు యివ్వడానికి ప్రయత్నం చేస్తుందా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— ప్రభుత్వం రెండు వేల రూపాయలు యిస్తుంది. 750 రూపాయలు సబ్సిడీ 1250 రూపాయలు అప్పు. అందువల్ల ఇంకా అప్పు ఇవ్వాలంటే మళ్ళీమళ్ళీ రూల్సు ఛేంజి చేసుకోవలసి వస్తుంది. ముందర వేయి రూపాయలు యిస్తారు. అవి ఖర్చు పెట్టినారని B. D. O, గాని ఎవరైనా ఆఫీసరు చెప్పిన తరువాత వేయి రూపాయలు యిస్తారు. మూడు వేల రూపాయలు అవుతుంది కాబట్టి మూడువేల రూపాయలు అప్పు యివ్వాలంటే కష్టం అవుతుంది.

శ్రీ టి. బాలకృష్ణయ్య : అధ్యక్షా, కరువు ప్రాంతాలుగా వున్న అనంతపురం, చిత్తూరు, కర్నూలు మహబూబ్‌నగర్ జిల్లాలో 1962–63 లో బావులకు యిచ్చిన సబ్సిడీని వినియోగించినట్లు ఈ స్టేటుమెంటులో ఏమీలేదు. ఇప్పుడయినా బావులు త్రవ్వించేదానికి ప్రయత్నము చేస్తారా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :— బావులు రైతులు త్రవ్వాలి. వారు subsidy తీసుకొన్నారు. వారు త్రవ్వకపోతే వడ్డీతోసహా ఆడబ్బు కట్టవలసి వుంటుంది. అందు వల్ల మంత్రిగారేకాదు మిత్రులుకూడ రైతుల దగ్గరకు పోయి బావులు త్రవ్వేటట్లు చేయాలి.

Amendment To Industrial Employment (Standing Orders) Act. 1946

35—

* 523 (2959) Q.—*Sri P. Satyanarayana (Palvancha)* :- **Will the hon. Minister for Labour and Transport be pleased to state :**

Whether the recommendations of the sub-committee appointed to go into the question of amending the

Industrial Employment (Standing Orders) Act, 1946 were given final consideration by the Government?

The Minister for Labour and Transport (Sri P. V Gurumurthy) :— The matter is under consideration of Government.

శ్రీ పి. సత్యనారాయణ :— అధ్యక్షా, 1963-64 లో వచ్చిన లేబరు డిమాండు సమయములోనే ఈ విషయము ప్రస్తావించడం జరిగింది. అప్పటికే సబ్-కమిటీ ఇచ్చిన Recommendations ని లేబరు అడ్వైజరీబోర్డు ఆమోదించినదని చెప్పారు. అంటే అంతకుముందు ఎప్పుడు ఆమోదించినదీ తెలియదు. కనీసము సంవత్సరము క్రితము అయినా ఆమోదించినదని అర్ధము చేసుకోవచ్చు. అప్పటినుంచి ప్రభుత్వ పరిశీలన లో వుందని అంటున్నారు. ఈ పరిశీలన ఎంత కాలానికి పూర్తి అవుతుంది?

శ్రీ బి. వి. గురుమూర్తి :— అధ్యక్షా, 4 ప్రతిపాదనలు సబ్-కమిటీ స్టేట్ లేబరుఅడ్వైజ రీబోర్డు వారికి ఇచ్చారు. లేబరు అడ్వైజరీ బోర్డు స్టేట్ లెవెల్లో వాటిని ఒప్పుకొన్నది. ప్రభుత్వము దానిని draft bill గా రూపొందించే సందర్భములో కేంద్ర ప్రభుత్వము వారు ఒక అమెండ్ మెంట్ ను ప్రతిపాదించారు. దానిని కూడ ఒప్పుకొనడం జరిగింది. Enlarging the scope of the definition of 'Industrial Establishment' under Section 2 (a) of the Act so as to induce any class of undertaking.' అని ఒకే పతిపాదన. అది ఒక అమెండుమెంటు రూపముగా చేస్తే ఆ నాలుగు ప్రతిపాదనలు ఏవయితే పంపామో దానిని cover up చేస్తుంది. కనుక అదికూడ లా డిపార్టుమెంటుకు పంపడం జరిగింది. వారు ఒప్పుకోగానే అమెండుమెంటును తీసుకొని వస్తాము. తొందరలోనే ఈ పని పూర్తి అవుతుందని మనవి చేస్తున్నాను.

Pending Cases regarding the Recovery of Arrears of Compensation in Nellore District

36—

* 539 (3493) Q.—*Sri S. Vemayya:*— Will the hon. Minister for Labour and Transport be pleased to state:

(a) Number of cases pending in Nellore district regarding the recovery of arrears of compensation decreed by Labour Commissioner under Workmen Compensation Act now;

(b) amount of money involved in each case;

(c) the reasons for delay to recover the amount referred to in clause (b); and

(d) the time from which the cases are pending?

Sri B.V. Gurumurthy:—

(a) 7 (Seven).

(b), (c) and (d) A statement is placed on the Table of the House.

Statement Placed on the Table of the House showing the Particulars of Workmen Compensation Cases

Sl.No.	case No. etc.	Amount of money involved.	Reasons for delay in recovering.	The time from which the cases are pending.
(1)	(2)	(3)	(4)	(5)
		Rs.		
1.	Case No. 173/59 Sri Malli Peda Ramaiah Vs. Sri V. Sanjivayya Naidu, S. R A. L. N. Mica Mine Tummalatalpur.	884/-	Failure of the employer to deposit the amount and procedure under Revenue. Reccovery Act has to be followed.	31.1.'63
2.	Case No. 80/60 Sri Narra Subbaiah Vs. Srinivasakarpam Mica Mines. Thurpupoondla.	1196/-	The worker in question has filed a petition that he was paid an amount of Rs. 556/- only and the employer has fraudulently obtained a receipt for Rs. 1196/- When the	17.7.'62

(1)	(2)	(3)	(4)	(5)
			employer was asked to pay the remaining amount he is reported to have refused to pay. As such the Collector was asked to recover the entire amount. Procedure under Revenue Recovery has to be followed.	
3.	204/60 Thirupathi Guravaih Vs. the Veeranjaneya Mica Mine, Utukuru.	1764 -	Failure of the employer to deposit the amount and procedure under Revenue Recovery Act to be followed.	23.10.'62
4.	205/61 Sri S. Siddaiah Vs. Sairama Mica Mine, Kandali.	630/-	-do-	23.7.'63
5.	152/61 Sri P. Eswaraiah Killy Mica Mine, Chenganapalli.	1776/-	-do-	23.7.'63
6.	322/61 Sri Shaik Peerambi Vs. Sri Krishna Mica Mines, Turumerla, Rapur taluk.	1520/-	-do-	22.1.'64
7.	730/62 Sri Md. Jaffar Vs. D. Peddabboy Reddi, Santhapet.	2960/-	-do-	23.7.'63

శ్రీ యస్. వేమయ్య :— అధ్యక్షా, Employer డిపాజిట్ చేయనందువల్ల ఆలస్యము అయినది అని అన్నారు. ఎంప్లాయర్ డబ్బుకట్ట నందువల్లనే recover చేయుమని పంపడము జరిగింది అన్నమాట. అది కారణముగా చూపించడము న్యాయము కాదు. మనలేబరు డిపార్టుమెంటు recover చేసే పవర్సు తీసుకొనడము గాని, రెవిన్యూ డిపార్టుమెంటుకు time limit పెట్టి recovery చేయించినట్లయితే Workers కి లాభము వుంటుంది. ఆవిధముగా ఆలోచించి చర్యలు తీసుకొంటారా?

శ్రీ బి. వి. గురుమూర్తి :— రెవెన్యూ రికవరీ ఆక్టు క్రింద వసూలు చేసి లేబర్‌కు ఇవ్వాలని ప్రస్తుత పద్ధతి, ప్రొసీజరు మార్చాలి అంటే అది పెద్ద విషయము ఇదమిద్ధముగా మారుస్తాము అని చెప్పే పరిస్థితిలో లేను.

Agricultural Labourers Strike at Rajendranagar

37—

*560 (3807) Q —*Sri S. Vemayya:*—Will hon. Minister for Labour and Transport be pleased to state:

(a) whether it is a fact that there was a strike of Agricultural Labourers at Rajendranagar, Hyderabad city on 9-1-1964;

(b) if so, the reasons therefor; and

(c) the manner in which the strike was ended?

Sri B.V. Gurumurthy:—

(a) The strike commenced from 22-1-1964, but not from 9-1-1964.

(b) The strike was a sequal to the demand for payment of enhanced rates of wages.

(c) The dispute was taken up under conciliation and as per the Conciliation Officer's advice the strike was called off on 19-2-64.

శ్రీ యస్. వేమయ్య :— అధ్యక్షా, మీరు ఇచ్చిన advice ఏమిటి? కొత్తగా enhance చేయడానికి హామీ ఇవ్వబడినదా?

శ్రీ బి. వి. గురుమూర్తి :— Conciliation stageలో వుండి అని మనవి చేశాను. దానితరువాత మొత్తము dispute ని adjudication కి refer చేయా

లనివుంది. కనుక ఇప్పుడు ఇదమిద్ధమని చెప్పడానికి సాధ్యముగాదు. Adjudication లో ట్రిబ్యునలు ఏది decide చే_ అది ఇవ్వబడుతుంది.

శ్రీ యస్. వేమయ్య :— అధ్యక్షా. వారు advice ఇచ్చి నందువల్ల విరమించారని అన్నారు. వారిచ్చిన advice యొక్క nature ఏమి?

శ్రీ బి. వి గురుమూర్తి :—అగ్రికల్చరల్ లేబర్సుకు daily wages ఎక్కువ చేయాలని వారు కోరారు. 20 న.పై. ఎక్కువచేస్తాము అని వీరు అన్నారు. అది సరిపోదని strike చేశారు. ఎంతవరకు పెంచాలా, లేదా అనే issue ని refer చేయడము జరిగింది.

Agricultural Labourers' Strike In Kovur Village

38—

*561 (3810) Q—*Sri S. Vemayya* :—Will the hon. Minister for Labour and Transport be pleased to state :

(a) whether the Government are aware of the Agriculture labourers strike that took place in Kovur village, Kovur taluk, Nellore district during second fortnight of January, 1964; and

(b) the manner in which the strike was ended ?

Sri B. V. Gurumurthy :—

(a) There was some trouble during the first fortnight of January, 1964 in regard to increase in wages of agricultural labourers.

(b) As a result of the intervention of Assistant, Superintendent of Police and Labour officer, Nellore the parties have come to a settlement.

శ్రీ యస్. వేమయ్య :— అధ్యక్షా. ఆ సెటిల్‌మెంటు యొక్క స్వభావము ఏమిటి?

What is the nature of the settlement they have arrived at?

Sri B.V. Gurumurthy.— They have mutually agreed upon a contract rate of Rs. 20 per acre. There was no strike as such and no untoward incidents took place. The harvest went off peacefully.

Closure of Medal Cigars Factory in Nellore

39—

* 564 (3905)Q.— *Sri G. C. Kondaiah:*— Will the hon. Minister for Labour and Transport be pleased to state:

(a) whether the Medal Cigars Factory in Nellore has been closed in January, 1964;

(b) if so, the reasons therefor;

(c) the number of labourers who have lost their employment;

(d) whether there is any dispute in this regard;

(e) if so, the nature of the said disputes; and

(f) whether the labourers have complained about the said matter to the Labour Department?

Sri B.V. Gurumurthy:—

(a) Yes, Sir.

(b) The factory was closed for want of tobacco.

(c) 18 workers.

(d) No.

(e) Does not arise.

(f) Yes, Sir. The General Secretary, Nellore Nagara Jateeya Cigar Worker's Union, Nellore, reported the matter to the Labour Officer, Nellore.

శ్రీ జి. సి. కొండయ్య:— అధ్యక్షా, లేబరు యూనియన్ రిపోర్టు చేసిన దని అన్నారు. ఫ్యాక్టరీ close అయినదని అన్నారు. Workers కు Employment ఇప్పించే విషయము, compensation ఇప్పించే విషయము ఆలోచిస్తున్నారా?

శ్రీ బి. వి. గురుమూర్తి:— Compensation claim చేయడానికి Form K (2) లో Andhra Pradesh Industrial Disputes rules క్రింద ఇవ్వవలసినదని, లేబరు కోర్టుకు apply చేయవలసినదని. లేబరు ఆఫీసరు ఆ యూనియన్ కి suggest చేశారు. బహుశా, వారు అదేవిధముగా compensation కు claim చేసివుండవచ్చు.

Sirike In Bhajrang Jute Mills,
Guntur

40—

* 568 (3934) Q—*Sri S. Vemayya, Sri S. Jagannadham (Narasannapet)* :—Will the hon. Minister for Labour and Transport be pleased to state :

(a) the circumstances that led for the strike of 1400 Jute workers of Bhajrang Jute Mills of Guntur on 20-1-64; and

(b) the mnner in which the strike was ended ?

Sri B. V. Gurumurthy :—

(a) On the refusal the Management of Bhajrang Jute Mills to withdraw the suspension order against the worker Sri S. Madar, the workers in 'A' & 'B' shifts numbering 1300 went on strike on 20.1.1964.

(b) At the intervention of the Labour Officer and the Regional Assistant Commissioner of Labour, Guntur the management agreed to expedite the enquiry and the strike was called off on 21.1.1964.

శ్రీ యస్. జగన్నాథం:— అధ్యక్షా. జుడీషియల్ ట్రిబ్యునల్ 1706 వర్కర్సును dismiss చేసి నట్లు ప్రశ్న వేశాము. దానికి సమాధానము రాలేదు. అలాచేసి నట్లయితే formalities అన్ని observe చేశారా? లేదా? అనేది రెండవ ప్రశ్న.

శ్రీ బి. వి. గురుమూర్తి:— తరువాత జరిగిన strike గురించి వారు మాట్లాడు తున్నారు. వేయబడిన ప్రశ్న దానికి సంబంధించి కాదు. అంతకు ముందు ఒక రోజు strike జరిగింది, దానికి సంబంధించిన వివరాలు నేను ఇచ్చాను. మిగతా

strike గురించిన ఆ ప్రశ్న ఇప్పుడు ఇక్కడ లేదు. కాని ఒక విధమైన understanding వచ్చింది. దానివల్ల ఒక నెలటైము ఇవ్వబడినది. Duty లో చేరడానికి. అది Rescission of the order of dismissal ఏదయితే dismissal order ట్రిబ్యునల్ వారికి ఇచ్చినదో అది rescind చేసినట్లు భావించబడుతుంది. అయితే వారు ఒక నెలలోపల పనిలో ప్రవేశించాలి. మిగతా విషయాలు వారు, వీరు కూర్చొని చేయాలి ఏదయినా అగ్రిమెంటుకుదురకపోతే ట్రిబ్యునల్‌కి refer చేయాలని వుంది. ఇప్పుడు ఇక్కడ వేయబడిన ప్రశ్న రెండవ strike కి సంబంధించి కాదు. దానికి సంబంధించిన వివరాలు అవి, దీనికి సంబంధించిన వివరాలు ఇవి.

శ్రీ వి. శ్రీకృష్ణ (మంగళగిరి):— అధ్యక్షా, 21–1–64 న జరిగిన సమ్మెకు సంబంధించి call off చేశారని అన్నారు. తరువాత strike జరగడానికి కారణము చెబుతారా?

శ్రీ బి వి. గురుమూర్తి:— ప్రభుత్వము ఏమి చర్యతీసుకొన్నది, గౌరవ సభ్యులకు తెలుసు. ఎన్నోసార్లు కలవడం జరిగింది. నా level లో, కాని కమీషనరు level లో కాని వేరే ప్రయత్నాలు చేయబడినవి. Enhancement of dearness allowance గురించి 4. 91 అనేది కొంత వరకు మొదలు ఒప్పుకొన్నారు. తరువాత 32. 50 న. పై. D. A at flat rate ఒప్పుకొనడం జరిగింది. అయినా ఒక stage లో పోకూడదని strike చేయడము వల్ల strike illegal అని ప్రభుత్వము ప్రకటించినది. తరువాత strike జరిగింది. తరువాత చర్చలు జరిగినవి చర్చలు విఫలమైనవి, ప్రయత్నాలు చేయబడినవి. మొన్ననే కూర్చొని వారు, వీరు ఒక Understanding కి వచ్చారు. 1400 మందిని dismiss చేసే అధికారము వున్నప్పటికి ప్రభుత్వము persuade చేసి ఒక విధముగా వారి పైన వత్తిడి తీసుకొని వచ్చి, Dismissal order ను rescind చేసి, వారిని తీసుకోవాలనే ప్రధాన విషయాన్ని వారు ఒప్పించారు ప్రభుత్వము ఏమీ ఊరుకోలేదు, అవసరమైనప్పుడల్లా ఇందులో intervene అయినది. అన్నివిధాల set right చేయడానికి ప్రయత్నము చేస్తున్నది.

Mr. Speaker:- (To Sri S. Jagannatham) You mean the information for your question has not been given. You please send the question again today itself and I will see that the information is given before the Assembly session is over.

శ్రీ వి. శ్రీకృష్ణ:— అధ్యక్షా; ప్రభుత్వము మేనేజిమెంటును వత్తిడి చేయడం వల్ల పమస్య పరిష్కారమైనదని అంటున్నారు. ఇక్కడ Negotiations లో ప్రభుత్వము చెప్పినప్పటికి వీవివి మేనేజిమెంటు మరల గుంటూరు వెళ్ళిన తరువాత Workers' general body strike ని continue చేయాలని నిర్ణయము చేసిన మరునాడు ఆ Demand ను ఒప్పుకొని పరిష్కారము చేసుకొన్నారు. అనేది ప్రభుత్వానికి తెలుసునా?

శ్రీ బి. వి. గురుమూర్తి:— ప్రస్తుతము ఆ వివరాలు నా దగ్గర లేవు.

ANNOUNCEMENT

re :— The Decisions of the Business Advisory Committee Meeting held on 27-6-64

Mr. Speaker : I am to announce to the House the following decisions of the Business Advisory Committee meeting held on 27th June, 1964 regarding the business to be transacted by the House for the present meeting:—

Discussion on the Andhra Pradesh Municipalities Bill, 1964 and reference to the Regional Committee	29-6-1964.
Discussion on Governor's address	30-6-1964 1-7-1964 2-7-1964
i. Reply by the Chief Minister on Governor's Address. ii. Bills to replace Ordinances. iii. The Code of Criminal Procedure (Andhra Pradesh Amendment) Bill, 1963. iv. The Andhra Pradesh Public Libraries (Amendment) Bill, 1963.	3-7-1964
The Andhra Pradesh State Legislature (Continuance of the English Language) Bill, 1964.	4-7-1964

Discussion on the Andhra Pradesh Municipalities Bill, 1964 (as reported by the Regional Committee).	6-7-1964 7-7-1964 8-7-1964 9-7-1964 11-7-1964
Non-official day. ...	10-7-1964
Discussion on the Andhra Pradesh Tenancy Bill and reference to the Regional Committee.	13-7-1964
Other Bills. ...	14-7-1964

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా. non-official day అనేది స్టాట్యుటరిగా వున్నదే కాని ఏదో కన్వెన్షన్ క్రింద ఇచ్చింది కాదు. అందువల్ల ఒక్క రోజే వుండటానికి కారణం ఏమిటి? 3వ తేది శుక్రవారం కూడా non-official day వుండాలి కదా?

Normally it should be a non-official day. We did not have it in the last budget session

Mr. Speaker: This was discussed during the meeting of the Business Advisory Committee held day-before-yesterday and it was decided that there should be only one non-official day for this meeting.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— బిజినెస్ ఎడ్వైజరి కమిటీవారు వేయవచ్చు. దానికి సంబంధం లేని వారం కూడా ఇక్కడ వున్నాము. 14 రోజులు వుంటే రెండు రోజులు వుండితీరాలి. మాకు ఆ హక్కువుంది. ఆ హక్కును మేము వదులు కోవాలని లేదు. అందువల్ల మా హక్కులను కూడా గమనించవలసిందని మిమ్ములను. బిజినెస్ ఎడ్వైజరి కమిటీవారిని కూడ ప్రార్థిస్తున్నాను. మాకు వున్న హక్కును రక్షించాలని కోరుతున్నాను. నాన్ అఫిషియల్సుకు అది ఒక్కటే ఇవిషియేటివ్.

Mr. Speaker: I agree with you. For want of time, this time we could not give.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఇక్కడ టైమ్ ప్రశ్నలేదు అధ్యక్షా. ఒక్క రోజు ఎక్కువ అవుతుంది. ...

Mr. Speaker: The Business Advisory Committee has considered about this matter and they decided that there should be only non-official day for this session.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :- అలా అయితే నాన్ అఫిషియల్సు విషయంలో అన్యాయం జరుగుతుంది.

Mr. Speaker: We will see that Justice is done in future at least.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— క్రిందటిసారి కూడా ఇలాగే జరిగింది అధ్యక్షా, ముందు మూడు రోజులున్నారు, తరువాత రెండు రోజులున్నారు, ఒకరోజు ఎమెండ్ మెంట్స్ లేవు అన్నారు. నాన్ అఫీషియల్సుకు వున్నది ఇది ఒక్కటే, అది కూడా లేదంటే మేముచేసేది ఏమీ లేదనుకొండి.

Mr Speaker: I will ask them to consider about this matter.

Sri Vavilala Gopalakrishnayya: Thank you.

PAPERS LAID ON THE TABLE

Amendment to the Andhra (Inam) Tenants Restoration to Possession Rules, 1957.

The Minister For Revenue (Sri N. Ramachandra Reddi): Mr. Speaker, Sir, I beg to lay on the Table under Section 13 (2) of the Andhra pradesh (Andhra Area) Estates Land (Amendment) Act, 1956, a copy of the Amendment to sub-rule (d) of Rule 7 of the Andhra (Inam) Tenants Restoration to Possession Rules, 1957 which was published in the Rules Supplement to part-II of the Andhra Pradesh Gazette dated 21st March, 1963.

Mr Speaker: Paper laid on the Table of the House.

Rules under Section 39 (4) of the Andhra Pradesh General Sales Tax Act, 1957.

Sri N. Ramachandra Reddi: Sir, I beg to lay on the Table under Section 39 (4) of the Andhra Pradesh General Sales Tax Act, 1957 a copy of the following Rules and notified in the following issues of the Andhra Pradesh Gazette.

Rules issued in G.O.Ms. No. and date	*Reference to the Gazette with date*
1. G.O. Ms. No. 415 Revenue dated 10-3-1964	Rules Supplement to Part-I date 2-4-1964
2. G.O. Ms No. 654 Revenue dated 15-4-1964	Rules Supplement to Part-I dated 7-5-1964

Mr. Speaker: Paper laid on the Table of the House.

GOVERNMENT BILL.

The Andhra Pradesh Municipalities Bill, 1964
(As reported by the Joint Select Committee).

Mr. Speaker: Now, the hon. Minister for Municipal Administiation will move the motion on the municipalities Bill.

Sri V. Visveswara Rao: I rise on a point of Order. గవర్నరుగారి ప్రసంగంపై డిబేటు జరుగుతున్నప్పుడు గవర్నమెంటు అఫిషియల్ రిజల్యూషన్ మూవ్ చేయటం మన రూల్సు ప్రకారం సరైనది కాదు.

Mr. Speaker: What is the rule under which you are raising a point of Order ? You must have gone through the rules. Without going through the rules, you raise a point of Order.

Sri V. Viseswara Rao: You please supply me with a copy of the rules.

Mr. Speaker: It is no where said that discussion on Governor's Address could not be interrupted. It is a convention for the last 4 or 5 years that no other business shold be taken up. during that interval. I quite agree that it is a deviation from the past practice. I think I raised the same point yesterday during the discussions in the Business Advisory Committee meeting; I think you (*Sri Tenneti Viswanatham*) also remember, I raised it. There is no point of order. We are only deviating from a practice.

Sri T. V. S. Chalapathi Rao: Rule 63 of the Assembly Rules empowers the Speaker to interrupt discussion on a Motion of Thanks.

Sri: V. Visweswara Rao: Rule 23 reads thus; (1) Not with standing that a day has been allotted for discussion on the Governor's address –

(a) a motion or motions for leave to introduce a bill or bills may be made and a Bill or Bills may be introduced on such day, and

(b) other business of a formal character may be transacted on such day before the Assembly commences or continues the discussion on the address." So, unless the Government moves a motion, the Government cannot move the bill.

Mr. Speaker: Please read again sub-rule 1 (b)

Sri V. Visweswara Rao: But this won't come under pecial business.

Sri Pillalamarri Venkateswarlu : Business of a formal. character means such items as Papers to be laid on the table of the House and not Bills.

Mr. Speaker: Sub-rule (2) reads thus: "The discussion on the addressmay be postponed in favour of a Government Bill or other Government business on a motion being made that the discussion on the address be adjourned to a subsequent day to be appointed by the Speaker.

Sri V. Visweswara Rao: That is a formal thing.

Mr Speaker: Why do you insist on it. If you insist on these small things, I will ask the Minister or the Chief Minister to move a motion and it will be approved by the House.

Sri T. Nagi Reddy: This rule has been made to make the Governor's Address such an important issue that generally nothing else should be taken up unless it is of great importance, of immediate importance, that we can waive the discuss sion on the Governor's Address, for a certain time. I do not think the Government can bring forward a motion on every issue on which they want a discussion on that particular day unless it is a matter of great importance or immediate importance.

ఆకారణంచేత ఈ నెంబరు 2 అనేది ఇక్కడ ఒక క్లాజుగా పెట్టవలసి వచ్చింది. లేకపోతే......

There need not have been this rule at all in which case the Government could have brought any other business on a day when the Governor's Addess is under discussion. Since that could not be done and since that should not be allowed being the intention of the House and of the Rules Committee, a rule has been made that the discussion on the Address may be postponed in favour of a Government Bill or other Government business on a motion being made that the discussion on the Address be adjourned. If a motion has to be made, then they will have to give pertinent reasons as to why they want discussion on Governor's Address be postponed.

Mr. Speaker: I have to inform you that it was not done at the request of the Government, but it was done at the request of the Leaders of the Opposition Parties

Sri T. Nagi Reddy: I understand, Sir. Even if the Business Advisory Committee has decided upon it, then it is the duty of the Government to bring a motion before the House and inform the House that the Business Advisory Committee for the following reasons has accepted to postpone this discussion for a day or for a few hours and therefore the House is expected to go in for a discuscsion of the Government Bill. If in consonance with the opinions of the Leaders of Opposition they have accepted this then it is much more

reasonable to bring a motion forward so that the House will understand the reasons as to why this has been postponed.

Mr. Speaker: I don't think it has been the practice in the past to record reasons for every decision taken by the Business Advisory Committee.

Sri T. Nagi Reddy: No, Sir. I certainly understand that point.

Mr. Speaker: They discuss everything and then they come to a decision. The decision is recorded. They don't give any reasons at all.

Sri T. *Nagi Reddy*: I understand, Sir. Generally Business Advisory Committee—

Mr. Speaker: A formal motion may be moved by the Government. I will ask somebody.

Sri T. Nagi Reddy: You will excuse me. I will quote a particular point here. It is very clear that Governor's Address is the most important address when it is being discussed and no other business shall be taken unless there is some reason for it and naturally the Business Advisory Committee in its discussions must have had some reasons for the postponement of the the discussion on the Governor's Address. I can as well understand it but whether that is so or not. A motion according to the rules must be brought here. "On a motion being made" that is a very clear rule the discussion can be postponed; only on a motion being brought before the House.

Mr. Speaker: It it all right. I mean, the Business Advisory Committee has taken a decision and I have also approved it. I will formally ask the Minister to move a motion that this may be taken up. Now he can make a motion under the rule.

శ్రీ జి. బాపనయ్య :— రూల్సుకు వ్యతిరేకంగా బిజినెస్ అడ్వయిజరీ కమిటీ కూడ పోవచ్చునాండి?

మిస్టర్ స్పీకర్ :— రూల్సుకు వ్యతిరేకంగా కాదండి.

You see the rules give powers to the House, the Government, and somebody on behalf of the Government can make a motion. When that is agreed the House will take up some other business. Clause 2 - House has got powers.

శ్రీ ఎ. వెంకటరామయ్య :— 1964వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాల......

Sri V. Visweswara Rao: Point of order, Sir. Again the Government has to move the motion. Without the motion, how can the hon. Minister move it?

(*Sri Tenneti Viswanatham* rose)

Mr. Speaker: That is the trouble. People want to know things; they won't be present in the House. Under clause 2—

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :— అధ్యక్షా, ప్రతిరోజూ ప్రతి చిన్న విషయం మనం హౌస్‌లోనే గవర్నమెంటుకు చెప్పవలసివస్తే చాలచిక్కు వస్తున్నదండి. గవర్నమెంటుకు సెక్రటేరియట్ ఉన్నది. అంతమంది ఉన్నారు, వాళ్లు చూచుకొని రావలసినదేగాని - (interruption) వాళ్లు ఎప్పుడూ తప్పులు చేయడం కరెక్టు చేయడమే సరిపోతుంది మనకు.

Mr. Speaker: They were not prepared for this contingency, because sometimes...

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— మన ప్రభుత్వం ఏ కంటిన్‌జన్సీకి కూడ తయారు కాలేదండి.

Mr. Speaker: He can formally move a motion.

Sri N. Ramachandra Reddy: I am moving the motion.

Mr. Speaker: That this House be adjourned under clause 2 of Rule 23.

Sri T. Nagi Reddy: shall I move the motion on behalf of the Government? (*Laughter*)

Sri N. Ramachandra Reddy: Sir, I beg to move that the discussion on the Governor's Address may be postponed in favour of Government Bill.

Mr. Speaker: I will give the date; till tomorrow, the 30th.

Sri T. Nagi Reddy: The discussion on the Municipality Bill will only be for today, Sir?

Mr. Speaker: It will be referred to the Regional Committee today; there will be discussion. Mr. Sundarayya wanted there should be discussion for a day so that members can offer their suggestions before it is referred to the Regional Committee to enable the Regional Committee to take into consideration the suggestions. Only for today. Now, .ou can move.

(*Mr. Deputy Speaker In the Chair*)

శ్రీ ఎ. వెంకటరామయ్య :— 1964వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాల బిల్లును గురించిన జాయంటు సెలెక్టు కమిటి నివేదికను ప్రాంతీయ సంఘానికి పంపి, వారు దానిని పరిశీలించి 4 రోజులలో సభవారికి నివేదించుటకుగాను నిర్దేశించవలసినదిగా కోరుచున్నాను.

శ్రీ పి. రాజగోపాలనాయుడు (తవనంపల్లె):— అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు మువ్ చేసిన మోషన్‌లో 4 రోజులలో రీజినల్ కమిటీ దానిని త్రిప్పి పంపించాలని ఉంది. 7 రోజుల వరకు వాళ్ళు దానిని డిస్కస్ చేసే దానికి వీలున్నది. ఎందువల్ల 4 దినాలకు రెస్ట్రిక్ట్ చేయవలసివచ్చింది. ఎందువల్ల 7 రోజులు కట్ చేయవలసివచ్చినదో మంత్రిగారిని తెలియజేయవలసినదని కోరుతున్నాను.

It is a restriction on the convenience given to the Regional Committee.

(ఇంటరిప్షన్)

రీజినల్ కమిటీకి ఏ బిల్లు అయినా డిస్కస్‌చేయడానికి Seven days time ఉంది. కాని గవర్నమెంటు ఏమి అంటున్నదంటే 4 దినాలలో దానిని తిరిగి పంపించాలని చెప్పుచున్నది. అలాగ ఎందుకు చేయాలి. 7 days కనుక ఇచ్చినట్లయితే శాంతిగా దానినంతను కూడా జాగ్రత్తగా పరిశీలించి పంపించడానికి రీజినల్‌కమిటీ ఉన్నటువంటి అవకాశాన్ని ఎందుకు తగ్గించవలసి వచ్చినది. అలాగ తగ్గించడం మంచిది కాదని నేను అభిప్రాయపడుతున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— అది మీరు డిస్కషన్‌లో చెప్పండి. దానికి ప్రత్యుత్తరంఇస్తారు.

శ్రీ పి. రాజగోపాలనాయుడు ;— ఇప్పుడు మువ్‌చేసినారు కాబట్టి దానిని నేను అపోజ్ చేస్తున్నానండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— మువ్ చేసినారండి. డిస్కషన్‌లో.........

శ్రీ పి. రాజగోపాలనాయుడు;— డిస్కషన్ అంటే మునిసిపాలిటీస్ బిల్ మీద డిస్కషన్, ఇక్కడ ఉన్నది మోషన్ మీద డిస్కషన్.

శ్రీ ఎ. వెంకట్రామయ్య:— అధ్యక్షా: రూల్సులో 7 రోజుల లోపల ఉన్నదని గౌ. సభ్యులు చెప్పారు. అయితే బిల్లు యొక్క ఇంపార్టెన్సును బట్టి ఉన్న సబ్జక్టును బట్టి వారు వారం రోజులు చేయవచ్చు, 2 రోజులు చేయవచ్చు, 3 రోజులు చేయవచ్చు ఎన్నిరోజులలో అయినా చేసేదానికి వారికి అధికారం ఉన్నది కాబట్టి ఈ బిల్లు వారు 4 రోజులలో చేస్తే సరిపోతుందనేటటువంటిది సంప్రతింపులపైన, మరి ఈ బిల్లు ఈ సెషన్‌లోపల పూర్తి కావాలనే ఉద్దేశంతోటి వారి యొక్క సలహా సంప్రతింపులపైన, ఈ రకంగా చేయడం జరిగింది, అని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. ఎల్. నరసింహారావు (ఇల్లందు):— మమ్ములను ఎవరూ అడుగలేదు. మా సలహా తీసుకుని ఆ డేట్ పెట్టామంటే, మా సలహా ఎవరు అడగలేదండి.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:— అసలు బిల్లు విషయమై ఏమీ చెప్పరా?

శ్రీ ఎ. వెంకట్రామయ్య:— బిల్లు విషయమై తమకు తెలియదకదా! తమరు ఇచ్చినటువంటి సలహాపైననేచేశాము. అందువల్ల సమాధానం చెబుతాము కదా.

ఒక గౌ. సభ్యుడు:— సలహా అడిగి సభ్యులు నరసింహారావుగారు లేకుండెనండి. అందరినీ అడిగారు సలహా.

Mr. Deputy Speaker: Motion moved. We shall have discussion. *Sri A. Sarveswara Rao* will initiate the discussion.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు:— అధ్యక్షా: దాదాపు అర్ధశతాబ్ది తరువాత ఈ మునిసిపల్ చట్టం మళ్ళీ మనముందుకు వచ్చింది. ఈ స్థానిక స్వపరిపాలనా సూత్ర ములు, స్థానిక పరిపాలన తత్వము చిక్కి శల్యం అయిన తరువాత ఇటీవల మరొక సారి కాయకల్పచికిత్స చేయడంకోసం ఈ బిల్లును మనముందుకు తీసుకొచ్చి పెట్టారు. కాని ఈ బిల్లు ఎన్నడో, ఎప్పుడో రావలసినటువంటి అవసరం ఉన్నది. అయినప్పటికి కూడ ఆఖరుకుగట్టిగా తీవ్రంగా 30 సంవత్సరాల ఆందోళన ఫలితంగా ఈ రూపంచెంది వచ్చినందుకు కొంతవరకు ముదావహము. 1960 వ సంవత్సరములో మాత్రం ఒక సారి ఇటువంటి బిల్లును ప్రవేశపెట్టడం అది పోవడం సంభవించినది. తరువాత మరొక సారి ఈ బిల్లువస్తున్నదన్నమాట. దీనిలో కొన్ని లక్ష్యాలు పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రజలకు ఎక్కువగా అధికారాలు ఇస్తామని, ప్రజలకు పెద్దగొంతుకను ఈ పరిపాలనా వ్యవస్థలో కలిగిస్తామని ప్రభుత్వముయొక్క అధికారాలను తగ్గించుకుంటామని మాత్రం ఆ లక్ష్యాలలో చెప్పడం సాగినది.

ఆ లక్ష్యాలు మాత్రం చాల చక్కగా ఉన్నందుకు అభినందించవలసియున్నది. ఇప్పుడు ఆ లక్ష్యాల దృష్ట్యా ఈ బిల్లును ఎంతవరకు సాధించాము అని ఆ clauses ను మనముఒకసారి పరిశీలన చేసినట్లయితే. ఆ లక్ష్యాలను ఎంతవరకు చేరుకున్నాము, ఎంత వరకు చేరుకోలేదు అనే విషయము మాత్రం మనకు స్పష్టంగా కనిపిస్తుంది. అయితే ఈ విషయాన్ని పరిశీలి.చేటప్పుడు ఒకటి మాత్రం చెప్పాలి, దీనికి సంబధించినంత వరకు, Municipalities Bill ఎంతతొందరగా వస్తుందా, సభ్యులకు అందజేస్తామా, ఎంత తొందరగా కొత్త Councils ను అమలులోకి తీసుకవస్తామా అనేటటువంటి పట్టుదల మంత్రిగారు చూపించడం నిజంగా ప్రశంసించ దగినది. అయితే ఈనాటి వరకు అమలు లో ఉన్న చట్టములు, ఈ నాటివరకు అమములులో ఉన్న నివేదికలు, దీనికి సంబంధించిన information పూర్తిగా ఉంది, ఇంకా కొంత వ్యవధి చిక్కినట్లయితే దీనియొక్క రూపము ఇంత అద్భుతంగా ఉంటుంది అనేదానిలో సందేహం లేదు. నా ఉద్దేశం, పూర్వము ఎప్పుడో Lord Rippon ను "father of the Local Government" అని పిలిచే వారట అదేవిధంగా మన మంత్రిగారిని "father of the Municipal Administration" అనిపిలవాలని, కాని దానికి తగిన ఉత్సాహము, basis ఆధారము, ఈ బిల్లులో కనిపించడంలేదు. తీవ్రమైన మార్పులు ఈ సభలో తీసుకు వచ్చి, ఇటు ప్రతి పక్ష సభ్యులు, అటుపాలకవర్గానికి సంబంధించిన సభ్యులు తీవ్రంగా కృషి చేసి, దీనిని ఒకమహోత్తరమైన బిల్లుగా రూపొందిస్తారనే నమ్మకం మాత్రం ఉన్నది.

ఈ బిల్లును దృష్టిలో పెట్టుకొన్నప్పుడు రెండు విషయాలు చూడవలసియున్నది. ఏకీకరణ ప్రధానంగా చెప్పారు. ఆంధ్ర మునిసిపాలిటీల చట్టాన్ని (అనగా మద్రాసు చట్టాన్ని), హైదరాబాదు చట్టాన్ని ఈరెండిటిని integrate చేయాలని. ఒక చక్కని బిల్లు తేవాలనే ది ఒక అంశము ప్రజలకు అధికారాలను ఎక్కువగా అందజేయాలనేది రెండవ అంశము. నిజంగా ఈ స్థానిక స్వపరిపాలన సంస్థలు ఏవిధమైనటువంటి పట్టుదలతో, ఏవిధంగా పనిచేస్తున్నాయని ఏవిధంగా అభివృద్ధి చెందినాయని ఒకసారి వెనుకకు చూచినట్లయితే దాదాపు వందసంవత్సరాల చరిత్ర ఈ మున్సిపాలిటీలలో ఉన్నది. వంద సంవత్సరాలకు పైనే ఉన్నదన్నమాట. అయితే ఈనాడు ఉన్నటువంటి సంస్థలకు అంకురార్పణ వంద సవంత్సరాల క్రిందటే జరిగిందని చెప్పటానికి మాత్రం చారిత్రకంగా, శాస్త్రీయంగా ఆధరాలు కనిపిస్తున్నాయి. అంతకుముందు ఉన్నసంస్థలు మాత్రం రక రకాల రూపాలతో ఉన్నాయి. ఈ వందసంవత్సరాల క్రింద ఉన్న సంస్థలయొక్క పరిస్థితి చూచుకొన్నట్లయితే, ఆనాడు బ్రిటిష్‌ప్రభుత్వము తనయొక్క బాధ్యతలను తప్పించుకొడానికి, తనడబ్బును కాపాడుకొడానికి, స్థానికుల యొక్కడబ్బు వ్యాపనే తాము కొన్ని సదుపాయాలు ప్రజలకు చేయాలనే ఉద్దేశంతో ముఖ్యంగా అవి ఏర్పాటు చేశారు. కాని రాను రాను ఆ సంస్థలే, డబ్బుకోసం పుట్టిన సంస్థలే, పన్నులద్వారా ప్రజలనుండి ఎక్కువ డబ్బు వసూలుచేసి, అదే ప్రజలకు అందజేయాలనేది తప్ప. బ్రిటిష్ ప్రభుత్వము డబ్బుగాని అంతకుముందు ఉన్న East India Co డబ్బుగాని ఖర్చు కాకూడదనే ఉద్దేశమే ప్రధానంగా ఉంటె చిన్నచిన్న సంస్థలను వారు ప్రారంభించిన తరువాత కాలాను గుణంగా కొద్ది మార్పులు రానురాను దాంట్లో వచ్చాయి. దాంట్లో ముఖ్యమైన, చెప్పుకోదగ్గ మార్పు 1852లో వచ్చింది. అది Lord Ripnon తో వచ్చింది. అతనిని మనము ఒకరకంగా అభినందించవలసియున్నది. ఎందుకంటె ఆనాటివరకు కూడా ప్రజలకు హక్కుఉండ నక్కరలేదు, ప్రజా ప్రతినిధులకు ఒక status అనేది ఉండనక్కరలేదు అనేవాదన ఆనాటి bureaucrats గట్టిగా చెప్పారు. అయినప్పటికి కూడా, అతడు ఇంగ్లీషువాడు అయిఉండికూడా, ఇక్కడ Governor General గా ఉండి కూడ, ఒకముఖ్యమైన విషయం చెప్పారు. ఈనాడు ఉన్నటువంటి ఈస్థానిక సంస్థలు చక్కగా పరిపాలించాలి అన్నట్లయితే, ఆసంఘాలలో మంచివారికి ఆస్కారం కలిగించాలి, అంతేగాని పెద్దవారికి, బడేసాహెబులకు (ఆయన big s ells) అని చెప్పారు) ఇందులో చోటు ఉండకూడదని, ప్రభుత్వము వీటిలో direct గా కలుగజేసుకొని వారి అధికారాలను కించ పరచకూడదని, ఏదైనా తప్పు దారిలోతున్నప్పుడు, బయటినుంచి మాత్రం దానిని ప్రభుత్వము సర్దవలసిన అవసరం ఉంటుందని, ప్రజా ప్రతినిధులకు ఇంతకంటె ఎక్కువగా అవకాశాలు, ఆర్థిక స్తోమత కలుగజేయవలసిందని, ఇటువంటి అభిప్రాయాలతో మీరు ఏకీభవించక పోయినట్లయితే, నా పదవికి రాజీనామా ఇస్తాను అని Secretary of State కు ఆనాడు వ్రాశాడన్నమాట. నిజంగా అతడు

ఇక్కడ ఒక ఉద్యోగిగా ఉంటూ, అటువంటి అభిప్రాయం కలిగే ఆమాటలకు అప్పుడు అన్నారంటె, అంత ఉదాత్తస్వభావముగల అతనిని మనము మెచ్చుకోక తప్పదు. ఆవిధంగా వారు అన్నప్పటికినీ, క్రింద ఉన్నటువంటి చోట bureaucrats, మాత్రము ఆసూత్రాలను అమలుపరచకుండా, వాటిని పాడుచేయడం జరిగింది. కాని కాలాన్ని అనుసరించి, కొన్నికొన్ని మార్పులు మొత్తంమీద జరగక తప్పలేదు. ఆపాత చరిత్ర చూచినట్లయితే మొట్టమొదట ఈమునిసిపల్ సంస్థలు కలెక్టర్ల అదుపులో, రివిన్యూ officers అదుపులో, P.W D. officers అదుపులో ఉంటె, సభ్యులుండిన, ఎక్కువగా Nominated సభ్యులుగా వున్నారన్నమాట రానురాను Nominated సభ్యుల సంఖ్య తగ్గి ప్రజాప్రతినిధులు, వారిచేత ఎన్నుకో బడిన Chairman రావడం అనేది 1852 తరువాత మాత్రం అమలులోకి వచ్చింది. మొదటి సారిగా మునిసిపల్ సంస్థలను 1852లో మద్రాసులో ఏర్పాటు చేయడం జరిగింది. దానితరువాత అంతకంటె చక్కని చట్టాన్ని ఇచ్చి ఇంకా ఎక్కువ అధికారాలు ఇవ్వాలనే ఉద్దేశంతో, ఆనాడు ఒక Local Self Government Committee మద్రాసులో ఏర్పాటు చేసి, కొన్ని సిపార్సుల దృష్ట్యా, మరొక చట్టాన్ని 1954లో చేసి, అందులో బ్రహ్మాండమైన అధికారాలు, ఉపయోగంగా ఉండేవిధంగా చేశారు, ఆచరిత్ర మనముందు ఒకసారి ఉన్నప్పుడు, క్రమంగా స్థానిక సంస్థలలో ఏవిధమైన పరిణామాలు వచ్చాయి? ఏవిధమైన అధికారాలు వచ్చాయి? అని వాటిని ఈనాటితో పోల్చుకొన్నప్పుడు, వాటితో, ఎంతవరకు అధికారాలను ప్రజల హస్తగతం చేయాలనేది ఉదయిస్తున్నదన్నమాట. 1946 సంవత్సరంనుంచి అమలులోఉన్న 1920 చట్టమును రద్దుచేసి, ఈనాడు ఒక కొత్త బిల్లు వస్తున్నదన్న మాట., ఈ 1920 చట్టము ఒక రకంగా స్థానిక పరిపాలన విషయంలో మైలు రాయిగా భావించవచ్చును, ఆనాటికి ఇంకా బ్రిటిష్‌వారు ఉన్నారు. అయినప్పటికి, ఆనాడు 1920 చట్టములో ప్రజాప్రతినిధులకు ఎక్కువ అధికారాలు ఇచ్చారు, Budget ను వారినే చేసుకోమన్నారు. అధికారాలు కలిగి ఉండమన్నారు, Chairman ను ఎన్నుకోమన్నారు, అటువంటి చక్కని సూత్రాలతో 1920 లోనె ఆచట్టము తేగలిగారు, ఆచట్టము చాలాకాలంగా అమలులోఉన్నది. 1930 వచ్చేటప్పటికి పూర్తిగా nominated members పోవడము, ప్రజాప్రతినిధుల చేతనే Chairman ఎన్నిక కావడము, అంతకంటె అధికారాలు పొందడము జరిగింది. ఈవిధంగా స్థానిక సంస్థలలో ప్రజాప్రతినిధులకు, ప్రజాప్రతినిధులచేత ఎన్నుకోబడిన Chairman కు సంపూర్ణమైన అధికారాలు ఆసంస్థమీద ఉంటూ అది ఒక organ of the Adminestration గా ఉండినటువంటి ఆ స్వరూపము 1930 నాటికి చేరింది 1933 నాటికి మాత్రం పరివర్తనమరొక విధంగా వచ్చింది. 1939 వచ్చేటప్పటికి, ఆసంస్థలు అనుభవిస్తున్న అధికారాలను కుంచ పరచడం, అక్కడనుంచి Commissioners ను తీసుకువచ్చి మునిసిపాలిటీలలో ప్రవేశపెట్టడము Chairman ను ఒక figer head గా సృష్టించడం, వారియొక్క అధికారాలు చాలా పరిమితం చేయడం,

ప్రజాప్రతినిధులకు ప్రజలకు ఉండవలసిన సంబంధాలు, స్థానిక వ్యవహారాలు తీర్చి దిద్దడానికి కావలసిన స్తోమత, ప్రజాప్రతినిధులకు ఉంటుందనే అభిప్రాయాన్ని కూడా మన్నించకుండా Commissionersను తీసుకువచ్చి, Executive officers గా చేసి, వారికి సంపూర్ణమైన అధికారాలు ఇచ్చి వారిచేత పరిపాలన సాగించారు. ఈ పరిస్థితి వచ్చినప్పటినుంచి, 1933 నుంచి ఈ నాటివరకు, దాన్నిగురించి ఆందోళన సాగుతూనే వస్తున్నది. ఈ అధికారాలు చాలవు, ప్రజాప్రతినిధులకు అధికారాలు ఎక్కువ కావాలి, స్థానిక సంస్థలు ఎక్కువ ఉపయోగ పడాలన్నట్లయితే, ప్రజాప్రతినిధులకు ఎక్కువ అధికారాలు ఇచ్చి, వాటికి ఆర్థిక స్తోమత కలిగించాలి అనేటటువంటి ఆందోళన ఇంతవరకు జరుగుతూనేవచ్చింది. 1950 లో మొట్టమొదటిసారిగా రత్నసభాపతి మొదలియార్ మొదలగు వారందరిని ఒక కమిటీగా ఏర్పాటు చేసిన తరువాత, ఆ కమిటీవారు కొన్ని చక్కని సూచనలు చేశారు. Chairman పరిస్థితి ఏవిధంగా ఉండాలి, Chairman కు Executive officer కు సంబంధాలు ఏమిటి? Executive officer కు ఇవ్వవలసిన అధికారాలు ఏమిటి? మునిసిపల్ పరిపాలనా వ్యవస్థ ఏవిధంగా మార్పులు చెందాలి, కొత్త స్వరూపము ఏవిధంగా ఉండాలని చాలా దీర్ఘంగా, చాలా క్షుణ్ణంగా వారు ఆలోచించి సిఫార్సులు చేశారు. ఆ నాటికి మనము స్వరాజ్యం సంపాదించడం అయింది, స్వతంత్ర పరిపాలన వచ్చింది ప్రజాప్రతినిధులు పరిపాలనలో వచ్చారు. అయినప్పటికి కూడా, ఈ రత్నసభాపతి కమిటీ వారు చేసిన సిఫార్సులను, ప్రజాస్వామిక సూత్రాలకు దగ్గరగా ఉన్నటువంటివి, ప్రజాస్వామిక వికేంద్రీకరణ సూత్రాలకు దగ్గరగా ఉన్నటువంటి వాటిని, ఏమాత్రం ఖాతరు చేయకుండా బుట్ట దాఖలు చేసి ఆపాత చట్టాన్నే అక్కడా, ఇక్కడా కాస్తా మెరుగు పరచి, దానినే ఇదివరకు తీసుకు రావడం జరిగింది. ఆఖరుకు, చట్టము వచ్చింది. దీనిలో చక్కని అంశాలు ఉంటాయి, బాగా ఉంటుందని ,ప్రజాస్వామిక సూత్రాలకు అనుగుణంగా. మన Constitution లో చెప్పబడిన Democratic decentralisation, ఇవి అక్షరాలా మనము దీంట్లో అసలు జరుగుతాయని ఆశించబడింది. కాని ఈనాడు ఈ provisions చూచినప్పుడు, మళ్ళీ ఏదారికి వెళ్ళామా, ఎక్కడికి వెళ్ళామా, అని అనిపించకతప్పదు. కనీసం 1920, లేక 1930 సంవత్సరంలో ఉన్న మునిసిపాలిటీల చట్టము కంటె ఏమాత్రం కూడా ఇది బాగలేదని అనిపిస్తున్నది. ఆనాడు ఉన్నటువంటి అధికారాలు ఈనాడు ప్రజాప్రతినిధులకు ఇచ్చిన అధికారాలు చూచుకొన్నట్లయితే, ఇది చాలా హీనంగా కనిపిస్తున్నది. అయితే స్వల్పమైన వ్యత్యాసాలు ఉంటె ఉండవచ్చును కాని ఈనాడు ప్రజాసంస్థలయొక్క పుట్టుక, వాటి యొక్క అభివృద్ధి,, 20, 60 సంవత్సరాల ముందు అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొన్నట్లయితే ప్రజాప్రతినిధులను ప్రభుత్వము విశ్వసించ వలసినటువంటి అవసరం ఏర్పడుతుందన్న మాట. ఇంతకు ఈబిల్లు రీత్యా పరిశీలిస్తే ప్రజాప్రతినిధులను ప్రభుత్వం నమ్మేస్థితిలో లేదని

వ్యక్తం అవుతోంది. ముఖ్యంగా integration అనేది తెచ్చిపెట్టుతున్నారు. అది కావలసినదే. ఆంధ్రకు ఒకచట్టము, తెలంగాణాకు ఒకచట్టం లేకుండ uniformity కావలసినదే. అయితే ఈరెండు ప్రాంతాల చట్టాలలోని మంచిక్లాజులను తీసుకొని కొత్తదాన్ని రూపొందించాలి. ప్రక్కరాష్ట్రాలలోఉన్న చట్టాలను కూడ పరిశీలించి కొత్తవి, మంచివి అయిన అంశాలు తీసుకొనవలసియుంటుంది. ఆవిధంగా కాకుండ ఏచట్టములో చెడ్డ అంశం వుంటుందో, అటువంటివి ఏరి ఇందులో పొందు పరచటం జరిగింది. 1920నాటి చట్టాన్ని బహుపరిమిత అధికారాలలో 1933లో రూపొందించిన తరువాత ఆ మద్రాసులో ఉండిన చట్టం ఆంధ్రా చట్టం అనేపేరుతో అమలులోఉన్నది. అయితే స్వతంత్రం వచ్చిన తరువాత, హైదరాబాదులో 1956లో ఒక చట్టంచేశారు. ఈ రెంటిని పోల్చి చూస్తే, హైదరాబాదు చట్టం ఎంతో మెరుగుగా ఉన్నది. అందులోని మంచి అంశాలు తీసుకొని దీనిలో పొందుపరచకుండ, చెడ్డలక్షణాలు ఎక్కడ ఉన్నవో అవి తీసుకొని ఇది తయారు చేస్తే-an embodiment of bad legisliation గా కనబడుతోంది తప్ప ఇంకొకటికాదు హైదరాబాదు చట్టంలో — కౌన్సిల్‌కు, ఛైర్ మన్‌కు మంచిఅధికారాలు ఉన్నవి. వారు అవసరమనుకొన్నప్పుడు Executive officerకు గాని chief officer గాని అధికారాలు దఖలు పరుస్తారు. ఈ కొత్త బిల్లులో అది తీసేశారు. ప్రాపర్టీ టాక్సు విషయం కూడ వారు అవలంభించిన విధానం బాగున్నది. Appeals విషయంలో డిస్ట్రిక్టు జడ్జికి అప్పీలు చేసుకోవచ్చునని ఉన్నది. అదేవిధంగా మద్రాసులో చట్టంలో ఉన్నది కూడ మంచి లక్షణం అయినప్పటికీ అదికూడ తీసేసి ఒక drastic step తెచ్చి ప్రవేశ పెట్టారు. ఈ రెండు చట్టాలను దృష్టిలో పెట్టుకుంటే తెలంగాణా చట్టాన్ని చాల అభినందించవలసి వస్తుంది గౌ. సభ్యులందరు ఆలోచించి ఇందులో ప్రధాన మార్పులు చేస్తారని ఆశిస్తున్నాను.

ఇప్పుడు మనముందున్న బిల్లును చాల జాగ్రత్తగా సెలెక్టు కమిటీ పరిశీలించటం సంభవించింది. ఇంకా అక్కడమేము అడిగిన information సంపూర్ణంగా ఇచ్చియున్నట్లయితే, ఇంతకంటె ఎక్కువగా చేయడానికి అవకాశాలుండేవి, అందువల్ల ఉన్న కొద్ది సమాచారం లోను ఈ మాత్రం చేయడం జరిగింది. world legislative చరిత్రలో చూస్తే ఇంత తక్కువ వ్యవధిలో 391 క్లాజులు, 9, 10, షెడ్యూల్సు సెలెక్టు కమిటీ స్టేజిలో పరిశీలించబడినవంటే, అది గొప్ప అంశంగా చరిత్రకారులు పేర్కొనుటకు వీలుంది. కాని quality చూస్తే మాత్రం, భిన్నత్వం వస్తే రావచ్చును. ఆ quality ని improve చేయడం ఇక్కడ సభ్యులచేతుల్లో ఉన్నది. సెలెక్టు కమిటీలకు సంబంధించి ప్రభుత్వానికి ఒకపాలసీ ఉన్నట్లు. సభ్యులు అడిగిన information ప్రభుత్వం నుంచిరాదు. ఈ బిల్లు సందర్భంలోనే కాదు, Additional land assessment కు సంబంధించిన సెలెక్టు కమిటీలోకూడ

అడిగిన information ఇవ్వలేదని సుందరయ్యగారు కూడ చెప్పారు. ఈకమిటీలో కూడ హైదరాబాదు ఆక్టు, ఆంధ్రఆక్టు, పబ్లిక్ హెల్త్ ఆక్టు, టౌనుప్లానింగు ఆక్టు, గవర్నమెంటు రిపోర్టులు మొదలైనవి అడిగితే ఇవ్వలేదు. కనుక సెలెక్టు కమిటీస్‌లో అడిగిన information ఇవ్వకుండా ఉండటం ప్రభుత్వం ఒక పాలసీగా పెట్టుకొన్నట్లు కనబడుతుంది. ఏదైనా బిల్లును సరిదిద్ది చక్కటి రూపము ఇవ్వాలంటే దానికి సంబంధించి అడిగిన సమాచారం ఇస్తేనే అది పటిష్టంగా రూపొందించుటకు వీలవుతుంది. ఈ బిల్లుకు సంబంధించిన క్లాజులు పరిశీలిస్తే ఒకటి రెండు విషయాలలో కమిటీవారిని, మంత్రిగారిని అభినందించాలి. octroi పన్ను చరిత్ర ప్రతి ఒక్కరికి తెలుసు. 200 సం॥ ల చరిత్ర ఉన్నది. ఆనాటి బ్రిటిష్ పరిపాలకులకాలంలో, ప్రజల హక్కులలో సంబంధంలేకుండా పరిపాలించేటప్పుడు, ఉత్తర హిందుస్థానంలో octroi అమలు జరిపారు, దక్షిణ హిందూదేశంలో land tax, property tax , అమలు పరుస్తూవచ్చారు. ఈ విషయాలు సభ్యులు చెప్పినప్పుడు మంత్రిగారు ఆలోచించి తగ్గించడం జరిగింది. 1920 నాటి బిల్లు విషయాలు కూడ అనేక మంది. ప్రజా ప్రతినిధులు మెమోరాండము ఇచ్చారు. కమిటీ సభ్యులను మ్యునిసిపల్ కౌన్సిల్సులో ఉన్నవారికి ఏదో ఒక రూపములో sitting allowance, honorarium గాని సహాయం ఉండాలని, ఈ adult franchise రోజుల్లో సామాన్య ప్రజాప్రతినిధులకు ఇబ్బంది కలుగుతుందని, ఆలోచించి అలవెన్సు ఉండాలని ప్రవేశ పెట్టడం జరిగింది. ఈ రెండు విషయాలలో మంత్రిగారు ఉదారంగా ఉన్నందుకు అభినందించక తప్పదు. తరువాత ఆంధ్రచట్టంలో గాని, హైదరాబాదు చట్టంలోగాని ఉపకమిటీలు వేయడం అనేది ఉన్నది. ఒక్కొక్కసారి 10, 15, కమిటీలు కూడ వేయడం ఉన్నది. ఈ కమిటీలన్నింటిలో ఒకటి రెండు కమిటీలు తప్ప మిగతావి ఎక్కువ పనిచేయుట లేనందున, వాటి వ్యవహారాలు శ్లేషగా తొందరగా, పటిష్టంగా జరుగుటకు ఒక executive committee ని సృష్టించడం జరిగింది. ఈ కమిటీ ఎంతవరకు మంచిది, ఎంతవరకు చెడ్డది, అనేది చూచినప్పుడు ఇదివరకటికంటె మంచిది అని చెప్పటానికి అవకాశం ఉన్నది. దీని మంచిలక్షణాలు ఆచరణలోగాని వివరంగా తెలియదు. ఈ బిల్లు మొత్తంగా చూచినప్పుడు ఒక విషయం ఆలోచించాలి. ప్రజాస్వామ్యంలో స్థానిక స్వపరిపాలనా సంస్థలకు ఎంత వరకు అధికారాలు ఇచ్చారనేది ప్రథమ పరీక్ష. ఆగీటురాయిని దృష్టిలో పెట్టుకొని ఈ చట్టాన్ని పరిశీలించాలి. 1920 చట్టం నుంచి చూస్తే Controlling authority పై నుంచి పెత్తనం చేసే వారి లక్షణాలు అప్పటికీ ఇప్పటికీ ఏమీ తగ్గలేదు. ఇంకా ఎక్కువ అయినవి. ఆనాడు జిల్లా కలెక్టరు అధికారిగా ఉన్నారు. ఈనాడూ ఉన్నారు. ఇంకా అధికారుల సంఖ్య ఈనాడు పెరిగింది. ఆనాడు ఒకరుంటే ఈనాడు [illegible] మందివరకు పెరిగారు. డైరెక్టరు ఆఫ్ మ్యునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, జిల్లాకలెక్టరు, టౌనుప్లానింగ్ డైరెక్టరు,

చీఫ్ ఇంజనీరు, పబ్లిక్ హెల్త్ డైరెక్టరు ఇంత మంది కంట్రోలింగ్ ఆఫీసర్సు ఉన్నారు. ప్రజాస్వామ్య భావాలు వర్ధిల్లే ఈ రోజుల్లో ఇంత కంట్రోలు ఎందుకో అర్థం కావడంలేదు. ప్రజాస్వామిక సూత్రాలు, వి కేంద్రీకరణ సూత్రాలు ఆచరణలో అమలు కాకుండా చేయడానికి తప్ప మరొకటి కాదు. ఆనాడు బ్రిటిష్ వారు పరిపాలన చేస్తున్నప్పుడు 1942లో జరిగిన విప్లవ ఉద్యమాన్ని దృష్టిలో పెట్టుకొని ఒక సవరణ తెచ్చారు. ఏ మునిసిపాలిటీ అయినా సరే తమకిష్టము వచ్చినప్పుడు, ఇష్టం వచ్చినంత పన్ను కౌన్సిల్ విధించవచ్చుననే క్లాజు పెట్టారు. అప్పుడు పరిపాలనలో ఉన్నవారు కాంగ్రెసువారు. వారు 1942 ఉద్యమమును పురస్కరించుకొని కొన్ని పన్నులు విధించము అని చెప్పిన మాట వాస్తవం. అయితే పరాయి పరిపాలన పైన ఉన్నందువల్ల వారు ప్రజాప్రతినిధులను నమ్మనందువల్ల ఆ క్లాజుతెచ్చి పెట్టారు. అదే క్లాజు ఈనాటి వరకు అమలు జరుపుతుంటే దానికి అర్థంలేదు. ఎక్కడా ఏ మునిసిపల్ కౌన్సిలు కూడ ఈ మధ్యచరిత్రలో చూస్తే — మేము పన్ను వేయము, చట్టరీత్యా వేయవలసిన ఆస్తిపన్ను వేయము, దానిని భగ్నము చేస్తాము అని చెప్పిన వారు లేరు. ఆ పాతకాలపు, వాసనకొట్టే క్లాజును ఇంకా వారసత్వంగా ఇందులోకూడ ఉంచటంలో అర్థములేదు, ఆ క్లాజు తీసివేయకతప్పదు. సూపర్ సెషన్‌కు సంబంధించిన క్లాజుకూడ ఉంది. సూపర్ సెషన్, డిజల్యూషన్ - వీటికొకదానికొకటి దగ్గరసంబంధం ఉన్నది. సూపర్ సెషన్ అన్నది తీసివేశారు, డిజల్యూషన్ అన్న పదం ఉంది. కౌన్సిల్ పదే పదే తప్పుడు దారిపడితే, దానిని డిజాల్వ్ చేసే, రద్దుచేసే అధికారాన్ని ప్రభుత్వం పుచ్చుకొంది. మునిసిపల్ పరిపాలనా చరిత్రలో ప్రభుత్వాన్ని ధిక్కరించిన సంస్థలు ఉన్నవా? ఉంటే ఎన్ని ఉన్నవి? ఏ అధారంమీద యీక్లాజు పెట్టారన్నది ఆలోచిస్తే, గత చరిత్రబట్టి చూస్తే, యీ క్లాజుకు తావులేదన్నమాట. ఎంతో అవాంతరం వచ్చినపుడు కొంత కాంప్రొమైజింగ్‌గా, కొంత కన్‌సెషన్ ఇవ్వాలనుకొన్నప్పటికీ ఆ కన్‌సెషన్ ఇవ్వటానికి కూడ తావులేకుండాపోయింది. రద్దుచేసిన మునిసిపాలిటీలో ప్రభుత్వము తన అధికారాన్ని రెండు సంవత్సరాలవరకు ఉంచుకోవచ్చునని, ఆ టైమ్ లోపల వాటికి కొత్తగా ఎన్నికలు జరపవలెనని యీ బిల్లులో పేర్కొనటం జరిగింది. ప్రభుత్వము పూర్తిగా రెండు సంవత్సరాలు మునిసిపల్ పరిపాలనను తనచేతిలో పెట్టుకొంటున్నదేగాని, వెనువెంటనే ఆ రెండు సంవత్సరాలు పూర్తికాకమునుపే ఎన్నికలు ఆ మునిసిపాలటీస్ జరిపినట్లు మన అనుభవంలో ఒక్కటి కూడ కనుపించదు. అనుభవంలో చూస్తే, యీ క్లాజుకు ఇక్కడ తావులేదు. ఈ బిల్లుననుసరించి చైర్మన్‌ను, ఎగ్జిక్యూటివ్‌కమిటీని, వైస్‌చైర్మన్‌ను దింపేసే అధికారాలు ప్రభుత్వానికి ఉన్నవి. చైర్మన్‌ను దింపవలసిన అవసరం మునిసిపల్‌కౌన్సిల్‌కు ఏర్పడినపుడు మునిసిపల్ కౌన్సిలే దింపుతుంది. అలాగే ఎగ్జిక్యూటివ్‌కౌన్సిల్‌ను దింపే అధికారం మునిసిపల్ కౌన్సిల్‌కు చట్టరీత్యా ఉన్నది, మునిసిపల్‌కౌన్సిల్‌ను ఫలానా

వారు చైర్‌మన్‌గా అక్కరలేదనుకొన్నప్పుడు, ఫలానా ఎగ్జిక్యూటివ్‌కమిటీ అక్కర లేదనుకొన్నప్పుడు ఆ కౌన్సిల్‌యే వాళ్ళను దింపవచ్చును. ఈ అధికారం ప్రభుత్వం తనచేతిలో ఉంచుకోవటంలో అర్థం ఏమిటి? ఉంచుకోవలసిన అవసరం ఏమిటి? ప్రత్యేక పరిస్థితి ఏమిటీ? అన్నది ఆలోచిస్తే అందులో ప్రత్యేక పరిస్థితి ఏమీ కనుపించదు. నిజంగా మునిసిపల్‌కౌన్సిల్ చెప్పినప్పటికీ ఏచైర్‌మన్ అయినా మొండిగా కూర్చుని దిగనంటే, ఆ ఇన్‌షియేటివ్ కౌన్సిల్ నుండి వచ్చినపుడు ప్రభుత్వం దింపవచ్చును. అంతేగాని, చట్టరీత్యా ఆ అధికారం ప్రభుత్వం తనచేతిలో ఉంచుకోవటం మంచిదికాదు. ప్రజాప్రతినిధులను ఆ విధంగా రద్దుచేస్తామనిచెప్పి అన్‌డెమాక్రటిక్ సోర్డ్ తీసుకువచ్చి వారినెత్తిన పెట్టటం బాగులేదు. కాబట్టి అది యీ బిల్లునుండి తగ్గించాలి. ఒక ప్రదేశాన్ని మునిసిపాలటీగా ఏర్పాటుచేసే అధికారంకూడ ప్రభుత్వమే ఉంచుకొంది; ఉంచుకోవచ్చును. అయితే ఆ అధికారానికి కొన్ని పరిమితులు పెట్టవలసి ఉన్నది. 20 వేల జనాభాఉన్న ప్రదేశమైతే చట్టరీత్యా దానిని మున్సిపాలిటీని చేయవచ్చును తక్కువ జనాభాఉంటే ప్రభుత్వము చేయవచ్చును: లేదా, మానవచ్చును. అది అక్కడి స్థానిక ప్రజలతో సంబంధము లేదు. వారిని ఏవైనా అబ్‌జక్షన్స్ ఉంటే చెప్పండని ప్రభుత్వం అడగవచ్చును. ప్రభుత్వవారియొక్క అబ్‌జక్షన్స్ తీసుకొని ప్రక్కన పెట్టవచ్చును. ప్రభుత్వం ఫలానా భూభాగాన్ని మున్సిపాలిటీగా డిక్లేర్ చేస్తామని చెప్పి చేయవచ్చును. అయితే దీనిలో కొంత ఆలోచన చేయవలసిఉన్నది. పంచాయతీలు ఆవిర్భవించిన తర్వాత, పంచాయతీలను మునిసిపాలటీస్‌తో పోల్చి చూస్తే, పంచాయతీలకు కొన్ని సదుపాయాలుఉన్నవి పంచాయతీలకు ఉన్న సదుపాయాలదృష్ట్యా పట్టణాలలో సదుపాయాలు లేకపోవటం దృష్ట్యా, కొంత కన్‌సిడరేషన్ మనం చూపవలసివస్తుంది. పట్టణాలలో వ్యవసాయేతర వృత్తులు కలిగినవారు ఎక్కువగా ఉంటారు. ఆ జనాభాదృష్ట్యా మనం మునిసిపాలిటీస్ సృష్టిస్తే బాగుంటుంది. అటువంటి షరతులేవీ లేకుండా, కేవలం జనాభాసంఖ్యనుబట్టి మనం మునిసిపాలిటీస్ సృష్టించినట్లయితే, అది ఇబ్బందికరమైన విషయము. ఈ మునిసిపాలిటీస్ ఏర్పాటు చేసే విషయంలో ఆ పరిమితి అయినా యీ చట్టములో ప్రభుత్వానికి పెట్టవలసి వస్తుంది. అప్పుడే చక్కటి మునిసిపాలిటీస్ వర్ధిల్లటానికి అవకాశం ఉంటుంది. మునిసిపాలిటీస్ ఏర్పాటుచేసేటప్పుడు, అక్కడి ప్రజలకు నిమిత్తం లేకుండా ఉండకూడదు. 200 సంవత్సరాలక్రితం బ్రిటీష్‌పాలకులు యీ మున్సిపాలిటీస్ నిర్మించినప్పుడు కూడ అక్కడి రెండూ బై మూడో వంతు ప్రజలను అడిగి, ఆ పని చేసేవారు. వారు ఆరోజుల్లోనే ఆ విధంగా చేసినపుడు, ఇవాళ ప్రజాస్వామ్యం వర్ధిల్లిన తర్వాత, ప్రభుత్వం ఇంత స్థిరంగా ఉన్న తర్వాత అనాటి కన్‌సెషన్ అయినా, యీనాడు ఇవ్వకపోవటంలో అర్థంలేదు.

వార్డ్స్ విభజనకు సంబంధించి హైదరాబాద్ యాక్టులో చక్కగా ఉంది. మునిసిపల్ కమిటీలో, 1500 మందిని దృష్టిలో పెట్టుకొని వార్డ్స్ నిర్మింపవచ్చునని, టౌన్ కమిటీ ఏరియాలో 500 మందిని దృష్టిలో పెట్టుకొని వార్డ్స్ ఏర్పాటు చేయవచ్చునని, హైదరాబాద్ యాక్టులో ఉంది. అది కొంత వరకు సబబుగా, న్యాయంగా ఉంది. అన్యాయాన్ని తగ్గించడానికి అవకాశం అందులో ఉంది కాని అది మద్రాసుయాక్టులో, ఆంధ్ర యాక్టులో, యీనాడు మనముందు ఉన్న బిల్లులో అట్లాటి అవకాశం లేకుండా చేశారు.

ఒక గౌ. సభ్యుడు:— అధ్యక్షా, కోరంలేదండి.

(Quorum bell was rung)

శ్రీ ఎ. సర్వేశ్వరరావు:— వార్డుల విభజనకు సంబంధించి మునిసిపాలిటీస్ ప్రపోజల్స్ పంపిస్తాయి ఆ ప్రపోజల్స్ ప్రభుత్వం పరిశీలిస్తుంది. పరిశీలించి, వాటిని ఫైనలైజ్ చేయటం అక్కడే జరుగుతుందన్నమాట. కాని, హైదరాబాద్‌యాక్టులో చక్కని లక్షణాలు ఉన్నవి. ప్రభుత్వం ఫైనలైజ్ చేసినప్పటికి కూడ కొన్ని పరిమితులు చట్టరీత్యా దానిలో పెట్టుకొంది. ఆ పరిమితులు యీ బిల్లులో లేకుండా చేశారు. కాని, గత మన అనుభవము చూసినపుడు, ఒక మెజారిటీ పార్టీ ప్రజానీకానికి అనుకూలంగా ఉన్నట్లయితే తన ఇష్టంవచ్చినట్లు ప్రపోజల్స్ పంపించినపుడు, ఒక వార్డ్‌కు ఒక వార్డ్‌కు, ఒక కాన్‌స్టిట్యుయన్సీకి, మరొక కాన్‌స్టిట్యుయన్సీకి చాలా వ్యత్యాసం కనుపించటం, ఆ వత్యాసాలు ఆ విధంగానే పైన పొలిటికల్ ప్రెషర్‌వల్ల ప్రభుత్వం అంగీకరించటం మనం ప్రత్యక్షంగా చూడవచ్చును. అది నేను ఏలూరు మునిసిపాలిటీలో గుంటూరు మునిసిపాలిటీలో, రాజమండ్రి మునిసిపాలిటీలో చూపిస్తాను. ఇటువంటి అవ్యవస్థను మనం తగ్గించాలి. దానికి ఒకరకమైన పరిమితి మనం ఏర్పరచాలి, అప్పుడే యీ చట్టం ఆచరణలో బాగుంటుంది. ఇప్పుడు అది లేదు ఒక వార్డ్‌కు ఒక వార్డ్‌కు 2 వేల జనాభా తేడా ఉండవచ్చును; మూడువేలు, నాలుగు వేలు తేడా ఉండవచ్చును. అది చాలా అసంమంజసమైన, అర్థంలేని విషయం, అందువల్ల అక్కడ ఒక పరిమితి ఏర్పాటుచేయటం చాలా న్యాయము, అటువంటి పరిమితి హైదరాబాద్‌యాక్టులో పెట్టుకొని వారు చక్కగా వ్యవహరించారు. హైదరాబాద్ యాక్టులోని మంచి లక్షణాలను యీ బిల్లులో పెట్టటంపోయి, ఆంధ్రాయాక్టులో ఉన్న చెడు లక్షణాలను యీ కొత్తబిల్లులో తీసుకురావటానికి ప్రయత్నం చేస్తున్నాము. అది మంచిది కాదు. ఇప్పుడు మునిసిపాలిటీస్ జీవితాన్ని ఐదు సంవత్సరాలకు పెంచుతున్నాము. ఆ రకంగా పెంచటం ఎంతవరకు మంచిది అన్నది వివాదాంశం అయినప్పటికీ, అనేకసార్లు ఎన్నికలు రావటం—ఇదొక పెద్ద ఇబ్బంది అయిపోవటందృష్ట్యా, యీ ఐదు సంవత్సరాల కాలం పెంచటాన్ని అంగీకరించవచ్చును, ఐదు సంవత్స

రాజపదవికు కౌన్సిలర్ ఎన్నికైన తర్వాత ఏమి చేయాలి. అతను ఏమి పనిచేయపోతే అతడిని మనం ఏమి చేయాలి? ప్రజలు తమ నమ్మకాన్ని అతనిమీద పెట్టిన తర్వాత అతడు వారి నమ్మకానికి విరుద్ధంగా ప్రవర్తించినట్లయితే ఆ ఐదు సంవత్సరాలవరకు ఆ దొరగారిని ఎవరూ ఏమీ చేయటానికి అవకాశం లేదు. కాబట్టి కౌన్సిల్ కాలపరిమితి 5 సంవత్సరాలకు పెంచినప్పుడు ఒక రకమైన హక్కు ప్రజలకు కూడ ఇవ్వవలసి ఉంటుంది, సరిగా పనిచేయని కౌన్సిలర్స్‌ను తిరిగి పిలిపించే హక్కు - Re-call మనం ప్రవేశపెట్టవచ్చును. తన విధ్యుక్త ధర్మము సరిగా నెరవేర్చని కౌన్సిలర్స్‌ను ఆయా ప్రాంత ప్రజలు రెండుమైమూడో వంతు మెజారిటీతోనో, మరికొంత సంఖ్య తోనో వెనక్కుత్రిప్పిపిలిచే అవకాశం ఉండాలి. అది కొత్త విషయం కాదు. 30 సంవత్సరాలక్రిందటనే అది బీహార్ మునిసిపాలిటీస్‌లో ఉంది, కౌన్సిల్ కాలపరిమితి పెంచినప్పుడు ఈ రీ-కాల్ నిబంధనను పెట్టవలసిన ఆవశ్యకత కూడా ఎక్కువ అవుతుంది. ఈనాడు పంచాయతీ సమితులలో, జిల్లాపరిషత్‌లలో ఎకరికాల క్యాంప్‌లు బయలుదేరినవని సుందరయ్యగారు చెప్పారు. ఈ ఛైర్‌మెన్ కేండిడేట్స్‌కు కూడ క్యాంప్‌లు బయలుదేరుతున్నవి. దీనిని ఏమనాలో అర్థంకావటం లేదు. దీనిని ప్రజా సామ్య వికృతస్వరూపమని అనాలో, ఇంకేమనాలో తోచటంలేదు. ఈ వికృత స్వరూపాలు కలుగకుండా ఉండటానికి మనం ఏవైనా అటంకాలు వేసుకోకతప్పదు. వీటిని ఎంతవరకు వీలైతే, అంతవరకు తగ్గించటానికి మనం ప్రయత్నం చేయాలి. అటువంటప్పుడు Chairman ను direct గా ఎన్నుకున్నట్లయితే కొన్ని గొడవలు తగ్గిపోతాయి. Councillors కు ఈ క్యాంపులు ఉండవు. ఈ Councillors కు market value కట్టనక్కర లేదు అందువేత Chairman ను direct గా ఎన్నుకొన్నట్లయితే ప్రజల విశ్వాసంపొందినవాడు సమర్థుడు గట్టివాడు రావడానికి చక్కగా అవకాశం ఏర్పడుతుంది. ఇది క్రొత్త విషయం కాదు. Chairman chamber వాళ్ళు ఎప్పుడో suggest చేశారు 1945 లోనో 1946 లోనో, ఆంధ్రరాష్ట్రం మద్రాసు రాష్ట్రంతో కలిసి ఉన్నప్పుడు ఆనాటి Chairman chamber ఈ సూచన చేసినది. అంతే కాకుండ మిశ్రా అనే ఆర్థిక వేత్త మునిసిపల్ పరిపాలన గురించి తెలిసినవాడు, Suggest చేశాడు దీనికి సంబంధించినంత వరకు బోలెడంత Literature ఉన్నది ఇది చక్కటి సూచన ఈ నాడు ఈ పరిస్థితులలో అది అన్వయింపుకు చక్కగా ఉంటుంది. Chairman ఎన్నిక direct గా పెట్టినట్లయితే Councillors క్యాంపులకు వెళ్ళేగతి పట్టదు. కొంతవరకు కాకపోతే కొంతవరకైనా మనం ప్రజా స్వామ్యాన్ని వృద్ధిచేసిన వాళ్ళం అవుతాము. కనుక ఆ సూచనను కూడా సభవారు Serious గా ఆలోచన చేసి మార్పుచేయాల్సి ఉంటుంది. ఇందులో కొత్తఅంశం ఒకటి వచ్చినది M. L. A. లను. M L. C లను దీనిలో దింపారు. వీరంతా దీనిలోఉండి ఏమి ఉద్ధరించాలో నాకు అర్థం కావడంలేదు. ఏ ప్రాంతంలో

గాని. ఒక M. L. A. గాని. ఒక M. L. C. గాని మునిసిపల్ చైర్మన్ వద్దకు మునిసిపల్ Council వద్దకు వెళ్ళి మీకు సహాయం చేసి పెడతాను. మీకు Issues ఉంటేచెప్పండి. మీకు ఏదైనా Representation ఉంటే నాతో చెప్పండి. అని అడిగినట్లయితే. ఏ Chairman. ఏ Council తమవద్దకు రానక్కరలేదు. మీరే సేవచేయనక్కరలేదు. అంటుందో నాకు అర్థం కావడంలేదు. M. L As కు. M. L Cs కు చక్కని పని. ఎక్కువ చేయవలసినది తమనియోజకవర్గంలోనే ఉన్నది. నియోజకవర్గం తరువాత శాసనసభలో ఉన్నది. ఇంత పని భారం తాము పెట్టుకొన్న తరువాత ఈ మునిసిపల్ కౌన్సిల్‌లో ఏమి ఉద్ధరించడానికో ఏమో అర్థం కాదు. ఇతరత్రా ఏమైనా లక్ష్యాలతో పంపించాలేమో అర్థంకాదు. ఒక సందర్భంలో యిదే అంశాన్ని క్రీ. శే. జవహర్‌లాల్ నెహూరుగారితో చెప్పినారు. చెప్పినప్పుడు ఆయన చట్టసభకు సంబంధించినవారిని. M. L. Cs ను M. L. As ను క్రింది సంస్థలలోకి తీసుకు వెళ్ళి నట్లయితే. బాసొడమ్ ఎక్కువై పోతుంది. Boss over ఎక్కువచేస్తారు. చాలనష్టం వస్తుంది. అటువంటి అంశం పెట్టకూడదని స్పష్టంగా చెప్పారు. అయినప్పటికి కూడ M. L. As ను M. L. Cs ను తీసుకువచ్చి మునిసిపాలిటిలలో జొనిపారు. వీరు దీనిలో ఉండడంలో సార్థకత దృష్ట్యాచూసినా ప్రయోజకత దృష్టాచూసినా. ఆస్కారం ఏమీ ఈ బిల్లులో కన్పించడం లేదు. అయినప్పటి కీ ఈ విషయాన్ని ఇందులో పొందు పరిచారు. కనుక అదికూడ ఒకసారి మనం పరిశీలించాలి. అంతే కాకుండా మరికొంతమంది Alderman పేరుతో వస్తున్నారు. Alderman అనేద ఎప్పుడో బ్రిటిష్వారు పెట్టుకున్న పద్ధతి. వాళ్ళ దేశాలలో ఉన్న పద్ధతి మంచిది అయినట్లయితే మనంకూడ తెచ్చుకోవచ్చు. అందులో ఆక్షేపణ ఏమీ లేదు. 1950 వ సంవత్సరంలో రత్నాసభాపతి మొదలియార్‌గారు మన మునిసిపాలిటిలలో Alderman ఉంటేబాగా ఉంటుందని సూచన చేశారు. Chairman Chamber మునిసిపాలిటిలలో Alderman ఉంటే బాగాఉంటుందని సూచన చేశారు. వారు ఏ ఉద్దేశ్యంతో చేశారో. ఆ ఉద్దేశ్యం యొక్క లక్ష్యం ఏమిటి? అని ఆలోచించి నట్లయితే. కొంతమంది పెద్దలు ఉన్నట్లయితే ఒక మునిసిపల్ కౌన్సిల్‌పోయి మరొక మునిసిపల్ కౌన్సిల్ వచ్చినట్లయితే continuity ఉంటుంది పాతమునిసిపల్ council లో ఏ ఏ విషయాలు జరిగినవో. ఏ policy లను వారు నిర్ణయించారో. ఏవి ఏవి వారు కొనసాగిస్తున్నారో. తిరిగి అవే కొనసాగించడానికి ఆస్కారం ఉంటుందని ఆ continuity ని దృష్టిలో పెట్టుకొని ఈ Alderman పెట్టారు అనేది, ఈ Alderman చరిత్ర తెలుసుకున్నట్లయితే మనకు స్పష్టం అవుతుంది. కాని ఈ నాడు ఏ మునిసిపల్ కౌన్సిల్‌యొక్క చరిత్ర అయినా చూసు కోండి. ఒక కౌన్సిల్‌పోయి మరొక Council వస్తే పాతవాళ్ళే మూడువంతుల మంది 4 వ వంతు క్రొత్తవాళ్ళు వస్తున్నారు. అటువంటప్పుడు సహజంగానే Conti-

nuity ఏర్పడుతుంది కనుక ఈ Alderman ప్రత్యేకంగా ఉండవలసిన అవసరం లేదు మాజీచైర్మన్, మాజీవైస్ చైర్మన్, మాజీకౌన్సిలర్స్ స్థానిక స్వపరిపాలనలో అనుభవం ఉన్న యితరవ్యక్తులు, retired gazetted officers. స్థానిక స్వపరిపాలనలో ఉన్న యితర వ్యక్తి అన్నట్లయితే పంచాయతి మెంబరు కూడ కావచ్చు ఇంక Retired gazetted officers అన్నారు. వీరిని దృష్టిలో పెట్టుకొన్నారు అవసరం వచ్చినట్లయితే పట్టణంలో ఈ మాత్రం అనుభవం ఉన్నవాళ్ళు ఎవరైనా దొరకరా? అందుచేత Alderman principle అనేదే ఉండడానికి అవకాశం లేదు. అధమ పక్షం ఉండడమే అవసరమని భావించినట్లయితే ఈ పరిమితి ఉండనక్కరలేదు. మునిసిపల్ సంస్థకు వీరు ఉపయోగిస్తారు. వీరు ఉపయోగపడతారు ఆ అనుభవాన్ని పురస్కరించుకొని కౌన్సిలే వారిని పెట్టుకుంటుంది అనేది మనకు ఉన్నట్లయితే కొంత వరకు కాకపోతే కొంతవరకైనా అంగీకరించడానికి అవకాశం ఉంటుంది. ఆ హక్కు అనేది కౌన్సిలుకు యివ్వాలి తప్ప, మీరు యిటువంటివారిని ఎన్నుకోండి, వారి ముఖాన బొట్టువున్నదో లేదో చూసుకోండి, వారు గుడ్డలు కట్టుకున్నారో లేదో చూసుకోండి, నైలాన్ కట్టుకున్నారో లేదో చూడండి. ఈ లక్షణాలు ఏమిటంటే – అంత పెద్ద మునిసిపల్ సంస్థ మీద ఈ రోజులలో పెట్టడం క్షంతవ్యం కాదు. ఇంక పన్నులకు సంబంధించిన విషయం ఒకటి ఉన్నది ఇది నిజంగా చాలపెద్ద విషయం. ఈ బిల్లులో ప్రధానంగా ఆస్తి పన్నుకు సంబంధించిన clauses ఏవైతే ఉన్నాయో, అవి rate payers ఎడల బ్రహ్మరాక్షసి అని చెప్పడానికి సందేహం లేదు. ఈ బిల్లు దృష్ట్యా కొన్ని చర్యలు మనం తీసుకున్నట్లయితే — 100,150 సంవత్సరాలక్రితం జనం పట్టణాలు వదలి అడవిలోకి పోయి కూర్చున్నారట. ఈ పన్నులు మీరు తీసివేస్తేతప్ప మేము ఊళ్ళోకిరాము అని చెప్పారు. అటువంటి పరిస్థితి రావడానికి కూడ పావకాశం ఉన్నది. సాక్షాత్తు అలాగే పారిపోక పోయినప్పటికి, ఈ వాడు చైతన్యవంతులు కనుక ఆ శ్రద్ధ పెరిగి కొంతమటుకు ఇబ్బంది కరమైన పరిస్థితులు ఏర్పాటు చేయడానికి అవకాశం ఏర్పడుతుంది. ఈ పన్నులు ఈ విధంగా విధించడానికి ఒక అర్థంగాని, ఒక ఆధారంగాని, ఒక rule గాని ఏదైనా ఉన్నట్లయితే అర్థం చేసుకోవచ్చు. ఇది ఏదీకూడ లేదు. పన్నులు విధానా క్రొత్తగా తీసుకున్న రూపం ఏమిటి? అన్నట్లయితే — uniformity ఉండాలి అన్నారు. Rent Control Act వచ్చిన తరువాత యింటిలోకి ఎవరైనా అద్దెకు వచ్చినట్లయితే వారివల్ల మునిసిపాలిటికి డబ్బు చాలా తక్కువగా వస్తున్నది యిబ్బంది కరమైన పరిస్థితులు వస్తున్నాయి అందుచేత ఈ మార్పు కావాలి అన్నారు. ఈ విషయాన్ని దీర్ఘంగా ఆలోచించిన తరువాత ఒకటి మాత్రం స్పష్టం అయింది. ఈ నాడు ఈ బిల్లులో రూపొందించిన clause చూసినట్లయితే ఆలక్ష్యం ఎక్కడా కూడ నెరవేరదు. ఇదివరకే uniformity ఉన్నది. దాదాపుగా అన్నిచోట్ల యింటికి పన్నువేసినప్పుడు. property tax విధించినప్పుడు

annual rental value మీద విధిస్తు వచ్చారు 200 సంవత్సరాలక్రితం నుంచి కూడ విధిస్తున్నారు. ఇంగ్లండు పరిపాలనలో వాళ్ళ స్థానిక సంస్థలలో annual rental value అనుసరించి ఆ సంస్థలు ఆ యిళ్ళమీద పన్ను విధించి, ఆ పన్నులు వాళ్ళకొరకే ఖర్చు పెట్టేవి. ఆ ఇంగ్లీషు సాంప్రదాయం చిన్న తరహాగా, చిన్న స్థాయిలో యిక్కడ విధించారు. అది ఈనాటి వరకు కూడ కొనసాగుతూ ఉన్నది. అక్కడక్కడ కొన్ని మునిసిపాలిటీలు capital value ను మాత్రం experimental గా తీసుకున్నాయి. కాని వారు పీరు అంతా ఆలోచించిన మీదట ఒక నిర్ణయానికి రావడం జరిగింది. capital value వల్ల చాల ఇబ్బందులు ఉన్నవి. చాల చిక్కులు ఉన్నవి. చాల litigation పెరుగుతున్నది. దీనివల్ల మునిసిపాలిటికి లాభం రాదు గదా, నష్టం వస్తుందని కావలసినన్ని సాక్ష్యాలు ఆధారాలు ఉన్నాయి. దీనిని గురించి పెద్దపెద్ద ఆర్థిక వేత్తలు మునిసిపల్ పరిపాలన చరిత్రకు సంబంధించిన వారు పరిశీలన చేశారు. Taxation Enquiry Committe ఉన్నది. అదే కాకుండా దానిలో హేమా హేమీలు ఉన్నారు. అదేకాకుండా Local Finance Enquiry Committeeఉన్నది. వాళ్ళు దీర్ఘంగా ఆలోచించి చెప్పారు. Law Commission వారు ఉన్నారు. వాళ్లు దీనిని గురించి దీర్ఘంగా ఆలోచించారు. chairman chamber ఆలోచించింది. తరువాత అనేక మునిసిపాలిటీలు తమకు ఉన్న అనుభవం దృష్ట్యా ఆలోచించారు. ఉన్నది ఉన్నట్లుగానే ఉంచండి. ఈ క్రొత్త విధానం వల్ల ప్రయోజనం లేదు. తండోప తండాలు రాకపోయినప్పటికి మెమోరాండములు ద్వారా Select committee వారుకోరారు. అయినప్పటికీ Select committee capital value ను ప్రవేశపెట్టినట్లయితే ఎంత యిబ్బంది వస్తుందో. అది ఒక పెద్ద గ్రంథం అవుతుంది. దీని వల్ల వచ్చే ప్రయోజనం ఏమీ కల్పించడంలేదు. కాని Select committee లో జరిగిన మార్పు ఏమిటంటే పూర్వం అంతా capital value వేస్తాము అన్నారు. ఈనాడు సవరించినటువంటి ఈబిల్లుద్వారా అద్దెకు వున్న భాగం మీద annual rental value దృష్టిలో పెట్టుకొని వేస్తామని, యింటి యజమానులు తమ స్వంత యింట్లో వారు ఉన్నట్లయితే capital value వేస్తాము అన్నారు. అది చాల చిక్కులతో కూడినది ఒక యిల్లు ఉంటుంది 4 గదులు ఉంటే రెండు గదులు అద్దెకు యిస్తాడు. రెండు గదులలో ఆయన ఉంటాడు. ఆయన ఉన్న భాగానికి capital value వేస్తారు. అద్దెకు యిచ్చిన భాగానికి rental value వేస్తారు. ఈ రెండింటిలో ఏది ఎక్కువో చూసుకుంటాడు. Rental value తగ్గినట్లయితే కొడుకుపేరనో, పుట్టని పిల్ల పేరనో వ్రాసి తానే అందులో అద్దెకు ఉన్నానని rental value క్రింద మార్పు చేసుకొనే దానికి అవకాశం ఏర్పడుతుంది. ఇలా అవాంఛిత

పరిస్థితులకు పనులకు మనం వ్యక్తిని drive చేయడానికి అవకాశం కలుగుతుంది. అలా చేయడం మంచిది కాదు. ఈ మార్పు తీసుకు రావడంలో ప్రభుత్వానికి ఉన్న దృష్టి ఏమిటంటే- మునిసిపాలిటీలకు ఉన్న డబ్బు తక్కువ అవుతున్నది. Rent Control Acts అడ్డం వస్తున్నాయి. కనుక ఈ అడ్డాన్ని తప్పించు కోవడం కోసం capital value ను పెట్టాలని అభిప్రాయం వచ్చింది. తరువాత ఆలోచన మీదట సగ భాగం rental value, సగభాగం capital value అనడంతో ఆ వాదనలో పస కాస్త పోయింది. కాని యిప్పుడు owner occupied houses మీద capital value విధించినట్లయితే చాల యిబ్బంది ఏర్పడుతుంది మనకు వచ్చే డబ్బు తక్కువ. capital value, అందులో market value పెడ తాము అన్నారు ఈ ఊళ్ళో Abid Road లో చూసుకున్నట్లయితే జాగా చిన్నది అయినప్పటికి అక్కడ చాల ఖరీదు ఉంటుంది. కాని, కాస్త దూరం పోయిచూస్తే, cost of the building ఎలా వున్నప్పటికి, అక్కడ మరొక విధంగా వేయవలసి వస్తుంది. రోడ్డుకు ఒకమూల ఒకరకంగా, మరొకమూల మరొకరకంగా యీవిధంగా అనేకరకాలుగా ఒకేప్రదేశంలో వున్న బిల్డింగుపై వేయవలసివస్తుంది. ఇదంతా లిటిగేషన్ కుదారితీస్తుంది. అసలు యీపన్ను ఎవరు వేస్తారు, ఎవరు విలువ కడతారు అంటే, అందుకు స్పష్టత లేదు ప్రత్యేకంగా దీనికొరకు యింజనీరింగు డిపార్టుమెంటును పెడతారా? ఈనాటి మునిసిపాలిటీలను దృష్టిలో పెట్టుకుంటే యింజనీరింగు డిపార్టుమెంటు ఎలాపని చేస్తుంది, ఆ యింటియొక్క విలువ కట్టేది ఎవరు? దానిపొడవు ఎంత వుందో, వెడల్పు ఎంత ఉందో cost of the material ఎంతో? చూసేదిఎవరు? 40సంవత్సరాల క్రిందట యిల్లు కడితే, యినాటివిలువనుబట్టి పన్ను వేస్తే అదిచాలా అన్యాయంఅవుతుంది. ఒకవిధంగా చూస్తే యిది మార్చడానికి వీలువుంటుంది. ఆ యింటి విలువకు ఆయజమాని యిచ్చేస్తాను అంటే ఆమునిసిపాలిటీ తీసుకొనడానికి సిద్ధంగావుండాలి, ఒకయింటి యజమానివద్దకు పోయి నీయింటిపై పదివేలరూపాయల రెంటల్ వ్యాల్యూవున్నది. అంటే పదివేలరూపాయలు మీపైపన్ను విధిస్తున్నాం అంటే అయ్యా తీసుకోండి. పదివేలుకాదు, తొమ్మిదివేలు నాకుయిప్పించడి, అని ఆయజమాని అంటే తొమ్మిదివేల విల్వ ఆమునిసిపాలిటీ ఆయింటిని తీసుకుంటే అప్పుడు ఆపన్ను వేయవచ్చు. అంతేకాదు, ఆఖరికి డిప్రిసియేషన్ విలువకూడ ఎంతో చెప్పకుండా యీబిల్లులో ఈ క్లాజువున్నది. మరొక విషయం కూడా యిందులోస్పష్టంచేయాలి, మాక్సిమమ్ రేటు. మినిమమ్‌రేటు గవర్నమెంటు ఫిక్సు చేస్తాం అంటున్నది. నిజంగా చేయడం మంచిదే. ఎంతచేస్తాం? యీనాటి వరకు ప్రభుత్వానికి ఆలోచనలేదు. ఎంతపన్ను భారంపడుతున్నది, దానిపై నష్టమా? లాభమా? అనేదితెలియడానికి rate of fixation కూడా తెలియడంలేదు. మాక్సిమమ్, మినిమమ్ అని బిల్లులో పెట్టారు. అది మునిసిపాలిటీకి అప్పజెబితే అప్పజెప్పవచ్చు.

అయితే ఆ పన్నుఎంత? మాక్సిమమ్ఎంత? మినిమమ్ఎంత అనేది యింతవరకురాలేదు. అనుభవజ్ఞులు చెప్పినదానినిబట్టి ఆలోచిస్తే యీ కాపిటల్ వాల్యూ అనేదానివలన ప్రయోజనం లేదు .ఇల్లుకట్టుకున్నవాళ్ల మరొకయాత్ర అనుభవించవలసి వస్తుంది. ఇల్లుకట్టుకున్నవాడు దానిని అద్దెకు యిస్తే, దానిపైవచ్చే డబ్బుకంటే యింటివానికి తక్కువగానే వుంటుంది అన్నారు. అటువంటప్పుడు యీమార్పు ఎందుకురావలసి వచ్చింది. అద్దెకుయిస్తే అద్దెభాగాలలో annual rental valueపై వస్తుంది కాబట్టి ఈపీడవదలిపోయింది. ఇక capilal value ఎప్పుడు వచ్చింది అంటే — స్వతంత్రయజమానివున్న యింటికి capital value వేస్తున్నారు. అతనికి అనవసరంగా burden కలుగ చేయకూడదు, అంటే ఒక క్లారిఫికేషన్ యిచ్చారు. అతనుఅద్దెకు యిస్తే దానికంటే అతనువున్న భాగానికి తక్కువ పన్నువేస్తాం అంటున్నారు. తక్కువపన్నువేస్తే యీ బిల్లులో మార్పుతీసుకరావలసిన అవసరం ఎంతమాత్రంలేదు. అందుచేత యిది చాలా సీరియస్ విషయం. దీనివలన వారిని నిజంగా బ్రహ్మరాక్షసిపరముచేసినవారము అవుతాం. దీనిలోమార్పుచేయవలసిన అవసరం వున్నది. యిదిగాక, మునిసిపాలిటీస్ ఫైనాన్సెస్ విషయం ఉన్నది. కొంతకాలం క్రిందటి వరకు grants యిస్తువుండేవారు, ఈనాడు ఆ గ్రాంట్సు సిస్టమ్‌తీసివేశారు. ఏమునిసిపాలిటీలో చూసినా ఆర్థికబాధ ఎక్కువ అవుతున్నది. ప్రభుత్వం ఎక్కడయినా పన్ను తక్కువవేసి, ఒకడైరెక్షన్‌లలో మునిసిపాలిటీలకు ఆపన్ను ఎక్కువచేసుకోమని చెప్పవచ్చు. కాని అన్నిమునిసిపాలిటీ పన్నుఎక్కువ వేస్తున్నాం అన్నారు. ఉదహరణంగా ఏలూరి మునిసిపాలిటీ విషయంచెప్పగలను. 33⅓ % annual value అక్కడవేస్తున్నారు. చాలా మునిసిపాలిటీలలో ఆవిధంగా వేస్తున్నారు. ఇతరరిపోర్టులేమీ మునిసిపాలిటీలకు లేవు. ఇది ప్రజాస్వామ్యపురోజులు. పట్టణాలలో చదువుకున్నవారు, తెలివిమీరినవారు, రకరకాలైనవారు ఉంటారు. ప్రజాస్వామ్యం వర్ధిల్లాలంటే ముఖ్యంగా పట్టణాలలో మనం తగు జాగ్రత్తలు తీసుకోవలసి వున్నది. వారంతా నోరువున్నవారు. ఏపంచాయితీలనైనా మునిసిపాలిటీలుగా చేయదలచుకుంటే వారు అక్కరలేదు అనేవిధంగా పరిస్థితులను తయారు చెయ్యగూడదు. మునిసిపాలిటీలకు అవసరమైన ఆదాయ వ్యయములు చూపించాలి. ఇదివరకూయిచ్చే grants పద్ధతి కూడా యిప్పుడు తీసివేశారు. ఈనాడు యీస్వపరిపాలనా సంస్థలు నిలుపడానికి ఆస్కారంలేదు. అవివాటి కనీస ధర్మాలను నిర్వహించడానికి కూడా స్కోపులేదు. ప్రభుత్వం యీవిషయాన్ని సీరియస్‌గా తీసుకోవాలి. ఎప్పుడైనా మనమేమైనా సంస్కరణలు తెచ్చినప్పుడు, మునిసిపాలిటీస్‌కు సంబంధించిన బిల్సుతెచ్చినప్పుడు ఒక్కసంస్కరణలో విషయమేగాక, వీటి ఆదాయ వనరులను గూర్చి కూడా ఆలోచించ వలసివున్నదని మనవిచేస్తున్నాను. ఇందులోయింత డబ్బు అదనంగా ఖర్చుపెట్టవలసి వస్తుంది. అంటున్నారు తప్ప

వారికి ఆదాయ వనరులు కల్పించే విషయమేమీలేదు. ఈపరిస్థితిగూర్చి సర్దార్ పటేలు గారు ఒకసారిచెప్పారు. స్త్రీశవాన్ని అందచందాలతో అలంకరించినట్లుగావుంటుంది ఆదాయ వనరులు లేకుండా పరిపాలనలో కొత్త విషయాలు తీసుకురావడం అని ఆయన అన్నారు. ఇందులో సత్యం ఉన్నది. అంతేగాక, టాక్సేషన్ ఎంక్వైరీ కమిటీగాని, లోకల్ ఫైనాన్సెస్ ఎంక్వయిరీ కమిటీగాని, లేక చాంబర్ గాని, వారుపరిశీలించినవిషయాలు చూస్తే కూడా మనకు యిది తెలుస్తుంది. ముఖ్యంగా పట్టణాలకు సంబంధించిన సేల్సుటాక్సులో కొంతభాగం మునిసిపాలిటీలకు ఏర్పాటుచేయవలసివుంది. Entertainment tax వున్నది. ఇది నిజంగా మునిసిపాలిటీలకు సంబంధించినది. అయితే అది యీనాడు రాష్ట్రప్రభుత్వం చేతిలో వుండవచ్చు. 10% తగ్గించి మునిసిపాలిటీలకు యిస్తున్నారు. ఇదంత కాబూలీ వ్యవహారంగా వున్నది. అందులో 10రూపాయలు తీసుకుంటూ మునిసిపాలిటీకి నష్టం కలుగ చేస్తున్నారు. అలావుండ కూడదు. దానిని వసూలు చేయడానికి గాను ప్రభుత్వానికి ఎంతఖర్చు అయితే అంత వరకు తీసుకుని మిగతాది మునిసిపాలిటీలకు యిస్తే న్యాయంగా వుంటుంది, అంతేగాక, మోటరువెహికల్స్ టాక్సేషన్ వున్నది. రాష్ట్రప్రభుత్వంచేతిలోకి యిది రావడంవల్ల మునిసిపాలిటీలకు చాలానష్టం వస్తున్నది. ఈనష్టాన్ని పూరించడానికి ఏనాడో, ఇక్ష్వాకుల నాడు ఒక పద్ధతి ఏర్పాటుచేశారు. ఆ పద్ధతే యింకా కంటిన్యూ అవుతున్నది. వెహికల్స్ టాక్సేషన్ ఆక్టు క్రింద యీనాడు చాలావస్తున్నది. సీటుకుయింత అని ప్రభుత్వము వసూలు చేయుచున్నది. అలాగేకూడా అధికభాగం వేస్తున్నారు. ఇందులో, యీపాతపద్ధతిని మార్చి మున్సిపాలిటీలకు ఎక్కువ ఆస్కారం కలుగజేయవలసిందిగా కోరుతున్నాను. అంతేగాక, యీనాడు యింకొకటి pass చేశాము. నాన్ అగ్రికల్చరల్ లాండ్ టాక్సేషన్ ఆక్టు రూపొందించాము. ఆవిధంగా మరింత ఆదాయం వస్తున్నది. ఆ ఆదాయంనుండి పంచాయితీలువున్న చోట పంచాయితులకు, మునిసిపాలిటీలు వున్నచోట మునిసిపాలిటీలకు యీడబ్బు సర్దవలసివస్తుంది. అందువలన ప్రజాస్వామ్యంపై ఉపన్యాసం చెప్పి వూరుకోవడం కాకుండా సంస్కరణలో చాటుగా వారికి ఆదాయవనరులు కూడా చూపించ వలసిందిగా కోరుతున్నాను. అవసరమైన మార్పులు యీసభ యిందులో చేస్తుందని విశ్వసిస్తు సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. గున్నయ్య :— అధ్యక్షా, పురపాలక సంఘాలకు సంబంధించిన బిల్లును ప్రవేశ పెట్టినందుకు, పురపాలక సంఘాలలోని ప్రజా జీవితాన్ని అభివృద్ధికి పూనుకున్నందుకు ప్రభుత్వానికి తమ ద్వారా హృదయపూర్వక వందనములు అర్పిస్తున్నాను. అయితే పురపాలక సంఘంలో వున్న హరిజనులకు సౌకర్యం చేయడానికి యీ బిల్లులో ఏమీ నమోదు చేయలేదని తమద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. గ్రామాలలో వున్నవారికి నివేశన స్థలాలు యిస్తున్నారు. ఇల్లు కట్టుకొనడానికి డబ్బుకూడా

యిస్తున్నారు. ఇంకా అనేక సదుపాయాలు చేస్తున్నారు. సంతోషమే ఇక, మునిసిపాలిటీస్ ఏరియాలో వున్న హరిజనుల యిళ్లు నేను చాలా రోజులుగా చూస్తున్నాను. అక్కడ పందులుకూడా పడుకోని పరిస్థితులు వున్నవి. పల్లెటూళ్ళలో యిచ్చినట్లుగా వీరికి కూడా స్థలాలు యిచ్చి, యిల్లు కట్టు కొనడానికి డబ్బుయిచ్చి వారి అనారోగ్య పరిస్థితిని రూపు మాపవలసిందిగా తమద్వారా ప్రభుత్వానికి మనవి జేస్తున్నాను.

పూజ్యులు మంత్రిగారు హరిజనులకు మునిసిపల్ ఏరియాలలో తప్పకుండా నివాస స్థలములు ఆక్టు ద్వారానే ఏర్పాటు చేయాలని ప్రార్థిస్తున్నాను, తరగతితో నిమిత్తం లేకుండా — లో ఇన్‌కం గ్రూపుకు యిళ్ళు కట్టుతున్నారు. తరగతితో నిమిత్తం లేకుండానే ప్రతి మునిసిపాలిటీలోను యీ చట్టముద్వారా హరిజనులకు యిళ్ళు ఏర్పాటు చేయాలని మనవిచేస్తున్నాను. నియోజకవర్గాలు — వార్డుల మార్పుల సందర్భంలో హరిజనులకు రిజర్వేషను యిచ్చారు. సంతోషమే. కాని, కొన్ని చోట్ల రిజిర్వేషనువున్నా హరిజనులు రాకుండా ఇతరులుకూడ వచ్చే అవకాశాలున్నాయి. రిజర్వేషను వున్న ప్రతి మునిసిపాలిటీలోను ఒక స్త్రీని ఒక పురుషుని నామినేట్ చేసే పద్ధతి బిల్లలోనే ఉద్దేశించాలి, ఉద్యోగాల విషయంలో కూడ ప్రతి మునిసిపాలిటీలోను చాల గోలగా వుంది. నూటికి పదిహేను శాతం రిజర్వేషను యిచ్చారు. ప్రతి మునిసిపాలిటీలోను తప్పకుండా హరిజనులకు ఉద్యోగం యిచ్చేటట్లు చేయాలి. ఉద్యోగాలిచ్చే — సెలక్షను కమిటీలో కూడ ప్రాతినిధ్యమిచ్చి — హరిజనులకు అన్యాయం జరగకుండా కొత్త ఆక్టుద్వారా చేయాలని ప్రార్థిస్తున్నాను. విశాఖపట్టణం, బెజవాడ వంటి పెద్ద పట్టణాలలోనే మునిసిపాలిటీలలో వైద్య సౌకర్యాలు కలుగుతున్నాయి కాని పార్వతీపురంవంటి చిన్న చిన్న మునిసిపాలిటీలలో అంతగా లేవు తరగతితో నిమిత్తం లేకుండా ప్రతిమునిసిపాలిటీలోను పేద వారందరికీ వైద్య సౌకర్యాలు కలుగచేయాలని ప్రార్థిస్తున్నాను. మునిసిపల్ ఆదాయం పొందడంలో అక్కడ సామాన్యజనానికి. పెద్ద వ్యాపారస్థులకు ఒకేవిధంగా పన్నులు వేస్తున్నారు. ధనికులకు, పెద్దవ్యాపారస్తులకు — ఒక క్లాసుగా పెట్టి — పన్నులు వేయాలి సామాన్యకుటుంబీకులు నివశించడానికి యిల్లు వేసుకుంటే దానికికూడ పెద్దవారితో సమానంగా పన్నులు వేస్తున్నారు. ఇది చాలా అన్యాయంగా వుంది. సామాన్యజనులకు తక్కువ పన్నులు వుండేటట్లు ఏర్పాటు చేయాలని ప్రార్థిస్తున్నాను.

మునిసిపల్ ఏరియాలలో వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ప్రస్తుతం ఇళ్ల పన్ను లక్షలకు లక్షలు పోగుచేసిన కమీషనర్లు, మునిసిపల్ ఉద్యోగస్థులు, చైర్మనులుకూడ వున్నారు. ధరలు విపరీతంగా పెరగకుండా, హోల్ సేల్ డీలర్లు బ్లాక్ మార్కెటింగ్ చేయకుండా అదుపులో పెట్టడానికి కమిషనర్లుకు పూర్తిగా అధికారా

లివ్వాలి. ప్రభుత్వం నిర్ణయించిన రేట్లు పేదవారికి అందేటట్లు చేయడానికి మునిసిపల్ కమిషనర్లుకు తగిన అధికారం యీ ఆక్టుద్వారా యివ్వాలని ప్రార్థిస్తున్నాను. మునిసిపల్ ఏరియాలలోనే ప్రతిసంవత్సరం ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. గ్రామాలలో పండించిన రైతు దగ్గరనుంచి చౌకగానేపోతున్నాయి. 60, 70 రూపాయలు మామూలు రేటు అయితే మునిసిపల్ ఏరియాలో బ్లాకు మార్కెటులో పదిహేను రూపాయలు ఎక్కువకు అమ్ముతున్నారు. అలాటి పరిస్థితులలో మంత్రిగారు మునిసిపల్ ఏరియాలలో బ్లాకుమార్కెటు జరుగ కుండా చూడాలని ప్రార్థిస్తున్నాను. ధరల పెరుగుదల వల్ల చాల అన్యాయాలు జరుగుతున్నాయి. ఈ సంవత్సరం పరిస్థితి చాల అధ్వాన్నంగా వుంది. హైదరాబాదు పట్టణంలో నాలుగు మాసాలక్రితం అణాకు వచ్చే చింతపండు ఇప్పుడు మూడు అణాలు పెట్టితేకాని రావడంలేదు. 20 రూపాయల కూరగాయలు ఒక మనిషి చేతి సంచిలో తేగలడు దీనినిబట్టి ధరలు విపరీతంగా పెరిగిపోయినట్లు తెలుస్తోంది. కాబట్టి మునిసిపల్ మంత్రిగారు యీ ఆక్టుద్వారా మునిసిపల్ కమిషనరుకు తగిన అధికారాలిచ్చిబ్లాకు మార్కెటు లేకుండా చేయించాలని ప్రార్థిస్తున్నాను. అట్లా అయితే ప్రజాస్వామ్యంలో బ్రహ్మానందరెడ్డిగారి నాయకత్వాన ప్రజానీకానికి మేలు చేసినవారవుతారు కాబట్టి ధరలు తగ్గించడానికి తగినమార్గం వెంటనే కలిగించాలని ఆశిస్తు, ఇంతటితో సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :— అధ్యక్షా, మంత్రిగారికి మొట్టమొదట అభినందనలు తెలియజేద్దామనుకుంటున్నాను. ఈ బిల్లు బాగుందని కాదు. ఆయన చాల ఓపికగా సెలక్టు కమిటీలో కూర్చున్నప్పుడు సావధానంగా చెప్పేదంతా విన్నారు. ఒప్పుకోనివి ఒప్పుకోడం మానేశారు. దానివిషయం కాదు, చిల్లర మార్పులు అన్నీ ఒప్పుకున్నారు, పెద్దవాటి విషయంలో వారు పట్టినపట్టే పట్టుతున్నారు. సెలక్టు కమిటీలో చురుకుగా, సంతోషంగా వ్యవహారం జరిపినందుకు వారికి అభినందనలు తెలుపుతున్నాను.

(*Sri B. Sriramamurthy in the Chair*)

దేశంలో డెమోక్రసీని అభివృద్ధి చేయడానికి యిది ఏర్పాటయినదని 1882 వ సంవత్సరంలో గవర్నమెంటు రిజల్యూషను వ్రాసుకున్నారు. స్థానికంగా నాయకులను తయారు చేయడానికి, తరువాత వారు మంత్రులై దేశాన్ని పరిపాలించడానికి ఉద్దేశం. లోకల్‌గా ఇది ట్రెయినింగ్ గ్రౌండు. 1930వ సంవత్సరంలో దయార్కిపోయింది. అంతకుపూర్వం అఫీషియల్సుకు పవర్ హెచ్చుగా వుండేది 20 వ సంవత్సరంలో అఫిషియల్ ఎలిమెంటు తగ్గించారు. 30లో నానఫీషియల్సు హెచ్చుగా పవర్ వినియోగిస్తున్నారనే వుద్దేశంతో అప్పుడు జస్టిస్ పార్టీ వుండేది. కాంగ్రెసు వారువచ్చి

బ్రిటిషు గవర్నమెంటుతో దెబ్బలాడుతున్న రోజులవి. అప్పుడు మునిసిపాలిటీలు చాలవరకు కాంగ్రెసు చేతుల్లోకి వచ్చేశాయి. చైర్మను కౌన్సిలు పవర్సుకు లంకెవేసి అడ్డితే తప్పు యిబ్బంది వస్తుందని కమిషనర్సు అనేవారిని నూతనంగా సృష్టించారు. ఆ కమిషనర్సుమీద కాంగ్రెసువారు ఎంత గట్టిగా మాట్లాడినా వారిపైన మోజుకలిగి యీనాటివరకు వారిని వుంచారు. పదిమందికూడ మోజు వుంది అంటున్నారు కదా అని ఇప్పుడు కమిషనరు అనే పేరు మార్చి సెక్రటరీ అని నూతనమైన పేరు యిచ్చారు. ఈ బిల్లులో సెక్రటరీకి పవర్స్ తగ్గించారు. చైర్మనుకు కంట్రోలు యిచ్చారు. అంత వరకుకూడా ఒక అడుగు ముందుకు వెళ్లామన్నమాట. కాని మిగిలిన వాటి అన్నింటి లోను నూతన మైన వికృతి తీసుకు వచ్చారు. 1930 వ సంవత్సరంలో ,డయార్కి వుంటే ఇప్పుడు ట్రియార్కీ. అయిపోయింది. ఛేర్మన్, కవున్సిలు అనేవి ఇది వరకే ఉన్నాయి అనుకొండి, ఆంధ్ర యూనివర్సిటీలోని సీటుకు ఎంత power ఉన్నదో ఇటు పైన కవున్సిలుకు కూడా మునిసిపాలిటీలలో అంతే power ఉంటుంది. అంటే ఏమి లేదన్నమాట. ఇపుడు Executive Committee అనేది ఒకటి వచ్చింది. అధికారం అంతా Executive Committee కి వెడుతుంది. తరువాత సెక్రటరీకి వెడుతుంది. చేర్మన్‌కు ఉద్యోగుల మీద over all control అనేమాట అన్నారు. మిగిలిన పనులు చేయడానికి ట్రియార్కీలో. ఆయనకు అవకాశం ఇవ్వలేదు. అది ఒక్కటే ఆశాభంగం కలిగించింది. మనకు స్వరాజ్యం వచ్చి ఇన్ని సంవత్సరాలైన తరువాత మునిసిపల్ కవున్సిల్సు మీద నమ్మకం ఉంచలేక పోయామే అని ఒకవిచారం? మునిసిపల్ కవున్సిళ్లలో వుండి అందులో కొన్నాళ్లు పనిచేసి మంత్రులైన తరువాత మనం ఇక్కడకు లెజిస్లేటర్సుగా వచ్చినతరువాత మునిసిపాలిటీలమీద నమ్మకంలేక అక్కడ వున్నవారికి గవర్నమెంటు కొంతవరకు సలహా ఇవ్వవలసిందే? కంట్రోలు లో ఉంచవలసిందే? లేకపోతే అదుపు తప్పి వెళ్లి పోతారనే ఉద్దేశంలో ఉంది ఈ బిల్లు పూర్వకాలంలో ఇటువంటి అభిప్రాయాలతో వ్రాసిన సెక్షన్లు ఇవన్నీ. పూర్వకాలం లో కవున్సిల్సును సూపర్‌సీడ్ చేయడానికి అధికారం ఉంచుకొన్నారు. ఇప్పుడూ ఉంచుకున్నారు. ఏపరిస్థితులలో తీసివేస్తారనే discretion కు ఏమైనా limitation రావాలంటే అతివిస్తృతంగా వ్రాసారు. వారికి చేతకాకపోతే ఎట్లాగా అని. ఆ power అట్లాగే ఉంచుకున్నారు. ఛేర్మెన్‌ను తీసివేయవచ్చును వైస్‌ఛేర్మెన్‌ను తీసివేయవచ్చును. క్రొత్తగా త్రిశిరస్సుగా సృష్టించిన Executive Committee ని కూడా తీసివేయ వచ్చును. వోటీ కవున్సిలుకు ఏమైనా అధికారం ఇచ్చామా అంటే దానినికూడా తీసివేయ వచ్చును. మునిసిపల్ కవున్సిలు ఏదైనా తీర్మానం చేస్తే దానిని suspend చేయ వచ్చును. మెంబరునుకూడా తీసివేయవచ్చును అనే ఒక్క అధికారం తీసుకోలేదు. అది ఒక్కటి కలిపితే ఆ chapter కు ఒక పరిపూర్ణత వస్తుందని సలహా ఇస్తున్నాను. అందుచేత తప్పకుండా కలపండి. కవున్సిలును వైస్ ఛేర్మెన్‌ను ఛేర్మెన్‌ను Execu-

tive Committee ని తీసివేసిన వారికి మెంబరును తీసివేయలేక పోవడం logical గా వారి power కు కొంచెం లోటుగా ఉంది. 15వ రోజు రాత్రి చంద్రబింబం మాదిరిగా కాక ఏ 13వరాత్రి, 12వరాత్రి మోస్తరుగానో ఉంది. కాబట్టి power ను తీసుకోవలసిందిగా మనవిచేస్తున్నాను అప్పుడు ఈ power వికృతి అర్థం అవుతుంది కాని ఇప్పుడు బాగా అర్థంకావడం లేదు. ఈడెమాక్రసీ రోజులలో గవర్నమెంటు కవున్సిల్సును సూపర్‌సీడ్ చేసే అవకాశం ఉండ కూడదని మనవిచేస్తున్నాము. వారు కూడా elect అయివచ్చిన వారు. ఈరోజులలో చాలా వ్యయంతోను ప్రయాసలతోను కవున్సిలర్లు అవుతున్నారు. ఛేర్మన్‌గా అవుతున్నారు. అలాంటపుడు ప్రభుత్వం ఇక్కడ ఏవో complaints వచ్చాయని– complaints– ఎప్పుడూ వస్తూనే ఉంటాయి అకారణంతో ఈ అధికారాలన్నీ తీసుకోవడం చాలా తప్పు అని నామనవి. కవున్సిలు నిజంగా పనిచేయకపోతే ఆవ్యవహారం వారికే వదలిపెట్టాలి. కవున్సిలులోని ఏ ఆరుగురో ఏడుగురో పదిమందో కలసి కవున్సిలు వ్యవహారాలు బాగానడిపించుకోవడం లేదు. కాబట్టి దర్యాప్తు చేయవలసిందని వారికి తీసివేసే అధికారం judicial authority కి ఇస్తేమంచిది కాని ప్రభుత్వం తీసుకోవడం మంచిది కాదు. అదేవిధంగా వైస్ ఛేర్మన్‌ను ఛేర్మన్‌ను Executive Committee ని తీసివేసే అధికారాలుకూడ బాగాలేవని మనవి చేస్తున్నాను. పాతదే అనుకోండి. ఈయాక్టు తెచ్చి ఉపకారం చేద్దామనే మంత్రిగారి ఉద్దేశానికి ఇది లోటు అని అంటున్నాను. డెమాక్రసీని ప్రగతిలోనికి తెచ్చే శాసనమనే మన అభిప్రాయానికి ఇది వ్యతిరేకంగా ఉంది కాబట్టి దీనిని తీసివేస్తే మనకు ఏవిధంగాను ఆటంకంలేదు ప్రభుత్వానికి ఈ అధికారం లేకపోయినట్లయితే మునిసిపాలిటీలు హద్దుతప్పి పాడైపోతాయో అనే భయం ప్రభుత్వం ఉంచుకోవడం మంచిదికాదు, ప్రభుత్వానికి వ్యతిరేకంగాఉండి హద్దుతప్పిపోతారనే భయం పూర్వ కాలంలో ఉండేది. ఆల్డర్‌మన్ అనేది ఒక క్రొత్త feature. ఆల్డర్‌మన్‌ను గురించి మొదట క్లాజులో గొప్ప వాళ్లో తీసుకోవచ్చును అన్నారు. రెండవక్లాజులో కొంచెం తగ్గించారు. మూడవక్లాజులో any man with administrative experience అన్నారు. అంటే bathos క్రింద వచ్చేసింది. మొదటి మంచి వాళ్లను వేసుకోవడానికి పెట్టి చివరకు ఇష్టంవచ్చినవారిని వేసుకోవచ్చు నన్నారు. ఎవరికైనా కొంతమందికి ఉపకారం చేయాలని తోస్తే ఈ ఆల్డర్ మెన్ వేయడం అనేది పనికి వస్తుంది తప్ప ఏమీకాదు. లెజిస్లేటర్సు ఇందులో ఉండాలని అన్నారు. సమితులలో ఉన్నారు కదా. జిల్లా పరిషత్తులలో ఉన్నారు కదా అన్నారు. అందుచేత మునిసిపాలిటీలలో ఉండాలని అన్నారు, జిల్లాపరిషత్తులలో ఎందుకు వారుఅన్నప్పుడు మునిసిపాలిటీలలో వేస్తున్నాము కదా అన్నారు. సమితులలో వేస్తున్నాము కదా అన్నారు. సమితులలో ఎందుకు అంటే మునిసిపాలిటీలలో వేస్తున్నాము కదా అన్నారు. జిల్లాపరిషత్తులలో ఉంటారు కదా అన్నారు. ఒకదానికి ఒకటి మనకు ప్రత్యేకమైన పని ఇచ్చారు.

రాజ్యాంగం బట్టి లెజిస్లేషన్‌పై దృష్టికేంద్రీకరించి వ్యవహారం చేసుకున్నట్లయితే లెజిస్లేటర్ల గౌరవం పెరుగుతుంది, ఒకపనిలోనికి వచ్చినందుకు ఆపని నిర్వహించు కోవడానికి వీలవుతుంది. అనేకసార్లు ప్రతివాదాలు జిల్లాపరిషత్తులలోను సమితులలోను వస్తుంటాయి. అక్కడ మెంబరుగా లేకపోతే, నియోజక వర్గానికి దూరం అయిపోతాడు అన్నారు, ఎందుకుదూరం అవుతారో నాకు తెలియదు. తాను మంచివాడయితే, తన హృదయం మంచిదైతే, మెంబరు నియోజకవర్గం నుంచి ఎప్పుడు దూరం కాడు. సమితులలో చిన్నచిన్న local వ్యవహారాలలో కల్పించుకోవడం వల్ల లేనిపోని తగాదాలు వస్తూంటాయి. హైదరాబాదు తగాదాలను సమితులలోనికి తీసుకుపోవడం తప్ప మరొకటి కాదు. అట్లాగే హైదరాబాదు తగాదాలను మునిసిపాలిటీలలోనికి తీసుకు పోవడం తప్ప హెచ్చు అయిన ఉపయోగం లేదు. మనం లెజిస్లేటర్లమని ఒక గౌరవం ఇచ్చారు, మనం లెజిస్లేటర్లు అక్కడకు వెళ్ళి కూర్చుని మాకువోటు లేకపోయినా, మాట లేకపోయినా, రావద్దు. గుమ్మంవద్ద కూర్చోండి, అని వారు చెబుతున్నారు. అక్కడే కూర్చుంటామని అందుకు statute మనకు power ఇవ్వాలని లెజిస్లేటర్లు కోరడం మంచిదికాదు, మంత్రిగారు లెజిస్లేటర్లు గౌరవంహెచ్చు చేయాలంటే ఇందులో అసలు లేకుండా చేస్తేనే బాగుంటుంది, ఉన్నట్లయితే అనేకఅమెండుమెంట్సు వస్తాయి-ఉంటే ఎక్కడ ఉండడం, నియోజనవర్గము ఏమిటి, ఇలా అనేక ప్రశ్నలు తరువాత వస్తాయి. అసలు వారిని ఉంచక పోవడమే మంచిది, Allowances విషయం క్రొత్త feature. ప్రతిచోట allowances పెట్టుకుంటున్నాము, ఇక్కడకూడా వచ్చాయి మొదట్లో ప్రతిమునిసిపాలిటీవారు కంపల్సరీగా ఇంతఇవ్వాలని వ్రాసారు, సెలక్టుకమిటీలో చేసిన మార్పు అది కొంచెంహెచ్చు చేసి, ఎంతతీసుకుంటారో మీ మీదనే వదలిపెడతామని అన్నారు. కొంతమందికి అదికూడా గవర్నమెంటు నిశ్చయిస్తే బాగుంటుంది అనుకున్నారు. ఎందుకు మాకు ఈబాధ అని, మేము హెచ్చుచేసుకుంటే వోటర్లు దెబ్బలాడుతారని. పూర్వం దానికంటె ఇది కొంచెం మేలు అని, అసలు allowances అనేవి లేకపోతేనే చాలా మంచిదని నాఅభిప్రాయం లెజిస్లేటర్లు పుచ్చుకుంటున్నారు కదా అంటారు. వారికికూడా తీసివేయవలసిందనే నాఅభిప్రాయం. నామాట ఒప్పుకుంటే రేపే మా అందరికి allownces salaries. తీసివేసి మేము వచ్చినప్పుడు మాకు కావలసిన సౌకర్యాలు కలుగజేస్తే —— ఉండడానికి పోవడానికి, పుస్తకాలు, ప్రాజెక్టుల చూడడానికి వెడితే కావలసిన ఏర్పాట్లు చేస్తే చాలును, మాచేతులలో డబ్బు ఎందుకు పెట్టాలి? జైలులో డబ్బులేకపోయినా హాయిగా కులాసాగా గడిచేది. మాకు సౌఖ్యాలు కావాలి కాని డబ్బు అక్కరలేదు. అదివేరు అనుకోండి. మనలను చూచుకొని వారు అడుగుతున్నారు, కంపెనీలలో ఇస్తున్నారుకదా. మరొకచోట ఇస్తున్నారుకదా, అంటున్నారు దాని తరువాత ఇవ్వాళ అవుతోంది 75 వరకే వచ్చింది. 75 నుంచి 175 అవుతుంది, 200 అవుతుంది. రానురాను హెచ్చు అయిపోతుంది, కొన్ని కొన్ని చిన్న చిన్న

మునిసిపాలిటీలలో అలవెన్సు 25 రూపాయలే అయినప్పటికీ దానికి Proportoinate రాబడి చూస్తే చాలా హెచ్చు అవుతుంది. Proportion మాట అలా ఉండగా డెమోక్రసీలో ఎందుకు ఎప్పుడు అలవెన్సులు అని ఆరంభించామో, ఏమిటి సక్రమంగా ఆలోచించామో వచ్చేస్తున్నాయి. తగ్గించడానికి మనోధైర్యం లేకపోయింది కదా అని విచారిస్తున్నాను. Supersession విషయమై మనవి చేశాను కదా. Supersession గవర్నమెంటు తీసుకోవడం చాలా పొరపాటు అయినది. ఇదివరకు మంత్రులు ఒకప్పుడు అన్నను అన్నా కాను అన్నా supersession అనేటటువంటిది మెరిట్సు మీద జరిగినటువంటిది. 1930 వ సంవత్సరం నుంచి 1964 సంవత్సరం వరకు ఒకటికూడా లేదు ఎందుచేతనంటే ప్రతీదీ Political reasons కే Supersession అవుతోంది. కాదని ఎవరూ చెప్పలేరు History of Supersession చూస్తే Stock files of superseded Municipalities నా ముందు పెట్టినట్లయితే రుజువు చేస్తాను. Municipalities యొక్క Supersession political reasons వల్ల అవుతుంది గాని మెరిట్సు మీద ఎన్నడూ అవడం Impossible in the nature of things. డెమోక్రసీలో మనల్ని, అసెంబ్లీని ఎవరూ supersede చేయడం లేదు కదా? మునిసిపాలిటీలను మనం ఎందుకు supersede చేయాలి. వోటర్సు ఏవిధముగా Supersede చేస్తారో? ఆవిధముగా వోటర్సుకి ఎవరు యివ్వాలి? గాని మనం వారిని గవర్నమెంటు సూపర్ సీడు చేయడం అనేది ఏది న్యాయమైనది కాదని మరొకమారు మనవి చేస్తున్నాను. ఇప్పుడే సర్వేశ్వరరావు గారు చెప్పారు. ప్రెసిడెంటుతోటి యుద్ధం సమయంలో తీసుకున్న అధికారం గవర్నమెంటులో in consultation with the council అన్నారు కాని గవర్నమెంటు నిర్ణయించి యింత Tax వేసుకోవాలని గవర్నమెంటు Taxation తీసుకుంటున్నారు Delegate చేసినప్పుడు taxation powers అన్నీకూడా ఏవో Taxes నిర్ణయించారో, ఆ Taxes వారే వేసుకోవాలి. Extra-power ఈ Taxes వేసుకోవాలని గవర్నమెంటు తిరిగి దానిమీద వేయడం అనేది న్యాయం కాదు. ఉండవలసిన పెత్తనముకూడా కాదు. అయిదు సంవత్సరాల సంగతి యిప్పుడు ఒప్పుకునేలాగ కనిపించదు. మరొకమారు చెబుతున్నాను. అది too long period చాలా abuses అయిదు సంవత్సరాలు కొనసాగి సభలు వచ్చిన దగ్గర నుంచి చూస్తున్నాం. వీలయినంత వరకు ఎప్పుడైనా ఎలక్షన్సు తొందర తొందరగా అయినట్లయితే బాగా ఉంటుంది. క్రొత్తనీరు ప్రతి సంవత్సరం పేటలోకి ఎలా అయితే వస్తుందో. ప్రతిసంవత్సరం కాకపోతే రెండు సంవత్సరాలకు ఒకమారు అయినా ఎలక్షను పెట్టి క్రొత్తమెంబర్సును తీసుకువస్తున్నట్లయితే మునిసిపాలిటీ అనేటటువంటి ప్రవాహం పవిత్రంగా పరిశుభ్రంగా ఉంటుంది. అయిదు సంవత్సరాలు

Stagnate అయిన తరువాత clean చేసుకుంటాం. అయిదు సంవత్సరాలకు ఒక మారు అంటే అది ఏమీబాగులేదు. అయితే ఒక ఏర్పాటులోకి వచ్చారు కాని చెప్పడం అనేది నా విధాయకం. కాబట్టి మనవి చేస్తున్నాను. Disqualifications or legal practitioners మీద ఒక disqualification ఉన్నది సాధారణంగా మనకు Legal practitioners మీద Law counts మీద కొంతవరకు శీత కన్ను ఉన్నట్టుగా కనిపిస్తున్నది. రెండు సంవత్సరాల చర్యను బట్టిచూస్తే, ఎవరైనా మ్యునిసిపాలిటీ మీద దావాచేస్తే లేక మ్యునిసిపాలిటీ వారు చేసిన దావాలో వ్యతిరేకంగా పనిచేస్తే, మెంబరుగా ఉండకూడదని Disqualification వేశారు. బిల్లు వచ్చి నప్పుడు ఒక కారణం చెప్పారు. దావాలో Confidential documents ఉంటాయేమో తెలిసిపోయినట్లయితే, మునిసిపాలిటీకి భంగం వస్తుందేమో నన్నారు. సెలెక్టు కమిటీలో చిన్నమార్పుచేశాము. ఏ documents confidential, ఏది Confidential కాదు తెలియనందువల్ల భయంఉండేది. ఇప్పుడు ఒక పవరు తీసు కున్నారు. ఫలానా రకమైన డాక్యుమెంటులు కాగితాల్లో ఇవి Confidential అని ఆ Confidential documents legal practitioners చేతిలోకి ఏ కవున్సిలరు చేతిలోకి, ఎప్పుడు, రావు. ఆ కారణంచేత legal practitioners మీదవేసిన ఆంక్ష తీసివేయండి. లేకపోతే ఎప్పుడైనా Important case వస్తుంది అప్పుడు మున్సిపాలిటీని వదులు కోవలసివస్తుంది. ఒక విధముగా లాయర్సును మీరు ఏమయినా మునిసిపాలిటీలో రావాలంటే ఎన్నడూ మ్యునిసిపాలిటీ మీద దావావేస్తాం అనే ఉద్దేశ్యం ఉంచుకోకూడదు అనే ఒక ఆంక్షక్రింద తయారవు తుంది అనేకమయిన తగాదాలు వస్తూంటాయి. మ్యునిసిపాలిటీకి ప్రజలకు కంట్రాక్టరుకు మ్యునిసిపాలిటీకి వచ్చినప్పుడు కంట్రాక్టరు తరఫుని దావావేయవలసి వస్తుంది. అందుచేత ఇప్పుడూ మ్యునిసిపాలిటీలోకి రాకుండా పోవాలి అనడం బాగులేదు. Confidential documents ప్రభుత్వం నిర్ణయిస్తారు. Legal practitioners చేతులలోకి Confidential documents వెళతాయనే హేతువు కూడా యిప్పుడు పోయింది. దానితరువాత taxation విషయమై చాలామటుకు చర్చ జరిగింది. లా కమీషను Capital value మీద tax వేయకూడదని చెప్పారు సెలెక్టుకమిటీలో ఒక తీర్మానానికి రాలేకపోయారు. నామటుకు నేను యిప్పుడుకూడా Capital value మీద taxation అనేటటువంటిది unconstitutional అవుతుందనుకుంటున్నాను Capital value లో merits పైనకూడ Capital value చాలా లేనిపోని discriminations కి తొందరగా తోవ తీస్తుందని లాకమీషను వారు వ్రాసినటువంటి వాదనలలో, చాలా బలం ఉందని, మంత్రిగారికి మరొక మారు మనవిచేస్తున్నాను. తిరిగి చర్చచేసుకొన్నసమయంలోనైనా మార్చ

దానికి కొంతవరకు ఆలోచించవలసినదని నేను మనవి చేస్తున్నాను. ఇదివరకు కమిషనరు మీటింగులు attend కావడానికి కంపల్సరీ రూలు ఉండేదికాదు. శక్రటరీ తప్పకుండా attend కావాలనిఉంది. అంతవరకు మంచిదే అయితే శక్రటరీ తోపాటు ఇద్దరు ముగ్గురు ఉద్యోగస్తులు ఉన్నారు. హెల్తు ఆఫీసరు, వుమన్ హెల్త్ ఆఫీసరు, ఇంజనీరు, వారులేనిదే కార్యక్రమం జరగడం మ్యునిసిపాలిటీలో చాలాకష్టం అవుతుంది. వారుకూడ కంపల్సరీగా మీటింగు అయేసమయంలో అక్కడ ఉండాలని అక్టులో ఉండకపోతే ఒక మారు రూల్సులో ఉంటుంది ఒకమారు ఉండదు. అందుచేత అక్టులో Provide చేయాలి. ఆఫీసర్సు కూడా ఉండకపోతే కార్యక్రమం చేసుకోవటం చాలా కష్టంఅవుతుంది. మునిసిపాలిటీలు అన్నిటికీ finances చాలా యిబ్బందికరమైన స్థితిలో ఉన్నవి. ఎక్కడికి వెళ్ళినప్పటికీ వారు మొట్టమొదట మునిసిపల్ అడ్మినిస్ట్రేషను పోర్టుఫోలియో వచ్చేసరికి నాలుగు ఊర్లువెళ్ళి ఈమునిసిపాలిటీ అంత దర్టీ మునిసిపాలిటీ మరొకటి లేదని ఒక నిర్వచనం చేస్తూఉంటారు, ఎక్కడికి వెళ్ళితే దానికేచేయవచ్చును, అది. కాని మంత్రి అయిన తరువాత చేస్తారు. చైర్మనుగా ఉన్నప్పుడు ఆ పనిచేయరు, మెంబరుగా ఉన్నప్పుడు అలాంటి నిర్వచనం చేయరు. మెంబరుగా ఉన్నప్పుడు, చైర్మనుగా ఉన్నప్పుడు తెలుసును. మునిసిపాలిటీకి resources తక్కువని దాని మీద demands చాలా హెచ్చుగా ఉంటున్నాయి. పట్టణాలలో అన్ని Industrialization, urbanization ఈరెండు trends హెచ్చుఅవుతున్నాయి. గాంధీగారు back to the village అని చెప్పినప్పటికీ. గాంధీగారి స్మరణ పేరుతో ఉన్న back to the village అని Constitution లో ఎక్కడ కూడా వ్రాయలేదు. ఇప్పుడున్న ఆర్థికవ్యవస్థ ఏదీ back to village కాదు. go to the town, ఢిల్లీచలో అన్నమాదిరిగా పట్టణం చలో, నగరం చలో అని అంతా పట్టణానికి రావాలని రద్దీహెచ్చు అయిపోతున్నది. Housing problem హెచ్చవుతున్నది. శానిటేషను ప్రాబ్లెం హెచ్చవుతున్నది. Conservancy problem హెచ్చవుతుంది. పూర్వంగా ఉన్నటువంటివారు దూరదూరంగా ప్రాంతాలలో ఉన్నచోటే ఒక ఇల్లు బద్దలు కొట్టి ఇంటిమీద ఇల్లు, ఇంటిమీద ఇళ్ళు హెచ్చు కడుతుంటారు. Conservency problem, drainage problems బ్రహ్మాండంగా హెచ్చు అయిపోతున్నాయి, విశాఖపట్టణం చాలముఖ్యమైన పట్నం. అందమైన పట్నం. 30 సంవత్సరాల క్రిందట Wordsworth, Coleridge వెళ్ళితే భావకవిత్వం వ్రాయడం మొదలు పెడతారు. 30 సంవత్సరాల తరువాత కోరినతరువాతనే అనుకొంది. Institutions ఎన్నో పెరిగాయి. యూనివర్సిటీ వచ్చింది, హాస్పిటలు Caltex, harbour వచ్చినాయి. Shipyard వంటి బ్రహ్మాండమైన Institutions వచ్చినవి. ఇవన్నీ వచ్చినప్పటికీ మునిసిపాలిటీ సైజు ఆ మోస్తరుగానే ఉండి పోతున్నది. Resources అదే మోస్తరుగానే

వస్తున్నవి. పెద్ద పెద్ద Institutions అన్నిటికీ చాలా పలుకుబడి ఉంటుంది. వారంతా tax యివ్వడానికి యిష్టం ఉండదు. ఢిల్లీలోనో, హైదరాబాదులోనో వచ్చి తప్పించుకుంటారు. మునిసిపాలిటీ Extend కా కూడదని చాలారోజులు తప్పించుకొని వచ్చారు. కొంతవరకు Extend చేద్దామని 1943 సంవత్సరంలో ఎవరో నావంటి వాడు చైర్మను ప్రొపోజలు పెడితే, రానురాను 1961 సంవత్సరానికి Extend చేశారు. పలుకుబడి ఎట్లా ఉంటుందో చూడండి. Industrialists కి పలుకుబడి హెచ్చు ఉంటుంది. agriculturists కంటే Agricuturist population ఉన్న side extend చేశారు. మునిసిపాలిటీ Liability హెచ్చయినది. వాటి income తక్కువ. రోడ్లు వేసుకోవాలి, కాలువలు కట్టుకోవాలి. Income వచ్చే side Industrial side ను exclude చేశారు యిప్పుడుకూడా. అక్కడినుంచి రద్దీ గుమాస్తాలు. Staff ఉన్నటువంటి Labour లో 50% Labour vehicles వాటియొక్క రద్దీ పట్టణంలో హెచ్చుఅవుతుంది. కాని వారికి కష్టంగా ఉంది. ఈ Difficulties అన్నీ ఉండడం వల్ల దీనికి మునిసిపాలిటీ స్పెషలు గ్రాంట్సు అనే టటువంటివి ఏవయినా ఉండాలి తప్ప. లేకపోతే రాష్ట్రం అంతాకూడా మునిసిపాలిటీలు ఎంత ముందుకు వెళ్ళినట్లయితే రాష్ట్రం అంత ముందుకు వెళ్లుతుందని మనవి చేస్తున్నాను ఒక్క Capital city లో ఎన్ని ఏర్పాట్లు చేసుకొన్నప్పటికి, మనకు వున్నపట్టణాలు, పరిశుభ్రముగా, సక్రమముగా పెరిగినప్పుడే మన రాష్ట్రము అభివృద్ధి అయినదని చెప్పగలము. దానికోసము ప్రత్యేకమైన, నూతనమైన దృష్టి మునిసిపాలిటీలపై ఈ ప్రభుత్వము తీసుకొని రావాలి సెంట్రలు గవర్నమెంటు తీసుకొని రావాలి. అనేకమైన institutions urban areas లో పెట్టవలచుకొన్నాము. పెడుతున్నాము. ఇటు పైన మన civilisation Industrial civilisation అవుతుంది. అకారణముచేత ప్రతి మునిసిపాలిటీకి స్పెషల్ గ్రాంట్సు ఇవ్వాలి. ఇదివరకు ఇచ్చే గ్రాంట్సు సమముగా ఇవ్వడం లేదని మనవిచేస్తున్నాను. 1930 సంవత్సరములో toll tax abolish చేశారు. మనప్రాంతములో చేసినదానికి compensation ఇస్తామని అన్నారు. 1930లో ఏ రాబడివుందో దాని ఆధారముగా Compensation ను settle చేసి, ఇప్పటివరకు అదే ఇస్తున్నారు. విజయనగరం, విశాఖపట్టణము, రాజమండ్రి మొదలైన పట్టణాలకు, ఇప్పుడు ఎంత toll tax ద్వారా వస్తుందో లెఖ్క వేసుకొని, దాని ఆధారముగా Compensation ఇస్తే బాగుంటుంది. 1930లో ఎంత Compensation ఇచ్చారో ఈరోజున అదే ఇస్తున్నారు. కాని ఆపట్టణాలలో vehicular traffic హెచ్చు అయిపోతున్నది. compensations కి సంబంధించి కొత్త దృక్పథము రావాలి. విద్యకు సంబంధించి అంతే Compulsory elimentary education తీసుకొన్న తరువాత దానికి కూడ కొంత compensation ఇచ్చారు. దానికి కూడ 1930లో ఎంత ఇచ్చారో, దానిని బట్టి

ఇప్పుడు calculate చేస్తున్నారు. కొత్తగా calculate చేసి ఇప్పటిప్పటికి మరొక 10% add చేయగలరు. గాని అంతకంటె ఎక్కువ add చేయలేము. Ipso facto district head quarters మునిసిపాలిటీలు అయిన కారణము చేతనే స్పెషల్ గ్రాంటు కావాలి. అంతేగాని మునిసిపాలటీలు పొదుపు చేసుకోవాలి. వాటికి ఇంకా పన్నులు వేసుకోవాలని అంటే సాధ్యము లేదు. విశాఖపట్టణము, బెజవాడ మునిసిపాలిటీలలో నూటికి 27%, 28% tax వుంది అంత high taxation వుందని చాల మందికి తెలియక పోవచ్చు. ఇది విశాఖపటణము మునిసిపాలిటీలో దాదాపు 20సంవత్సరాలకు పైగా వుంది. అలాగే బెజవాడ మునిసిపాటీలలో హెచ్చు అయిన Taxation వుంది. Taxes హెచ్చు అవుతున్నకొద్దీ residential house యొక్క Capital value తగ్గిపోతున్నది. ఈ taxation వల్ల పూర్వము మోస్తరుగా ఇప్పుడు house ను మరమ్మత్తుచేసుకోలేక పోతున్నారు. 1942 నుంచి అద్దెలుకూడ మహా పెరిగినట్లయితే 5సంవత్సరాలకొకసారి 12½% చొప్పున పెరుగుతున్నది. ఒకమనిషి ఇచ్చే అద్దెవల్ల ఇంటికి సున్నము కొట్టించడానికి కూడచాలదు. Capital value తగ్గిపోతున్నది. పేకేజిపెట్టెల మాదిరి కట్టిన షాపులు పెరుగుతున్నవి. అది ఎలా వున్నప్పటికి వారు అద్దెకోసము వస్తారు ఆషాపు ఎంత కాలమునడిస్తే అంత కాలము నడుస్తుంది. Residential house యొక్క Capital value తగ్గిపోతున్నది కనుక taxation ను ఇంత కన్న హెచ్చు చేయలేరు. Conservancy staff కి అయిపోతోంది 60% of the municipal taxation. ఎందుచేత అంటే ఏమునిసిపాలిటీలో అయినా taxes ఇచ్చేవారి కన్న ఇవ్వనివారు propition ఎక్కువగా వుంటుంది. నాకు foreign countries విషయము తెలియదు. హైదరాబాదు పట్టణము తీసుకొన్నప్పటికి property tax ఇచ్చే వారికన్న ఇవ్వనివారు రెండింతలు వుంటారు. కాని అవసరాలు అందరికి ఒకలాగే వుంటాయి. public amenitiesకి సరిపోవడము లేదు. పట్టణాలకు underground drainage కావాలి. Taxes హెచ్చుచేసుకోవాలని చెప్పడం పైకి బాగానేవుంటుంది. కానిtaxesఇంతికన్న హెచ్చుచేసుకొనడము కష్టము. అన్ని రాష్ట్రాల local adminstration ministers కలుసుకొని రాష్ట్రాల resources నుంచి కొంత ఇచ్చే ఏర్పాటుచేసుకోవాలి. కొంత కేంద్రము కూడ ఇచ్చేపద్ధతిగా కేంద్రము పైన వత్తిడి తీసుకొని రాకపోతే పట్టణాలన్నీ అధ్వాన్నదశలో వుంటాయి. పట్టణాలన్నీ బాగావుండాలంటే అసాధ్యమై పోతుంది. Industiries, population pressure హెచ్చు అయిపోతున్నది. ఇండియా మొత్తము పైన ఏర్పాటు జరిగే వరకు మనరాష్ట్ర మొత్తములో మంచి అయినా ఆఫీసర్లకు city allowance ఇస్తారో అలాగ మునిసిపాలిటీలకు గ్రాంటు ఇవ్వవలసినదని ముఖ్యమంత్రిగారు

ఇక్కడే వున్నారు—వారికి కూడ మనవిచేస్తున్నాను. డెమక్రసీలో లెజిస్లేచర్‌కు ఎటువంటి అధికారము వుందో, మన గవర్నమెంటుకు మన ఉద్యోగస్థుల పైన ఎటువంటి పవరువుందో అలాగే మునిసిపాలిటీలో మున్సిపల్ కౌన్సిల్‌కు, దానికి పెద్ద అయిన చైర్మన్ మొదలైన వారికి అక్కడున్న limited area లో వారికి ఇచ్చిన subjects లో అంత పవర్ వుండాలి అని మనవిచేస్తున్నాను. అంతేగాని ప్రతిరోజు ఏదోపార్టీవారు హైదరాబాదు వచ్చే ఏర్పాటు వుండకూడదు. కాని దీనిలో అలా వచ్చే వానికి అవకాశాలు కల్పించారు. అదిచాల పొరపాటు. అన్ని discretionary powers ప్రభుత్వం చేతులలో వుంచుకొనడమువల్ల ఎవరో ఒకరు హైదరాబాదు పరుగెత్తుకొని వస్తుంటారు. ఆపద్ధతినిమార్చి వేయాలి. వారిని పూర్తిగా నమ్మి పవర్స్ ఇవ్వండి. మనము అక్కడనుంచి వచ్చినవారమే అని మరొకమారు అందరికి జ్ఞాపకము చేస్తున్నాను. ఇక్కడ నమ్మకముగా పని చేయడానికి శక్తి వున్నట్లయితే అక్కడున్నప్పటికి అటువంటి శక్తి వుంటుంది. మనవంటివారే ఇతరులు వున్నారనుకోవాలి. మనప్రజలయందు మనకు విశ్వాసము వుండాలని మనవిచేస్తున్నాను.

(Sri B. Sriramamurthy in the Chair)

శ్రీ యమ్. గోపాలరెడ్డి :— అధ్యక్షా, జయసూర్యగారు మరణించినట్లు పత్రికలలో వచ్చింది కాని ఇక్కడ సంతాప తీర్మానాలు ప్రవేశ పెట్టలేదు. 1952లో శాసన సభకు, పార్లమెంటుకు ......

టెంపోరరీ చైర్మన్ :— ప్రస్తుతము కార్యక్రమము అవుతోంది. శ్రీ గంగిశెట్టిగారు మాట్లాడుతారు.

శ్రీ హెచ్. గంగిసెట్టి (అల్లవరం):— అధ్యక్షా, పురపాలక శాఖామంత్రిగారు ప్రవేశ పెట్టిన మునిసిపాలిటీల బిల్లును సంపూర్ణముగా బలపరుస్తూ కొన్ని అభిప్రాయాలు మనవి చేయదలచుకొన్నాను. ఇదివారు చాల అనుభవముతో తయారు చేసిన బిల్లు మునిసిపల్ చైర్మన్‌గా గొప్ప అనుభవాన్ని సంపాదించి, ఈ శాఖను నిర్వహిస్తున్న సంగతి అందరికి తెలుసు. అందుచేత ఈబిల్లులోవున్న మంచి చెడ్డలను అంతగా చెప్ప సాహసించను. కాని పట్టణ ప్రాంతాలలో కావలసిన కొన్ని సదుపాయాలను గురించి మనవిచేస్తాను. మునిసిపాలిటీలు సాధారణముగా ఆ పట్టణము యొక్క పెద్ద వీధులలోనే funds ఖర్చుపెట్టడము, ప్రజలకు కావలసిన సదుపాయాలను సమకూర్చడము జరుగుతున్నది. కాని ఆ మునిసిపాలిటీ ఏరియాలలో మూల ప్రదేశాలు కొన్ని వున్నాయి. వాటిగురించి ఎన్నిబిల్లులు తెచ్చినా కూడా వాస్తవ పరిస్థితిలో వాటిని గురించి స్వాతంత్ర్యంవచ్చి పదిహేడు సంవత్సరాలు అయినా పట్టించుకొనేవారు

లేరు. మునిసిపాలిటీలలో మురికిపేటలు వున్నాయి. అవన్నీ టౌను ఏరియాకు కొద్దిదూరంలోనే వుంటున్నాయి. అయినా వాటిని మురికిపేటలు అనే ముద్దు మాటతో పిలవటం తప్ప, వాటిని గురించి పట్టించు కోవటం లేదని చెప్పక తప్పదు. మాల, మాదిగ, పాకీ మొదలైన పేట లన్నిటిని కలిపి మురికిపేటలని అంటున్నారు. అవన్నీ పదిహేడు సంవత్సరాల నుండి ఏ మార్పు లేక అప్పటిలాగే వున్నాయి, ఆ ప్రాంతాలలో నీటి పారుదల సౌకర్యాలు లేక, వర్షాకాలంలో ఇండ్లు మునిగిపోయినా, నీరు పోయే మార్గాలు లేక, మురుగునీరు పోయే మార్గాలులేక, అనారోగ్యమునకు కారణాలు అవుతున్నాయి. పైగా ఆ ప్రాంతాలు ఎక్కువ జనాభాతో క్రిక్కిరిసి వుండటం వల్ల అనారోగ్యం ప్రబలుతూవుంటుంది. అందువల్ల మునిసిపాలిటీలలో వుండే సానిటేషన్‌కు సంబంధించిన సిబ్బంది ఆ మురికి పేటల విషయంలో ఎక్కువ శ్రద్ధ తీసుకోవటం ఎంతో అవసరం. అక్కడ మురుగునీరు పోయే వసతులు కల్పించినంత కాలం, అక్కడ కావలసిన సౌకర్యాలు చేయనంత కాలం, అని మునిసిపాలిటీ ఏరియాగా గుర్తించటానికి అవకాశం వుండదేమో. మంత్రిగారికి ఇవన్నీ అనుభవంలో తెలుసు. వారు ఈ మురికిపేటలను ఉద్ధరించటానికి అవసరమైన క్లాజును ఇందులో ప్రవేశపెడతారని ఆశిస్తున్నాను. ముఖ్యమంత్రిగారు సహకార మంత్రిగా వుండేరోజుల్లో ఫీల్డ్ లేబర్ కోపరేటివ్ సొసైటీల పరిస్థితులు గమనించి తగు విధంగా సహకార బిల్లు ప్రవేశపెట్టాలని మేము కోరాము. దానిపైవారు అమలాపురంలోని ఫీల్డ్ లేబర్ కోపరేటివ్ సొసైటికి 5సంవత్సరాలకు లీజ్‌కు ఇచ్చిన లంక భూములను, బంజరు భూములను కన్‌ఫరమ్ చేయమని జిల్లా కలెక్టరుకు చెప్పటమే కాక ఫీల్డు లేబర్ కోపరేటివ్ సొసైటీలకు సెంట్రల్ బ్యాంక్సు ఏ అబ్జెక్షన్ లేకుండా సభ్యత్వం ఇవ్వాలని, వాటికి ఇచ్చిన అప్పులు అవి తీర్చలేకపోతే, ప్రభుత్వం ఆ విషయం చూసుకొంటుందని సెంట్రల్ బ్యాంక్సుకు హామీ ఇవ్వటం జరిగింది. బీద జాతిని, విముక్త జాతులను ఉద్ధరించాలంటే దానికి ఒక నిర్దుష్టమైన, ప్రత్యేకమైన క్లాజు వుండటం చాలా అవసరం. అది వుంచేతప్ప లేకపోతే ఆ జాతులను ఉద్ధరించటానికి ఈ బిల్లు సరిపోదని అనుభవం వల్ల తెలుస్తున్నది. అమలాపురం మునిసిపాలిటీ ఏరియాలో 4,5 హరిజన పేటలు, 3 పాకీ పేటలు వున్నాయి. వాటికి ఈ పదిహేను సంవత్సరాలలో కనీసం కాలిబాటలు కూడా లేవు. పంచాయతీల సంగతి గ్రామాలలో పరిస్థితి అట్లా వుంచి కనీసం మునిసిపాలిటీ ఏరియాలలో వున్న విముక్త జాతుల వారి విషయం కూడా ఆలోచించకపోతే, వారి పరిస్థితిని బాగు పర్చటానికి పూనుకోకపోతే, అది ప్రజాస్వామ్యానికి విరుద్ధం అవుతుందేమోననిపిస్తున్నది. అందుకుగామా మురికి పేటల పునరుద్ధరణకు ప్రత్యేకంగా నిధిని పెట్టి, దానికి ఖర్చు పెట్టేది ప్రత్యేక ఎకౌంట్‌గా వుంచి వాటి అభివృద్ధికి ప్రత్యేకంగా కేటాయించి దానిని ఖర్చు పెట్టాలని మనవిచేస్తున్నాను. అమలాపురంలో నీటి ఇబ్బంది ఎక్కువగా వుంది. వాటర్ స్కీమ్సు పట్టణాంకే

తక్కువగా వున్నప్పుడు మురుగుపేటలకు కావాలని కోరటం మర్యాద కాదేమో. వాటర్ సప్లయి స్కీమును అమలు జరిపేటప్పుడు మురుగు పేటలను కూడ దృష్టిలో పెట్టుకొని ఆ ప్రాంతాలలో చేయాలని మనవిచేస్తున్నాను. హరిజనులు, పాకీవారు నివసించే ప్రాంతాలలో కనీసం కాలిబాటలు కూడ లేవు, కాని మిగిలిన ప్రాంతాలలో అమలాపురంలో కొన్ని చోట్ల సిమెంటురోడ్లు కూడ వున్నాయి. మంత్రులు అమలాపురం వచ్చినప్పుడు మంచి ప్రదేశాలనే చూసి వెడతూవుంటారు కాని మురుగుపేటల వైపు వెళ్లరు. వారు మంచి ప్రదేశాలను చూసి అంతా ప్రకాశవంతముగా, శోభాయమానంగా వుందనుకొంటారు. మునిసిపాలిటి మంత్రిగారు ఆ మురుగుపేటలను చూస్తే వారికి పట్టణ సౌభాగ్యం, అందం అర్థమవుతుందని మనవిచేస్తున్నాను. అలా మూల ప్రాంతాలను వచ్చిన మంత్రులందరు చూస్తే అవి అభివృద్ధిలోనికి రావటానికి అవకాశం వుంటుంది. అమలాపురంలో మునిసిపాలిటి ఏరియాలో చెప్పుకోటానికి అయినా హరిజన వాడలలో కనీసం ఒకటి రెండు అయినా విద్యుద్దీపాలు ఏర్పాటు చేయలేదు. కీర్తిశేషులైన కళా వెంకటరావుగారి ప్రదేశం కాబట్టి అమలాపురం డెవలప్ అయినదని చూడని వారు అంటారు. కాని అన్ని ప్రదేశాలను చూసిన వారు అలా అనరు. సెంట్రల్ డెల్టాలో వుండే మూడు తాలూకాలలో అమలాపురం తాలుకా ధాన్యం విషయంలో కాని ఆరోగ్యం విషయంలో కాని, నీటి వసతుల విషయంలోకాని వెనుకబడి వున్నదని మనవిచేస్తున్నాను. ఒకటి రెండు సార్లు మునిసిపాలిటి మంత్రిగారు అమలాపురం వచ్చారు కాని వారు మంచి ప్రదేశాలనే చూశారు. వారు చూసిన ప్రాంతాల కంటె వరెస్ట్ అయిన ప్రాంతాలు కూడా వున్నాయి. అందువల్ల మంత్రులు ఏ ప్రాంతానికి వెళ్ళినా అభివృద్ధి అయిన చోటులేకాక మారుమూల వున్న ప్రదేశాలు కూడ చూడాలని మనవిచేస్తున్నాను. ఈ బిల్లు సెలక్టు కమిటిలో నిపుణుల తర్జనభర్జనలతో చర్చించబడి రూపొందించబడినది. దానిలోని మంచి చెడ్డలను విమర్శించే పరిస్థితి కాదిది. కాని మంత్రిగారు బీద ప్రజల పరిస్థితి గమనించి వారి హయాములోనే వారి పరిస్థితిని బాగు పరచి మురుగుపేటల అభివృద్ధికి కృషి చేయాలని కోరుతున్నాను. మురికిపేటలకు సంబంధించి పెద్దపెద్ద మునిసిపాలిటీలు హౌసింగ్ స్కీమ్స్ తయారుచేసినట్లు తెలుస్తున్నది. మా అమలాపురం మునిపిపాలిటి మూడవ క్లాసు మునిసిపాలిటి అయివుంటుంది. అయినప్పటికి కూడా అటువంటి మునిపాలిటీలలో కూడా హరిజన పేటలను నిర్మిస్తే బాగుంటుందేమో, దానిని కూడా మంత్రిగారు సావకాశంగా ఆలోచించాలని కోరుతూ ఇంతటితో సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— అధ్యక్షా, ఈమునిసిపాలిటీస్ 1880 వ సంవత్సరంలో టౌన్సు ఆక్టుతో ప్రారంభమై 85 వ సంవత్సరం అమలులోకి రావడం తోటి ఒక శతం దాటి పోయి నూతన శకంలో వెంకటరామయ్యగారి అదృష్టంగా వారు

ఆంధ్రప్రదేశ్ మొత్తానికి ఒక బిల్లు తెస్తున్నందుకు అభినందిస్తున్నాను. ఆ అభినందన స్వీకరించేటప్పుడు ఇది డెమక్రసీని ఉన్నత స్థాయిలో ఉంచేందుకని అది మళ్ళీ శాశ్వతంగా రాబోయేటటువంటి తరాలుకూడను అదివరకు ఉండేటటువంటి బ్యురాక్రాటిక్ ఆక్టు కాకుండా డెమొక్రాటిక్ ఆక్టుగా ఉన్నదనిచెప్పి తన పేరు కూడా కీర్తించేటట్లు ప్రయత్నిస్తే చాల బాగుండేది. కాని ఆక్టు మాత్రం చూస్తే దానికి విరుద్ధంగా అపుపడు తున్నది. ఇప్పుడు ఈ బిల్లులో ఉన్నటువంటి విషయాలు అచ్చం యధాతధంగా ఉండినా ఒక విధంగా ఉండదేమో. అలాగ ఉండకుండా తమయొక్క ఆలోచన అంతా కూడ దానిలో మూర్తీభవింపచేశారు. మనకు పంచాయతీ రాజ్యం వచ్చిన తరువాత పంచాయతీ ఎక్కువ అయిపోయింది. ప్రతి వ్యవహారంలోను కూడ పంచాయతీ అంటే తగవులు. అట్లాగా ఈ మునిసిపాలిటీ ఆక్టులో కూడాను అనేకమైనటువంటి ప్రహస్వీకరించేటటువంటి పద్ధతిలో. విశ్వనాథంగారు చాల వివరంగా చెప్పారు. నేను ఆ విషయాలు చెప్పదం కాదు; కాని ఇంగ్లీషు ప్రభుత్వం పరాయి ప్రభుత్వం అనుమానం తోటి రాబోయేటటువంటి డెమొక్రాటిక్ ఎలిమెంట్సు అన్నింటిని త్రొక్కిపారెయ్యడానికి తమ చేతులలో అధికారం పెట్టుకొని నామినేషన్స్ అవన్నీ చేశారో ఈవాళ్ళ నామినేషన్సు పెట్టడానికన్న — మొన్న పంచాయతీ ఎలెక్షన్సు చూసిన తరువాత ఒకటి మాత్ర అవుపడ్డది. ఇక ఇది ప్రజాస్వామ్యంగా నిలుస్తుందా? పెత్తనందార్లను వ్యాపారస్తులను వోట్లు కొనడం; త్రాగుడు పోయించడం. వ్యభిచారాన్ని అలవాటు చేయించడం; ముఠాలు కట్టించడం. దేశంలో చూస్తే ఎసంబ్లీ ఎలక్షన్సు మాత్రం ఈ విధంగా జరగవా అని ప్రూవ్ చేసినవి. అది జ్ఞాపకం పెట్టుకుంటే ఇక రాబోయే ఎలెక్షన్సులో సామాన్యుడుకాని విజాయితీపరుడు కాని నిలువగలడా అని అనుమానం వస్తుంది. దానికి ఈ ఆక్టులో ఇంకా ఎక్కువ బీజం వేయడమేకాకుండా పూనకం కూడ చేసినట్లు అవుపడుతున్నది. ఉదాహరణకు నేను చెబుతున్నాను. మునిసిపల్ చైర్మన్ ఎలక్షన్ విషయంలో — టి.వి.ఎస్. చలపతిరావుగారు ఇక్కడ ఉంటారేమో అనుకున్నాను —వారు కూడ ఆ కమిటీలో ఉన్నారు— డైరెక్టు ఎలెక్షన్సు పెడితే చాల బాగుంటుందని రత్నసభాపతి మొదలియార్ కమిటీలో చెప్పి అన్నిటకి పెడితే బాగుండదేమో కనీసం చిన్న మునిసిపాలిటీలలో నైనా పెట్టమన్నారు. కాని వారు మరచిపోయినారో, ఎవరు మరచిపోయినారో తెలియదు. ఆ మాత్రంగా కాస్త ఈ దొంతరలు కొన్ని తగ్గితే ఈ త్రిప్పడం ఇంతమందిని తీసుకొనిపోవడం సాధ్యంకాదు కనుక, నరాసరి ఎన్నిక జరుపుతుంటే ఉపయోగం అయ్యేదేమో. అది ఎందుకు ఆలోచించలేక పోయినారో అని అడుగుతున్నాను. ఆ తరువాత ఈ మునిసిపాలిటీస్ ఏర్పడేటప్పుడు మనకు రాబోవు భవిష్యత్తును దూర దృష్టితోటి ఆలోచిస్తున్నామా అనే అనుమానం ఉన్నది. మనం పోషలిస్టు పాట్రన్

ఆఫ్ సొసైటీకోసం కలలు కంటున్నాము. ఈ సోషలిస్టు పాట్రన్ ఆఫ్ సొసైటీకి ఇప్పుడు ఉన్నటువంటి అర్బన్ ఏరియాస్ అన్నిటినీ కనుక లెక్క చూపినట్లయితే స్లమ్స్ క్రింద మనం లెక్కగడుతున్నాము. వాటిలో ఆరోగ్యంలేదు. ఇండ్లకు స్థలాలు లేవు. ఇవి ధనవంతులందరు కూడాను చిన్నచిన్న ఇళ్ళు అన్నీ వరసగానేసి పారవేయడంతో పేద వాళ్ళు బ్రతకడానికి చోటు లేనటువంటి పరిస్థితి వస్తున్నది. దానికిగాను నేను ఒక మాట చెప్పదలచాను ప్రభుత్వానికి. ఈమునిసిపల్ ఏరియాస్ ఏవైతే అనుకున్నారో, వాటికి మాస్టర్ ప్లాన్ తయారు చేస్తున్నారు. అయితే కొన్నిటికి చేశారు, మళ్ళీ వదలి వేశారు. ఆ మాస్టర్ ప్లాను ఈవాళ్లనుండి మరల తీసుకోక పోయినట్టయితే, వంద సంవత్సరాల భవిష్యత్తును మీరు ఆలోచించుకుంటే ఈవాళ కనుక మీరు వదలిపెట్టినట్లయితే నష్టం జరుగుతుంది. 10 సంవత్సరాల తరువాత స్థలాలు లేనటువంటి పరిస్థితి వస్తుంది. అందువల్ల నేను మనవి చేసేది ఏమంటే, ఆ ఊరు జనాభా ఇప్పుడు ఉన్నదానినిబట్టి, లొకాలిటీనిబట్టి, కమర్షియల్ సెంటర్ కావడానికి అవకాశాలనుబట్టి, 10 మైళ్ళు, 5 మైళ్ళువరకు విస్తరణ వస్తుంది అనేటటువంటి ఉద్దేశంతోటి ఆ ఏరియానంతా కూడాను—ఈ ఊరికి సంబంధించినటువంటి ఏరియా అని డిక్లేర్ చేయండి; ఈవాళ్ల ఉన్నటువంటి ధర దానికి కట్టించి — అది వాళ్ల స్వాధీనంలోనే ఉంచుకోనివ్వండి. అభ్యంతరంలేదు. తరువాత మునిసిపాలిటి తీసుకుని ఎప్పుడైతే ఎక్స్పాండ్ అవుతుందో అప్పుడు నోటిఫైచేసి దానిని అమ్మినందు వల్ల వచ్చేటటువంటి డబ్బు ఏదైతే ఉంటుందో ఆ డబ్బును మునిసిపాలిటీకి కనుక ఇచ్చినట్లయితే అన్ఎరన్డ్ ఇన్కమ్ ఏదైతే ఉందో అది మునిసిపాలిటీ ప్రయోజనానికి పనికి వస్తుంది. ఆ తరువాత వాళ్లకు ఈవాళ్ల ఏధర ఉన్నదో ఆధర అనుభవిస్తారు. కాని రేపు ఏమి చేస్తారంటే, ఎవరికి మొగమాటం ఉంటే వాళ్ల ప్రకారంగా వేస్తూ ఉంటారు నాకు తెలుసు. నూజివీడు దగ్గర 2 ఇళ్ళు ఏవిధంగా తీసుకున్నారో మీకు చెబుతాను. ఒక ఇల్లు ఒక గుమస్తాది; ఆ స్థలం హరిజనులకు కావాలని తీసుకున్నారు. దానికి ఏ ధర ఇచ్చారంటే మార్కెట్ వాల్యూలో చాల తక్కువ 250 – 300 ఇచ్చారు. దాని ప్రక్కన ఇన్డస్ట్రియల్ సెంటర్ కోసం తీసుకున్నారు. అదేమోను మంత్రివర్గానికి చెందినటువంటి మనుష్యులది. దానికి ఏ ధర ఇచ్చారంటే ఎకరానికి 5,000 ఏమన్నా గజం ప్రకారంగా లెక్క ఇచ్చారు. కనుక ఈ డిస్పారిటీస్ వచేటప్పటికల్లా సంఘంలో ఉండేటటువంటి అవినీతికి ఎక్కువ అవకాశం ఇస్తారు. అది కాకుండా ఉండాలంటే ఈ విధంగా చేస్తే చాలా బాగా ఉంటుంది కనుక దానిని చేయాలి. తరువాత ఈ హరిజనులు వగైరా బీద ప్రజకు ఇండ్లు కట్టాలంటే స్లమ్స్. అవి. ఎవరు లెక్కచేసే వాళ్ళు లేరు. పెద్ద ఇండ్లవాళ్ళకు కావలసినటువంటి వసతులు ఏర్పాటు చేస్తున్నామే కాని మనం వాళ్ళసంగతి ఆలోచించం. ఒకటి అవుతుంది. ఏమిటంటే మీరు లేచి

పోతారా లేకపోతే తగలపెట్టమంటారా అని చెప్పేసి మాత్రం వస్తుంది. ఏమైనా గుర్తు ఉన్నదో లేదో మహారాష్ట్ర బొంబాయి ప్రభుత్వంలో ఉండగా ఒక చిన్న స్లం ఉంటే బొంబాయి సిటీలో అక్కడ ఒక పెద్ద ఇన్‌డస్ట్రియల్ సెంటర్ పెట్టాలనేటప్పటికి ల్లా ఏమి చేయాలంటే వాళ్ళు వెళ్ళకపోతే మురార్జీ దేశాయ్‌గారు దగ్గర ఉండేసి అగ్గిపుల్ల గీసేసి, పుల్ గార్డు తోటి —తగలపెట్టినటువంటి కథలు మీరు పత్రికలో చూచిఉంటారు. మీకు జ్ఞాపకం ఉన్నదనుకుంటాను. అందువల్ల ఈవిధంగా పట్టణఅభివృద్ధికి సేవ చేశామా, లేకపోతే వాళ్ళకు కావలసినటువంటి పరిస్థితులలో కొన్నిఏర్పాట్లు చేస్తామా? అది చేయాలని నేను చెబుతున్నాను. ఆ తరువాత ఈ పట్టణాలను నిర్ణయించేటప్పుడు, వార్డుల క్రింద నిర్ణయిస్తున్నారు. ఆ వార్డులక్రింద నిర్ణయించేటప్పుడు, ఏవార్డుఎక్కడ ఉంటుందో తెలియదు. గుంటూరు మునిసిపాలిటీ వార్డ్సు కనుక జ్ఞాపకం పెట్టుకుంటే అంతకన్న వికృతరూపంలో గవర్నమెంటుకాని ఆఫీసర్లుకాని ఎక్కువగా చేయలేరని చెప్పవచ్చు. కనుక ఈ వార్డులు ఈ విధంగా నిర్ణయిస్తారా? అని అడుగుతున్నాను. తరువాత ఈ మునిసిపాలిటీస్‌ను గ్రేడ్సుగా చేస్తున్నారు. ఒక్కొక్కదాని గ్రేడ్ హెచ్చు చేస్తున్నారు. ఈ గ్రేడ్ దేనికి? పట్టణ అభివృద్ధికి కాదు. పట్టణాలలో ఉన్నటువంటి పారిశుధ్య అభివృద్ధికి కాదు, విద్యాభివృద్ధికి కాదు. దేనికి అంటే అక్కడ ఉన్నటువంటి కమిషనర్ జీతం పెంచడానికి. ఆ కమిషనర్ గ్రేడ్ కోసమని చెప్పేసి ఊరువంతా పెంచిపారేస్తున్నారు. దీని ఫలితం ఏమవుతున్నదంటే ఆయన జీతం పెరుగుతున్నది. పట్టణంలో ఉన్నటువంటి వాళ్ళ ఇండ్ల అద్దెలు, వాటి మీద టాక్సేషన్, తరువాత వాటి మీద అయ్యే ఖర్చు, ఇవి భరించలేక డబ్బు వచ్చేటట్లులేక వట్టిపోయినటువంటి గొడ్లను కనుక పాలు పితికినట్లుగా చచ్చిపోవడానికి తయారవుతున్న ప్రజాపీకం మీద ఎక్కువ పన్ను వేయడం అవుతున్నది. ఈ గ్రేడ్ పద్ధతి ఫేమిన్నీ అర్థం లేనిదని నేను చెబుతున్నాను. ఇది మానుకోమని చెబుతున్నాను. ఆల్డర్‌మన్ అని చెప్పేసి ఏదో కొద్ది ఎలక్షన్ పెట్టారు. ఇది ఏమిటంటే మనకు కావలసినటువంటి మనుష్యులను దొంగ దారిని తీసుకొని రావడానికి ప్రయత్నం తప్పితే, రెండోది లేదని చెబుతున్నాను. ఇది జిల్లా పరిషత్తులలో చేశారు. అప్పుడు ఏమన్నా సమితులపరిశు చేసినది జిల్లా పరిషత్తును ఎక్స్టెండ్ చేసినప్పుడు ఇది తప్పు అంటే వీలులేదు. అన్నారు. ఇప్పుడు మళ్ళీ ఇద్దరు మెంబర్లను జిల్లాపరిషత్తులలో పెట్టారు. అందువల్ల ఆల్డర్‌మన్ అని చెప్పేసి మునిసిపాలిటీలలోకి తీసుకొస్తున్నారు. ఇది ఒకప్పుడు ఉన్నత స్థాయిలో తీసుకొచ్చిన మాట నిజమే. ఇంగ్లండ్‌లో కనుక మునిసిపాలిటీలలో ఆల్డర్‌మన్ అని తీసుకొచ్చి చదువుకొన్న వాళ్ళను తీసుకొస్తారు. ఇప్పుడు ఎవరిని తీసుకొస్తారు అంటే, మీకు ఉదహరణ చెబుతాను, నామినేషన్‌కు సీట్ ఉంటే లైబ్రరీ అథారిటీలో నామినేట్ చేయవచ్చు. చదువుకున్న వాళ్ళను అని దానిలో ఉంటే దానికి తీసుకున్నది. ఏమిటంటే

పుగాకు ఘరపకాయ వ్యాపారస్తుడు, అక్షరాలు రానివానిని తీసుకొని వచ్చి దానిలో పెట్టారు. అందువల్ల ఈ పరిస్థితులలో దీనికి కూడ తీసుకొనేటటువంటి ఆల్డర్ మన్ ఎవరు అంటే, మంత్రిగారికి కావలసినటువంటి మనిషో లేకపోతే మునిసిపాలిటీలలో వోటు తక్కువైతే కావలసినటువంటి మనిషినో లేకపోతే వోటర్ను కొనుక్కోవడానికి కావలసినటువంటి మనిషినో తీసుకొచ్చేటటువంటి ఈ ఆల్డర్ మన్ పద్ధతి అసలు ప్రజాస్వామిక విధానానికి భగ్నం చేయడానికి ప్రయత్నిస్తుంది. దీనికి మాత్రం వ్యతిరేకించకతప్పదు. ఇది 5 సంవత్సరాలు పెడుతున్నారు. ఇంతకన్న ఘోరం లేదని చెబుతున్నాను నేను మనవి చేసేది 3 సంవత్సరాలు ఇదివరకు ఉన్నదానిని పెంచడానికి కారణం ఏమిటి? దానికి ఏమిటంటే మనము ఎన్నాళ్ళు ఎక్కువ ఉందామని చెప్పేసి ఆ కాంక్ష తప్పితే రెండవది ఏమీ కనపడటం లేదు. అందువల్ల నేను మనవి చేసేది ఏమిటంటే అసలు మునిసిపల్ ఎలక్షన్లు విశ్వనాథంగారు చెప్పినట్లు 2 సంవత్సరాల కన్నా పెట్టండి, లేకపోతే పాతపద్ధతిలో 3 సంవత్సరాలైనా పెట్టండి. కాని మునిసిపల్ చైర్మెన్ ఎలక్షన్ మాత్రం ప్రతి సంవత్సరం పెట్టండి అని చెబుతున్నాను. మద్రాస్ సిటీలో ప్రతి సంవత్సరం కూడ ఎలక్షన్సు జరుగుతాయి. దానికేమో రొటేషన్ పద్ధతి పెడుతున్నారు, అందువల్ల కాస్త మనుష్యులు మారితే వస్తుంది. వాళ్ళు అక్కడకు వెళ్ళి బూజుపట్టినట్లుగా ఇరుక్కొనిపోయి ఎవడికి ఏమీ లేకుండా తమతో చేసుకుంటున్నారు. ఆ తరువాత మునిసిపల్ దానిలో ఎసంబ్లీ మెంబర్సును ఏమన్నా మెంబర్సుగా చేశామంటున్నారు. కాని నేను మనవిచేసేది ఎసంబ్లీ మెంబర్సును మెంబర్సుగా చేస్తే అది కరెక్టు కాదేమో. కాని ఒక వేళ దానిలో మేము అక్కడ కనుక దీనిని చేశాము అంటే మీరు జిల్లా పరిషత్తులో ఎసంబ్లీమెంబర్లు కన్టెస్టు చేయడానికి వీలులేదనీ, అప్పటికి మెంబర్లుగా ఉంటే రద్దుఅయిపోతారని చెప్పేసి మీరు చెప్పినటువంటి పద్ధతి మునిసిపాలిటీలలో ఎందుకు పెట్టాలి. ఎందువల్లనంటే మీకు ఆప్తవర్గం ఈవాళ వచ్చి కూర్చున్నారనేటటువంటి అభిప్రాయమే లేకపోతే ఆప్త వర్గాన్ని తీసుకొని రావడానికి కావలసినటువంటి ఎత్తుగడలు ఇవి అని చెప్పేసి అంటున్నారు. అందువల్ల నేను డైరెక్టుగా ఏ మంత్రిగారిని అడుగుతున్నాను. ఆ తరువాత No confidence motion simple majority తో ఉండవలసింది, తీసివేసి 2/3rd, 3/5ths, 4/10ths ఎంత పెట్టాలని ఆలోచిస్తున్నారో. ఎంత పెడతారో ఏమోతెలియదు. అందువల్ల ఇది నామకఃచేసే ఉద్దేశంతో మునిసిపల్ Chairman గారిని తీసుకువచ్చి ఆవిధంగా అక్కడ శాశ్వతంగా ఉంచడానికి ప్రయత్నంచేస్తున్నారు తరువాత ఈ వేళ ఇచ్చినటువంటి అధికారాలు గురించి విశ్వనాథంగారు చెప్పారు, అది నేను మరల చెప్పడం న్యాయంకాదు కాని ఇప్పుడు చూడండి, మనము ఇక్కడ ఒక బిల్లుగాని, తీర్మానంగాని pass చేసినట్లయితే, అది

ప్రభుత్వంవారికి ఇబ్బందిగా ఉన్నట్లయితే, అది మళ్ళీ గవర్నరు దగ్గరకు వచ్చేటప్పటికి అక్కడ అది మరల తమకు అనుకూలంగా మార్పు చేసుకొనే విధంగా చేసుకొంటారు. అధ్యక్షా. తమకు తెలుసు అయిదు వందల రూపాయలు వారు తీసుకొనే విధంగా ఇక్కడ అసెంబ్లీలో తీర్మానం Pass చేస్తే, అది విధిలేక, చిక్కులోపడి, ఇక్కడ Pass అయిపోతే, అది ఎట్లారక్షించుకోవాలని గవర్నరుగారి దగ్గరకు వెళ్ళి, బ్రతిమలాడుకొని మాకు ఇది చాలటంలేదని, ఎక్కువగా తీసుకురావలెనని మరల ఇంకొక Section తీసుకు వచ్చి మళ్ళీ పెట్టారు. ఆ అధికారము వారికి ఇస్తున్నారంటే. ఈ వేళ దాంట్లో అటువంటిది మునిసిపల్ Chairman కు ఇస్తున్నారు: ఏ తీర్మానం అయిన వారికి ఇష్టంలేనిది pass అయితే దానిని రద్దుచేసుకోడానికి మళ్ళీ ఆలోచించండి అని ఎందువల్ల ఆ అధికారాన్ని ఆయనకు ఇచ్చారో తెలియదు. అది ప్రజాస్వామికం మీద విశ్వాసం లేకనా? లేకపోతే. Second consideration లో తాము అనుకొన్న members లో మార్పువచ్చినందువల్ల, దానిని కల్లోలము చేయడానికి, దానిని తల్లక్రిందులు చేయడానికి ఉద్దేశమా అని అడుగుతున్నాను. అందువల్ల, అదేమైన పనికిరాని పద్ధతి. ఆ తరువాత ఇప్పుడు ఇంకొక క్రొత్తపద్ధతి. Municipal Commissioner ను తీసివేసి Secretary అన్నారు. పేరు అన్నఒకటే అతనికి ఉన్న అధికారాలు అతనికి ఉండనే ఉంటాయి. అయితే Chairman కు ఎక్కువ అధికారాలు ఇచ్చారని అన్నారు. నేను అడుగుతున్నది అదే. Chairman కు ఎక్కువ Powers కావాలని. కాని ఈ Powers ఎక్కడ end అవుతున్నాయి అంటే. Municipal Council లో end కావలసింది. అక్కడ end కాకుండా ఆయన దగ్గరనుంచి Executive Council పెట్టేసి, Executive Council పనిచేస్తే అది శాశ్వతంగా ఉండేటట్లు. వీరు నోరుమూసుకొని ఊరుకొని ఉండే విధంగా ఎందుకు ఉన్నది? గ్రామ పంచాయతీ Act తీసుకు వచ్చినటువంటి గ్రామసభ గతి, ఈ వేళ రాబోతున్నటువంటి Municipalities కు వస్తుందని చెప్పుతున్నాను. అందువల్ల Executive working అంతా కూడ mandatory గా చేయవలసినటువంటి పనులన్నీ కూడ. Statutory చేయవలసినటువంటి పనులన్నీ కూడ Executive కు ఇచ్చినందువల్ల, ఈ వేళ జిల్లాపరిషత్తులలోను, సమితిలలోను ఏర్పడినటువంటి Standing Committees ఏవైతే ఉన్నాయో. అవే functioning bodies తప్ప ఇందులో వేరే ఏమీలేదు. కాని ఆయనకు జిల్లాబోర్డులలో ఉన్నటువంటి Standing Committees న్నూ-ఈ వేళ Standing Committees న్నూ అనుభవంలో చూచినట్లయితే. వాటికి Initiative ఉన్నవి. వాటికి working ఉన్నవి. ఈ వేళ, వీరి చేతులలో ఏవో నాలుగు కాగితాలు వారియందు పెట్టితే అవి పట్టుకొని వెళ్ళి పోవడం తప్పితే. ఈ

వారులేరు, నేను ఉదాహరణకు చెప్పుతున్నాను. గుంటూరు town లో encroachments అన్నీ వరుసగా కట్టుకొన్నారు. అక్కడ కలెక్టరు పేరు చెప్పితే బాగుండదు. ఆ Collector ఉన్నప్పుడు, చిన్న చిన్న bunks అన్నీ లాగిపారవేస్తే మేముపోయి చెప్పాము ఏమిటండి ఇది. బంకులన్నీ పారేస్తున్నారు. అని అడిగితే అతను అయితే ఉండండి చూస్తాను అని బజారంతా తిరిగాడు. తిరిగిన తరువాత అక్కడంతా చూచాడు. పెద్దపెద్ద షావుకార్లందరున్నూ తమకు కావలసిన వస్తువులన్నీ నడిబజారులో పెట్టుకొన్నారు' బజారులో కదలడానికి వీలులేకుండాచేశారు. అప్పుడు అతను వెంటనే 24 గంటలలోపల అవన్నీ evacuate చేయకపోయినట్లయితే పోలీసు బలముతోటి అవన్నీ వేలముచేసి పారేస్తాను అన్నాడు. వెంటనే టెలిగ్రాము వచ్చింది. "Don't interfere" అని. ఆ తరువాత పోయిమునేమే అడిగాము ఏమిటండి మీ బంకుల సంగతి అని. అప్పుడు అతను అన్నాడు. మీ బంకుల సంగతే నాకు పట్టిందా. పెద్దపెద్ద వాళ్ళంతా encroachments చేసుకొని వాళ్ళకు ఉన్న సరుకు అంతా బజార్లలో పడేసి, నాకారు, బజారుకారు కూడా పోవడానికి వీలులేకుండా చేస్తే, దానిని ముట్టుకోడానికి వీలులేనటువంటి నా అధికారము ఎక్కడోమూల ఉన్న ముసలమ్మమీద చూపించమంటారా? నేను ఏదీ ముట్టుకోను. మీరు ఎవరైనా Disorder చేస్తే, నేను ఏమీ చేయలేను అన్నాడు. పాపము, ఆయన ఏమీ చేయలేక పోయినాడు. కాని పెద్ద అధికారులు, బలము ఉన్నవాళ్లు, ధనవంతులు, ఈ చిన్న చిన్న Bunks అన్నీకూడా సాయంత్రానికి తీసిపారవేస్తారో లేదో అని చెప్పి, మునిసిపల్ అధికారమును ఉపయోగించుకొని వాటిని పడగొట్టిపారేసిన సంగతి ఏమైనా మరచిపోవద్దు అంటున్నాను. అందువల్ల ఈ Socialism, democracy అనేది ఏమైనా ఉన్న ధనిక వర్గానికే భూములన్నీ ఈ Municipal areas అన్నీ encroachments అంటున్నారా? ఈ ఊరిలో చూడండి. అక్కడ గ్వాలియర్ కోటలు కడుతూ ఉంటే అడిగేవారులేరు. మేము ఈ విషయంగురించి ఈ మధ్య అసెంబ్లీలో చెప్పాము; అడిగాము. ఏదోకొలుస్తూ ఉన్నారని అన్నారు గాని ఇంతవరకు దిక్కులేదు. కాని ఎవరైనా పేదవాడు ఉన్నట్లయితే వాడి వాకిలి పగులగొట్టేస్తారు. నోటీసు ఇస్తే నేను bonafide గా పగుల గొట్టాను. కావలసింది నీవుచేసుకో అని అంటారు పాపము అతడు మళ్ళీ కట్టుకోడానికి కూడా చేతకాదు. కనుక ఎవరికోసం చేస్తున్నది ఇదంతా; ఈ encroachments అంటే ఏమిటి? ఈ encroachments లో donafide ఈ రెండూ కలిపితే ఏమవుతుంది. సామాన్య మనుష్యులు చచ్చిపోయే పరిస్థితి వస్తుంది. దీనికి ఎక్కడైనా రక్షణ అంటూ ఉన్నదా? లేకపోతే పైనకూర్చొన్నవాళ్ళు వింటున్నాము అంటున్నారా? వాళ్ళ ఆర్తనాదం వినపడడంలేదా? వాళ్ళ అయోమయస్థితి కనపడడంలేదా? వాళ్ళ హృదయ విదారకంగా ఉన్నటువంటి

పరిస్థితి వినపడడంలేదా? వాళ్ళ మురికి కాలువలు కంటికి కనపడడంలేదా? ఎక్కడ ఉన్నాము మనము? అది మనము ఆలోచించకపోతే సమాజానికి గాని, socialism గాని న్యాయంచేస్తున్నామని అనుకోవానికి వీలులేదు అని నేను మనవిచేస్తున్నాను. జవహర్లాల్ నెహ్రూగారు అలహాబాదు మునిసిపల్ Chairman అయినప్పుడు ఆయన వెళ్ళిచేసినటువంటి డేపుటి అని అడుగుతున్నాను. ఆయనపేరు స్మారకంగా. ఒకసారి అది చదివిస్తేబాగుంటుంది ఆయన చేసింది, మెట్టమొదట ఆర్ద్రహృదయము తోటి చూశారు. కాని, మనకు ఆ ఆర్ధ్రహృదయము ఘనీభవించి పోతున్నది, ఇనుము అయిపోతున్నది. ఇంకేమి అయిపోతుందో గడ్డకట్టి, అందువల్ల ఆవైపుంచి చూస్తే ఈ మున్సిపాలిటీల ఆక్టు ఎందుకోసం? ఎంతమంది అధికారంలో ఉంటారు? ఎవడికి అధికారం ఇద్దాం? ఎవడికి మొత్తం ఆస్తివస్తుంది, మొత్తం ప్రజలఆస్తి అనుభవించవచ్చు?— అనేటటువంటి ఈశాసనం ప్రజాస్వామ్యంలో రావలసిన శాసనం కాదని మనవిచేస్తున్నాను. అయితే ఈబిల్లులో స్కావెంజర్‌కు కాన్సర్వెన్సీ వర్కర్ అని ఒక గౌరవమైన పేరు పెట్టారు. మల్కానీ రిపోర్టుప్రకారం night soil ఎవరూ చేతులతో ముట్టుకోకూడదు అన్నారు. స్కావెంజర్సుకు ఇండ్లు కట్టుటకు సెంట్రల్ గవర్నమెంటు డబ్బుకూడ ఇస్తానన్నది.? కాని మన గవర్నమెంటు చేతకాదని వారు ఇస్తామన్న డబ్బు వినియోగించుకో లేకపోయారు. ప్రభుత్వం నిర్మించే గృహాల విషయం మనం చూస్తూనే ఉన్నాం; ఇక్కడ ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు, 1250 భవనాలు ఇంతవరకు ఎందుకు ఆక్రమించబడకుండా ఉన్నాయవి, చర్యలీసుకొంటామని సెంట్రల్‌గవర్నమెంట్ వ్రాస్తే, allotment కాలేదని, ఈ ప్రభుత్వం వారు అన్నారు, మరి ఎవరికి allot చేస్తావు? గబ్బిలాయిలాకా? జాషువ గారు వ్రాసిన గబ్బిలాయిలు అనుకుంటాను. కాని ఆగబ్బిలాయిలకైనా ఇవ్వలేదు. స్కావెంజర్సుకు ప్రతి మ్యునిసిపాలిటీలో ఇళ్ళుకట్టాలన్నప్పుడు అది అమలు జరపండి, Nighsoilను చేతితో ముట్టుకో కూడదనేది అమలు జరపండి. స్కావెంజర్సు అయిదురూపాయలు ఇంక్రిమెంటు అడిగితే పెంచరు. కాని ఆఫీసర్సుకు మాత్రం స్పెషల్‌గ్రేడ్సు ఇవ్వడానికి ఎవరూ వెనుకాడరు. ఈపరిస్థితులలో ఎవరిది ఈప్రభుత్వం ఎవరికి రక్షణ కల్పిస్తున్నారు? ధనికులకు, లంచగొండి అధికారులకు, రేట్సు పెంచే వారికి ఈ మ్యునిసిపాలిటి. ఇంకా ఈబిల్లుమీద స్థానిక సమస్యలగురించి సెలెక్ట్ కమిటీవారు ఆలోచించ వలసియున్నది. ఏమయినప్పటికి ఈమ్యునిసిపాలిటీస్ ఆక్టు కీర్తి వెంకట రామయ్యగారికి దక్కింది. ఇంకాదీనిని సౌష్ఠవంగా, శక్తివంతంగా తయారు చేయాలని, వారికీర్తి శాశ్వతంగా ఉండేట్లుగా వెంకట్రామయ్యగారు ఈ ఆక్టును చక్కగా తయారు చేయమని కోరుతున్నాను.

శ్రీ టి. వి. యస్ చలపతిరావు :— అధ్యక్షా, ఈ సభవారిఎదుట గౌ. మంత్రిగారు, మ్యునిసిపాలిటీస్ బిల్లుమీద సెలెక్టు కమిటీనుంచి వచ్చిననివేదికను రీజియనల్ కమిటీకి పంపవలసినదిగా ప్రతిపాదించారు. ఇప్పుడు కేవలం మూల సిద్ధాంతాలమీద చర్చ జరగవలసి యున్నా, సుదీర్ఘంగా వివరాలలోకి కూడ వెళ్ళి చర్చించడం జరుగుతోంది. వాటన్నిటిని మంత్రిగారు జవాబు చెబుతారు. మొదట మాట్లాడిన శ్రీ సర్వేశ్వరరావు, విశ్వనాథం గార్లు, సెలెక్టుకమిటీలో ఉన్నారు వారు మంత్రిగారికి ప్రశంసనీయమైన compliment pay చేసినందుకు వారిని నేను అభినందిస్తూ ధన్యవాదాలుచెబుతున్నాను. దాదాపు 391 సెక్షనులతో ఉన్న ఈబిల్లును సెలెక్టుకమిటీవారు 18 sittingsలో మండువేసవికాలంలో — air-condition సౌకర్యం ఉన్నప్పుడు అక్కడ లేనప్పుడు మామూలు చోటకూడ కూర్చొని — సుదీర్ఘంగా చర్చించారు. అన్ని సెక్షన్సు కూలంకషంగా చర్చించి ప్రతిదీ ఆమోదకరంగా యడాప్టుచేసి సవరణచేయవలసినవి చేసి తయారుచేశారు. ఏబిల్లుమీదా ఇంత స్వల్ప వ్యవధిలో సుదీర్ఘంగా చర్చ జరగలేదు. ప్రధానమైన వాటిల్లో మార్పులు జరగలేదు, తొందరగా జరిగించని అన్నారు. అంత వేగంగా జరగడానికి కారణం ఉన్నది. ఇప్పుడున్న పురపాలక సంఘాల కాలము జులైలో అయిపోతుందని, ఇంకామూడు మాసాల గడువు పొడగించడానికి గత ఎసెంబ్లీ సమావేశంలో అనుమతించారు. ఈగడువులోపల ఈబిల్లు శాసనమై, కొత్తశాసనం క్రింద రావలసిన పురపాలక సంఘాలకు ఎన్నికలు జరిగాలి. అందువలన 18 sittings జరిపి సెలెక్టు కమిటీలో పూర్తిచేశాము. ఇందులో ముఖ్యమైనవి— taxation, Executive Committee తరువాత removal of Chairman, supersession ప్రధానమైన సెక్షన్సు, వాటి గురించి విశ్వనాథంగారు కూడ మాట్లాడారు, వారుచెప్పిన దానిలో సబబు లేక పోలేదు, ఎంతవరకు సబబు ఉన్నదో అంతవరకు ఆమోదించి దానిలో ఉన్న తీవ్ర రూపం తగ్గించడం జరిగింది. ఆమాత్రం అధికారాలు లేకపోతే ఇబ్బంది ఉన్నది. Adult suffrage వచ్చింది. ఆ ప్రకారం ఎన్నికలు జరగాలి. ఈపరిస్థితులలో, సర్వేశ్వరరావుగారు మాట్లాడుతూ కౌన్సిలర్ల మార్కెట్ వాల్యూ కూడ పెరుగుతుందని సూచించారు. అది కౌన్సిలర్ల గౌరవానికి ఒకవిధంగా derogatory గా ఉన్నా, ఆ భావంలో ఉద్దేశం ఏమంటే, వచ్చే కౌన్సిలర్సులో ఏదో కొంతలోపం వుంటుందనే భావం దానివలన తెలుస్తోంది. అలాంటి పరిస్థితులలో అధికారాలు లేకపోతే ఎట్లాగని, అందులో ఉన్న గడువు మూడు నుంచి రెండుసంవత్సరాలకు తగ్గించారు. No Confidence motion గురించి గోపాలకృష్ణయ్యగారు చెప్పారు. single majority ఉంటే చాలన్నారు. వారు నాకంటె అనుభవజ్ఞులు గాని వారు ఎక్కడా మ్యునిసిపల్ చైర్మన్‌గా గాని, కౌన్సిలర్‌గా గాని పనిచేసినట్లు నాకు తెలియదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— మాకు ఆ అవకాశం లేకపోయింది.

శ్రీ. టి. వి. యస్. చలపతిరావు :— single majority no confidence motion, ప్యాస్ అవ్వాలంటే గతకాలం జ్ఞాపకం చేసుకుంటే అది ఎంత అరాచక పరిస్థితికి దిగజారిందో తెలుస్తుంది. 1933లో Dairchy క్రింద మద్రాసులో మునుస్వామి నాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఈ మ్యునిసిపల్ వ్యవహారాలు—transferred subject, ఆరోజులలో single majority తో పురపాలక సంఘ అధ్యక్షుని తీసివేయవచ్చు, అప్పుడు విజయవాడ మ్యునిసిపాలిటీలో ప్రతివారానికి ప్రతినెలకు ఒక no-confidence motion వచ్చేది. దానికి ప్రత్యేక పరిస్థితులున్నవి. 1930లో అఖిలభారత కాంగ్రెసువారు మహాత్మగాంధి నాయకత్వం క్రింద శాంతిసమరం war of Independence, declare చేశారు. ఆనాడు పురపాలక సంఘాలలో ఉన్న కాంగ్రెసు పెద్దలు జైలుకు వెళ్ళినందున ఖాళీలు ఏర్పడ్డాయి. అప్పుడు జస్టిస్ పార్టీవారు ఉన్నప్పటికీ వారిలో కలతలు ఉన్నాయని single majority తో no confidence motion పెట్టి అధ్యక్షుని తీసేసే అధికారం ఉన్నందున, ప్రతినెల move చేస్తుంటే ఆ provision తీసేశారు. జస్టిస్ పార్టీవారే మార్పు చేశారు. no-confidence motion వస్తే Sub-Collector, preside చేయాలని 3/5 మెజారిటీతో ప్యాసవాలని, కాకపోతే మళ్ళీ ఆరుమాసాలవరకు తీసుకురావడానికి వీలులేదని కట్టుదిట్టాలు చేసిన తరువాత single majority వల్ల ఏర్పడే అరాచక పరిస్థితి తగ్గింది. ఆ అనుభవం గనుక శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారి దృష్టిలో ఉంటే, వారు ఆ మాదిరిగా సూచన చేసిఉండేవారు కాదేమో. ఇప్పుడు పురపాలకసంఘాలకు, చైర్‌మెన్‌కు ఎక్కువ అధికారాలు దత్తము చేయబడినపుడు టు థర్డ్ మెజారిటీతో నో—కాన్‌ఫిడెన్స్ మోషన్ అన్నది లేకపోతే, వారు భయపడుతున్నట్లుగా ఒకసారి ఆయనకు పురపాలకసంఘ అధ్యక్షుడుగా పట్టాభిషేకం అయితే, ఇక ఆయనను తిరగదీయటానికే వీలులేదు. ఇటు యీ పురపాలకసంఘాలలో అవిశ్వాస తీర్మానం పెట్టడానికి వీలులేదు. అటు గవర్నమెంటు తీసివేయటానికి వీలులేదు. కనుక లార్డ్ యాక్టన్‌గారు చెప్పినట్లుగా power corrupts; absolute power corrupts absolutely. అన్న సిద్ధాంతం అక్షరాల యీ పురపాలకసంఘ పరిపాలనలో వ్యక్తం అవుతుందో, లేదో, విజ్ఞులైనవారు ఆలోచించవలసిందిగా నేను మనవిచేస్తున్నాను. మాటికి మారుపాళ్ళు: 391 సెక్షన్ను మీద, అందరికీ అంగీకారంగా ఏ ఒక్క శాసనంగాని చేయబడటం, నా అనుభవంలో నాకు తెలిసినంతవరకు ఎక్కడా లేదు. అయితే మనం చూడవలసింది ఏమిటి? జి. పి. ఎమ్— గ్రేటస్ట్ కామన్ మెజర్ ఉన్నదా, లేదా, అన్నది చూడాలి. దీనితో

చాలావరకు గ్రేటెస్ట్ కామన్ మెజర్ ఉన్నది. అయితే ఏకాభిప్రాయానికి రాలేక పోయినది, ఇందాక నేను మనవిచేసినట్లు — నో—కాన్ఫిడెన్స్ మోషన్, రిమూవల్ ఆఫ్ చైర్మన్ పవర్స్, సూపర్ సిషన్ దానిమీదనే. ఇంకో ప్రధాన విషయంకూడ ఉన్నది. టాక్సేషన్— యీ పన్నులకు సంబంధించిన సెక్షన్ చాలా క్లిష్టపరిస్థితిగా తయారైనది. దానిని ఏవిధంగా టేకిల్ చేయాలో అనేక రోజులు 18 సిటింగ్స్‌లో చర్చించటం జరిగింది. లా కమీషన్ వారి రిపోర్టు పరిశీలించటం జరిగింది లోకల్ ఫైనాన్స్ ఎంక్వయిరీ కమిటీవారి రిపోర్టును పరిశీలించటం జరిగింది. టాక్సేషన్ ఎంక్వయిరీకమిటీ— జాన్ మత్తాయిగారి— నివేదికను పరిశీలించటం జరిగింది. రేట్ పేయర్సుసంఘంనుండి వచ్చిన నివేదికను పురపాలకసంఘ చైర్మెన్ దగ్గరనుండి వచ్చిన నివేదికను పరిశీలించటం జరిగింది, అది చాల క్లిష్టసమస్యగా తయారైనది. ఎలా క్లిష్టసమస్య అంటే — ఇప్పుడు రెంట్ కంట్రోల్ యాక్టు ఉంది. ప్రపంచంలో (అన్ని సివిలైజ్డ్ కంట్రీస్‌లో) రెంట్ కంట్రోల్ యాక్టు లేనటువంటి దేశం ఎక్కడా ఉన్నట్లు కనపడదు. అటువంటి రెంట్ కంట్రోల్ యాక్టును సవరించటానికి, సడలించ టానికి ప్రభుత్వం ఒప్పుకొంటుందా, లేదా అన్నది గవర్నమెంటుయొక్క మేజర్ పాలసీ. అది కేబినెట్ తీసుకోవలసినటువంటి డెసిషన్. దానినిగురించి పురపాలక శాఖామంత్రి గారైన శ్రీ వెంకట్రామయ్యగారు కృషిచేస్తారని ఆశిస్తున్నాను, కృషి చేయమని మేము కోరాము. అది జరిగితేనే యీ క్లిష్టసమస్య సామరస్యంగా పరిష్కారం కావటానికి అవకాశం ఉంది. కాని, రెంట్ కంట్రోల్ యాక్టు సెక్షన్ 4 అక్కడ ఉన్నంతవరకు మీరు ఎన్నిరకాల యీ సెక్షన్‌ను సవరించినా కూడ దానిబారినుండి తప్పించుకొనే మార్గం ఏమీ కనబడలేదు. అదృష్టవశాత్తు లా మినిస్టర్ కూడ ఇందులో సభ్యులుగా ఉండటంవల్ల, వారికి లీగల్ ప్రొఫెషన్‌లో గల అనుభవ ముతో, ఐదారు సంవత్సరాలుగా యీ చట్టంగురించి హైకోర్టు, సుప్రీమ్‌కోర్టువరకు సాగినటువంటి లిటిగేషన్, వారియొక్క తీర్పులు దృష్టిలో పెట్టుకొని యీ విధంగా చేస్తే బాగుంటుంది, అని కమిటీ అభిప్రాయపడి యీ రకంగా చేశారు. ఇది చాలా సంతృప్తికరమైన నిర్ణయమనికాని, దీనివల్ల ఇకముందు ఏమీ చిక్కులు ఉండవనికాని, ముందు లిటిగేషన్ తగ్గుతుందనిగాని అటు మినిస్టర్‌గారుకాని, ఇటు కమిటీ సభ్యులుకాని ఎవరూ అభిప్రాయ పడలేదు. అయితే, ఉన్న పరిస్థితులలో ఆ పరిమితులలో (వితిన్ ది లిమిటేషన్ క్రియేటెడ్ బై రెంట్ కంట్రోల్ యాక్టు) ఇది ఇంతవరకు చేసింది, కొంత ప్రాక్టికల్‌గానే, ఉన్నట్లు కనబడుతున్నది. 17 సంవత్సరాలనుండి రానటువంటి యీ సంస్కరణను మన పురపాలకశాఖామంత్రి వెంకట్రామయ్యగారు తీసుకువచ్చి, చాలా శీఘ్రగతిన, ఒక విప్‌లాగా, 18 సిట్టింగ్స్‌లో ఎండకాలంలో కూర్చుని తయారుచేసినందుకు వారిని ఎంతో అభినందిస్తున్నాను వచ్చే సంవత్సరంలో,

ఆరు మాసాలలో కొన్ని చిక్కులు వస్తాయి; రావని చెప్పను. లా కమిషన్ లాంటి దిగ్గజాలన్నీకూడ "ఇది ఉండకూడదు" అని వారు అభిప్రాయం చెప్పినప్పుడు కొన్ని చిక్కులు రావచ్చును. మనది ప్రజాస్వామ్యము. ఇండిపెండెంట్ జ్యుడిషియరీ ఉన్నది. అన్నీ పబ్లిక్‌యే. ఇందులో రహస్యం ఏమీలేదు. లా కమీషన్ రిపోర్టులో ఉన్నది కాన్‌ఫిడెన్షియల్ అయినప్పటికీ, యీ చర్చలద్వారా, వారు యీ ప్రొవిజన్ ఇట్లా ఉంచటానికి ఏకీభవించలేదని అభిప్రాయము వెలిబుచ్చినట్లుగా కూడ ప్రజలకు తెలుస్తుంది. తెలిసినపుడు, దీనిని ఎవరూ కోర్టుకు తీసుకువెళ్ళకుండా, సవాల్‌చేయకుండా, ఉంటారని నేనుగాని, సెలక్టుకమిటీలో మరెవరుగాని అభిప్రాయ పడ్డారని నేను అనుకోను. మంత్రిగారి విషయం వారి ప్రసంగంలో చెబుతారు. ఈ నూతన చట్టం ద్వారా ముందుముందు ఏమైనా చిక్కులు వస్తే, అప్పుడు ఏమి చేయాలన్నది తప్పకుండా గవర్నమెంట్ ఆలోచించి, ఆ తీర్పుల దృష్ట్యా, అవసరమైతే ఇంకో సవరణ తీసుకువస్తారు కాని, అంతమాత్రములో యీ బిల్లులో ఉన్న అభ్యుదయ అంశాలయొక్క లస్టర్, వాటియొక్క ఖ్యాతి, కీర్తి తగ్గిందని అనుకోవటం అంత సరైన అభిప్రాయం కాదని నేను అనుకొంటున్నాను. విశ్వనాథంగారు దయార్కీ ట్రయార్కీ అయింది అన్నారు. స్థూలంగాచూస్తే వారి అభిప్రాయంతో కొంతవరకు ఏకీభవించవచ్చును. డయార్కీనుండి ట్రయార్కీ అయినది. అయితే మధ్యమార్గం ఏదో కావాలి. వారు చెప్పినట్లు, 1933 లో అప్పుడు ఉన్నటువంటి మూడు సెక్షన్స్‌లో ఎక్కడైతే చైర్‌మన్ పేరు ఉన్నదో, అక్కడ ఆ చైర్‌మెన్ అన్న పేరు కొల్బెరిలాగా గారు ఒక ప్రయివేటు సభ్యునియొక్క తీర్మానంమీద తొలగించి, "కమీషనర్" అని పెట్టారు. మూడు సెక్షన్స్‌లోనే చైర్‌మెన్ పేరు పెట్టారు. ఒక సెక్షన్—చైర్‌మెన్ ఎన్నిక అవటం, వైస్‌చైర్‌మెన్ ఎలక్షన్‌ను ఆయన కండక్టు చేయటము, రెండవసెక్షన్—చైర్‌మెన్ మీటింగ్ నోటీసులు ఇవ్వటం, మూడవ సెక్షన్—మీటింగ్స్ ప్రిసైడ్ చేసి ఆ మినిట్స్ మెయిన్‌టెయిన్ చేయటం. నాలుగవసెక్షన్ వారు చెప్పలేదుగాని—గ్రామాలలో ఉన్న రేట్‌పేయర్సు అందరిచేత చైర్‌మెన్ చివాట్లు పడటం; అని అనుభవంవల్ల మనకు తెలిసింది. ఎందుకంటే, చైర్‌మెన్‌కు ఇంకేమీ పనిలేదు, వారేదైనా చేస్తే, ఇప్పుడు గోపాలకృష్ణయ్యగారు చెప్పినట్లు, ఇంటరుఫియరెన్సు విత్ ది ఎక్జిక్యూటివ్ ఫంక్షన్స్ అని యీరిమూవల్ సెక్షన్ చైర్‌మెన్ నెత్తిన కోరులాగా వ్రేలాడుతూఉంటుంది. ఏ చైర్‌మెన్ ఎప్పుడు అదృశ్యమవుతాడో నమ్మకం లేకుండా ఉన్న పరిస్థితి ఉన్నమాట నిజము. ఆ పెండ్యులమ్ ఎక్స్‌ట్రీమ్‌కు వెళ్ళిన పెండ్యులమ్ 1933 నాటికి ఏ స్థితిలో ఉన్నదో, ఆ స్థితికి తీసుకురమ్మని మద్రాసులో ఛాంబర్ ఉండగా. [illegible] మాట యధార్థం కాని, అప్పటికి ఇప్పటికి పరిస్థితిలో [illegible] వచ్చింది. ఇప్పుడు ఎదర్ట్రాంప్చైజ్

వచ్చింది. 700 సంవత్సరాలుగా ప్రజాస్వామ్యం అమలుజరుగుతున్న, మదర్ ఆఫ్ పార్లమెంటు అని ఖ్యాతి పొందిన ఇంగ్లండ్‌లో అనుభవశాలురైనవారిని ఆల్‌డర్‌మెన్‌గా పెట్టి, అది మంచిదని ఆచరణలో చూపించిన ఆర్‌డర్‌మెన్ పద్ధతి పనికిరాదని మిత్రులు సర్వేశ్వరరావుగారు విమర్శించారంటే, దానినిగురించి ఏమి చెప్పాలో నాకు తెలియకుండాఉంది. ఈ విధంగా ట్రయిఫరుకేట్ ఒకవిధంగా మంచిది కాకపోయినా, మారిన పరిస్థితులదృష్ట్యా, అడర్మ్రాంచై దృష్ట్యా ఇప్పటిపరిస్థితిలో అలాచేయవలసివచ్చి మంత్రిగారు ఆ విధంగాపెట్టారు. అయినప్పటికి, వాటికి ఉన్న అధికారాలలో చాల వరకు మంత్రిగారు మళ్ళీ యీ చర్చలు దృష్టిలోపెట్టుకొని వారే సవరణలు ఇచ్చి, చాలా మార్పులు చేశారు. ఒరిజనల్‌బిల్లులో 80 రు. అంతకంటె తక్కువ జీతం ఉన్న ఉద్యోగాలన్నీ సెక్రటరీ వేసే అధికారం ఇచ్చారు. కాని, మంత్రిగారు సభ్యులయొక్క అభిప్రాయం తెలుసుకొని, చైరుమెన్, ఆ అధికారం ట్రాన్స్‌ఫరు చేశారు. అది మంచి మార్పు అని అందరూ అంగీకరించకతప్పదు. కౌన్సిలు, ఎగ్జిక్యూటివ్‌కమిటీ, చైర్‌మెన్, సెక్రటరీ, ఇంకా డిపార్టుమెంట్ హెడ్స్ వీరందరూ ఉన్నారు. వీరిందరినీ కో-ఆర్డినేట్ చేయటానికి ఒరిజినల్‌బిల్లులో ఒక గేప్ కనబడుతున్నది. ఆ గేప్ సవరించకపోతే, పరిపాలన సౌలభ్యంగా, సౌష్టవంగా, జరగటానికి అవకాశం లేదని గుర్తించి మంత్రిగారే ప్రభుత్వం తరపున ఒక సవరణ ఇచ్చారు. ఆ సవరణ ప్రకారం ఇప్పుడు మన ఎదుట బిల్లులో ఉంది. ఇప్పుడు యీ బిల్లులో చైర్మన్‌కు ఓవరుహాల్ ఎడ్మినిస్ట్రేషన్ కంట్రోలు ఉన్నది. ఆఫీసర్స్—ఫలానా ఆఫీసరు ఎఫిసియెంట్ ఆఫీసరు అవునా, కాదా, ఆనెస్ట్ ఆఫీసరు అవునా, కాదా, కో-ఆప్‌రేషన్‌స్పిరిట్ ఉన్న ఆఫీసర్ అవునా కాదా, అని ఆఫీసర్సు అందరియొక్క కానిఫిడెన్షియల్ షీట్స్‌లోరిమార్క్స్ వ్రాసేఅధికారం—వెనక రత్న సభాపతి మొదలియారు కమిటీ నివేదికలోఉన్న సిఫార్సులను ఆమోదించి వారు సవరణ తెచ్చారు. ఇదికూడచెప్పకోతగిన ప్రసంశ నీయమైన మార్పేకదా. 100 కి 100 పాళ్లు మార్పు లేదంటారు. అది ఏ శాసనంలో కూడ తీసుకురావడం, యీ ప్రజాస్వామ్యంలో అసంభవము. G C.M (గ్రేటెస్ట్ కామన్ మెజర్స్) ఉన్నదని వారు కూడా అంగీకరిస్తున్నారు-ఎంక్రోజ్‌మెంట్ విషయంలో గోపాలక్రిష్ణయ్య గారు స్కావెంజర్స్ గురించి అలహాబాద్ మునిసిపాలిటీపై నెహ్రూ విమర్శగురించి చెప్పారు. నెహ్రూగారు విమర్శించిన బిల్లు ఇవాళరద్దు అయిపోయినది కాబట్టి ఇప్పుడు యీ 391 సెక్షన్స్ లో కొత్తబిల్లు వచ్చింది. నెహ్రూ గారు వారి ఆటో బయాగ్రఫీలో మునిసిపల్ సంఘాన్ని ఉక్కుఫ్రేమ్‌క్రింద పోల్చారు.

It is a steel frame which does not admit of any expansion or contraction. It is neither autocracy nor democracy. It is a cross between the two.

అని అన్నారు "cross between the two" అనే పరిస్థితి చివరకు శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య గారి చేతిలో అది సాధ్యమైపోయింది. ప్రజాస్వామ్య సిద్ధాంతాలకు అనుగుణ్యంగానే యీకొత్త బిల్లు మన ఎదుటకు వచ్చింది. అయితే "పవర్స్ అన్నీ వారి చేతిలోవున్నాయి. ప్రతిరోజు హైద్రాబాద్‌కు రావలసిన అవసరం వుంటుంది" అని విశ్వనాథం గారు చెప్పారు. అదికొంతవరకు నిజమే. మనం ఆగాలి యన్ షిప్‌ను అంగీకరించుటయా లేదా, అంతే మనం రోజు చూస్తునేఉన్నాము. రోజు హైదరాబాదు నగరంనుండి ఢిల్లీ నగరానికి విమానంలో మన ఉద్యోగస్తులు, మంత్రులు ఎందుకువెడుతున్నారు చెప్పండి. ప్లాను విషయంలో ఇంకా అనేక విషయాలలో, ప్రతి చిన్నవిషయంలో స్టేటుగవర్నమెంట్ కేంద్రాన్ని సంప్రతించటానికి రోజూ ఢిల్లీ వెళ్లేటటువంటి సాంప్రదాయం, ఆచారము, యీ 17 ఏళ్లుగా వుంటున్నది. కాబట్టి చిన్న పురపాలకసంఘం విషయంలో అక్కడ ఉన్న చైర్‌మన్‌గాని, ఉద్యోగస్తులుగాని, పార్టీవారుగాని ఇక్కడకురావటంలో ఆశ్చర్యములేదు. అయితే final powers వారి చేతిలో ఉన్నాయా లేదా అనేది ఆలోచించాలి. కొన్నిటిలో ఉన్నాయి. ఇందాక నేను మనవి చేసినట్లుగా removal మొదలైన వాటిల్లో. దీనిలో యింకొకటి నేను అభిప్రాయపడుతున్నాను. ఈ క్రొత్త బిల్లు లో Appellate Commission అని ఒకటే పెట్టారు ఈ పన్నులకు final appeal council కు ఉండేది. Council కు ఇప్పట్లయితే Council పన్నులు తగ్గిస్తున్నదని ఆ Appellate Committee కి ఉన్నటువంటి అధికారాలు తీసివేయడం, కొన్నాళ్ళు అయినతరువాత అధికారులు యివ్వడం బాగాతగ్గించారు. ఇప్పుడు ఆర్థికపోషణ కే చాల భంగం కలుగుతున్నదని కమిషనర్ గారు రిపోర్టు పంపడం వీనివల్ల చాలచికాకు ఏర్పడుతున్నందువల్ల Appellate Commission అనేటటువంటి provision ఒకటి పెట్టారు. Chairman కు Council కు వచ్చినటువంటి అధిక అధికారాలు అవన్నీ మనం balance sheet తయారుచేసి assets క్రింద వేసినట్లయితే appellate Commission అనేది నష్టం అని ఒక విధంగా ఒప్పుకు తీరాలి. ఇదివరకు Council కే appeal powers యివన్నీ ఉండేవి. ఈ Council వారు చేసిన నిర్ణయం appeal మీద final అయిపోయేది. అయితే కొందరు వెళ్ళి కోర్టులో challenge చేశారు అనుకోండి. అది వేరేసంగతి. ఇప్పుడున్నటువంటి పరిస్థితిలలో గత 10 సంవత్సరాలయొక్క అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వంవారు ఈ appellate కమీషన్ అనే నిర్ణయం చేశారు. దీనిలో ఒక మంచి provision ఉన్నదని మనవి చేస్తున్నాను. Appellate Commissioner Reginal Director అయినప్పుడు వారి appeals అన్నీ కూడ in consultation with the Chairman వెయ్యమన్నారు. అవి కొంత

వరకు silver lining in the dark clouds ఏమోనని అనిపిస్తున్నది. కొంత కాలం experiment చేసి దాని వల్ల మనకు ఏమైన నష్టాలుగాని ప్రతిబంధం గాని వచ్చినట్లయితే అవన్ని ఈ శాసనసభవారు, పురపాలక సంఘాల chamber అనుభవనీయులైన వెంకట్రామయ్య గారి దృష్టికి వస్తే వారు తప్పకుండ అప్పటి పరిస్థితులను బట్టి, ఆ అనుభవాన్ని బట్టి ఏవిధంగా దానిని సవరణ చేయాలో, చేయడానికి వారు వెనుకాడరని నేను అభిప్రాయపడుతున్నాను. పాకీవారి విషయంలో, నైట్ సాయిల్ చేతితో ముట్టుకోకుండా తీసివేయాలి అనేవిషయంలో వావిలాలగోపాలకృష్ణయ్య గారితో ఏకీభవిస్తున్నాను. నేను పురపాలక సంఘ అధ్యక్షుడుగా ఉన్నకాలంలోనే బళ్ళ మీద తీసుకు వెళ్ళడం, దున్నపోతు లాగుడం బండిచక్రం విరిగి ఆ దున్నపోతు ఎక్కడో పడిపోవడం, నైట్ సాయిల్ అంతా అక్కడే పడి పోయి ఆ వీధినిపోకుండ ఒక రోజంతా కరాబు అయి పోవడం, యిటువంటి దృశ్యాలు అనేకం ఉండేవి. ఇప్పుడు సైకిల్ రిక్షాకు బిన్ fix చేసి పాతికదొడ్లకు ఒక సైకిల్‌రిక్షా అని బండి తీసివేసి బిన్నులు పెట్టారు. ఈ బిన్ను తీసుకు వెళ్ళి ఏయింటి ముందరపెడితే అక్కడ ఆ బిన్ను ఉన్నంతవరకు ఆయింట్లో పిల్లలు వాళ్ళు అన్నం తినడానికి అవకాశంలేదు. మా ఊళ్ళో అజిత్‌సింగ్ గారు స్పెషల్ ఆఫీసర్ గా ఉన్నప్పుడు వెంకట్రామయ్యగారు మాఊరు వచ్చినపుడు చూపించారు. మాపిల్లలు అన్నంతినడం లేదు. ఈ పాకీడబ్బతీసుకువచ్చి యిక్కడపెట్టారు అని చెప్పారు. అదిమాత్రం 1964 వ సంవత్సరంలో చాల హేయమైనటువంటివిషయం. అది remove చేయడానికి సైకిల్‌రిక్షా ఏర్పాటుచేసినట్లయితే వెనువెంటనే పాతికదొడ్లలో ఉండేటటువంటి నైట్‌సాయిల్ dumping ground కు వెళ్ళిపోవడానికి అవకాశం ఉంటుంది. అప్పుడు లారీలు, ట్రాక్టర్లకు పెట్టవలసినఖర్చు కూడ మనకు తగ్గిపోతుంది. 15,20 వేల రూపాయలు పెడితేగాని ఒక tractor రాదు. రూ, 20 వేలలో కావలసినన్ని సైకిలురిక్షాలు వస్తాయి. కాని ఆ సూచనను అప్పట్లో ప్రభుత్వం ఒప్పుకోనందువల్లనో ఉద్యోగస్తులు ఒప్పుకోనందువల్లనో అది అమలుజరగడానికి అవకాశంలేక పోయింది. మొన్ననే నేను విని సంతోషించాను. కేంద్ర ప్రభుత్వం యిటీవలనే మల్కానీ కమీషన్ అని వేశారు. అదృష్టవశాత్తు మల్కానీ కమీషన్ వారు కూడ సైకిల్‌రిక్షా description వేసి వారు ఒక typed design కూడవేసి ప్రతి పురపాలకసంఘం కూడ నైట్‌సాయిల్ remove చేయాలని సిఫార్సు చేశారని ఒకస్నేహితుడు చెప్పాడు. దానిని అమలు జరిపినట్లయితే గోపాలకృష్ణయ్య గారు ఆశించినట్లుగా నైట్‌సాయిల్‌ను వాళ్ళువెవరూ చేతితో ముట్టుకోకుండా, ఎవరి యింటిముందర ఈ డబ్బాలు పెట్టకుండా ఈగలు, దోమలు, చేరి దుర్గంధంతోపాటు రోగాలనుకూడ వ్యాపింప చేయకుండా ఈప్రమాదం తప్పుతుంది. అందువల్ల వెంకట్రామయ్యగారు ఈ బిల్లును రూపొందించడంలో ఎంత శ్రద్ధబూని పని చేశారో, దీనిని శాసనంచేయించడానికి అతితక్కువకాలంలో ఎంత శీఘ్రగతిని కృషిచేస్తున్నారో అదే

speed తో అదే పట్టుదలతో సైకిల్‌రిక్షాల ద్వారా నైట్‌సాయిల్ remove చేయించాలి, అందుకు కావలసిన rules అన్నీ వారు తయారుచేసినట్లయితే యిప్పుడున్న ఆర్థిక పరిస్థితులలోనే పట్టణాలలో ఉండే నైట్‌సాయిల్ న్యూసెన్స్ చాలవరకు తగ్గుతుందని నేను అభిప్రాయపడుతున్నాను. Scavangers' edonies కట్టించడంలో కూడ మల్కానీ కమిషన్ యొక్క recommendations అన్నీ ఉన్నాయి. వాటి నన్నిటిని కూడ State ప్రభుత్వం పురపాలక సంఘాలు earnest గా ఆలోచించి వాటిని కూడ రూపొందించి అమలు జరపడానికి తప్పకుండా కృషిచేస్తారని మనం ఆశించవచ్చు ఇంకా అనేకవిషయాలు ఉన్నప్పటికి Regional Committee నుంచి ఈ బిల్లు మళ్ళీ సభవారి ఎదుటకు వస్తుంది కనుక ఆ time లో యింకా వివరాలలోకి వెళ్ళి చర్చించటానికి అవకాశం ఉంటుంది. ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలుచెపుతూ నేను సెలవు తీసుకుంటున్నాను.

(Mr. Speaker in the Chair)

శ్రీ ఎమ్. రామగోపాలరెడ్డి :— అధ్యక్షా, మినిష్టర్ గారికి వ్యతిరేకంగా నాది ఒకచిన్న complaint. ఇంతకుపూర్వం వారు బిల్లు ప్రవేశపెట్టినప్పుడు చక్కని తెలుగు భాషలో ప్రవేశపెట్టి చేసినారు. ఇప్పుడు ఒక voluminous book అయినందున యింగ్లీషు లోనే ప్రవేశపెట్టినారు. అయినా ఫరవాలేదు. ఇంగ్లీషు వస్తుంది కనుక చదువుకొన్నాము. ఈ మునిసిపాలిటీల బిల్లు ఆంధ్ర ప్రదేశ్‌లో దాదాపు 50,00 లక్షల జనాభాకు సంబంధించినబిల్లు. వారి ఆరోగ్యానికి సంబంధించిన బిల్లు. అందువలన దీనిని చాల దీర్ఘంగా ఆలోచించి కొన్నిసూచనలు నేను చేయదలచుకొన్నాను. ఇప్పుడు ఈ బిల్లు చదివినంతమాత్రాన ఒక ఉద్దేశ్యం ఏర్పడుతున్నది. చాల అధికారాలు గవర్నమెంటు వద్దపెట్టుకొన్నది. గవర్నమెంటు కాంగ్రెసు గవర్నమెంటు. అందులోచాల కాకలు తీరిన వ్యక్తులు ఉన్నారు కనుక ఎక్కువ అధికారాలు ఉన్నాగాని ఎవరుకూడ ఆందోళనతో తొందర పడవలసిన అవసరములేదు. కాని ఈ అధికారం శాశ్వతంగా ఒకపార్టీ చేతి లోపల ఎప్పటికీఉండదు. వారసత్వహక్కు ప్రకారంగా ఈ అధికారం మళ్ళీ కాంగ్రెసుకు లభిస్తుంది. అని మనం అనుకొనే ఆసక్తిలేదు. ఈ ప్రభుత్వం ఎప్పుడైనాగాని ఎన్నికలద్వారామారితే మారవచ్చు. ఎన్నికలద్వారా ఈ ప్రభుత్వాన్ని మార్చేహక్కు

(Quorum bell was rung).

ప్రజలకున్నది. ఇంత విస్తృత అధికారాలు యింకో పార్టీ చేతులలోకి పోయినట్లయితే అతి సమంజసమైన విషయము [illegible] చేయవలసి ఉంటుంది. ప్రతి మునిసిపాలిటీని supersede చేసే అధికారం ఉన్నది. ప్రసిడెంటును పైన ప్రెసిడెంటును తీసి వేసే అధికారం ఉన్నది. [illegible] వారు పెట్టుకొన్నారు. ఎక్కడైనా

ప్రెసిడెంటునుగాని, యితర సభ్యులనుగాని తీసివేయవలసిఉంటే అవిశ్వాసతీర్మానం ద్వారా వారిని తీసివేయవచ్చు. ఇంతకుపూర్వం శాసనంలో కూడ dissolution చేసే అధికారం గవర్నమెంటుకు ఉంది. కాని ఆ dissolution చేసినతరువాత period 6 మాసాల్లో తిరిగిఎన్నికలు జరుపవలసివుంది. కాని యిప్పుడు 6 మాసాలు గడువును 2 సంవత్సరాలు పెంచినారు. ఏదైనా అభివృద్ధి జరిగితే ఉత్పత్తిలో అభివృద్ధిజరగాలి గాని యిటువంటి కఠినమైన శాసనాలలో అభివృద్ధిజరిగితే యింకా కఠినత్వం ఏర్పడు తుందని నేను మనవిచేస్తున్నాను. 6 మాసాలుగడువుమ రెండు సంవత్సరాలు చేసే బదులు 6 మాసాలనుంచి 3 మాసములకు తగ్గించినట్లయితే చాలమంచిగాఉండేది. అది కూడ కొంత అభివృద్ధి అని అనిపిస్తుంది. అందుకోసం మంత్రిగారు ఈ విషయం విచారించాలి. సభ్యులందరు ముఖ్యంగా కాంగ్రెసుసభ్యులు దీనిని విచారించి తగు సవరణ తీసుకువచ్చి మంత్రిగారు అందరి హర్షాన్ని ఆమోదాన్ని పొందు తారని నేను కోరుతున్నాను మునిసిపాలిటీలకు కొంత ఆదాయం ఉన్నది. ఇది మన ఆరో గ్యానికి సంబంధించిన విషయమని నేను మొదలేచెప్పాను. పట్టణవాసులు మంచి ఆహా రమును, భుజిస్తారు, కొన్ని వస్తువులు ఎక్కువవాడతారు, కొంతమంచిగా మెదులుతారు అనే సంగతి అందరికితెలిసినవిషయమే. గ్రామాలలో యింతమంచిగా ఆహారం దొర కదు అని అందరికితెలుసు. ఆరోగ్యంలో పోల్చి చూసినట్లయితే గ్రామాల ప్రజల ఆరోగ్యం బాగా ఉంటున్నది. పట్టణవాసుల ఆరోగ్యం కొంత తగ్గి ఉంటున్నదని అందరికితెలుసు. దానికి కారణం ఏమిటి ; ఏ మునిసిపాలిటీకి వెళ్ళినాగాని ముక్కుకు బట్ట పెట్టుకొని పోవలసినపరిస్థితి ఏర్పడుతుంది. గాని ముక్కుకు బట్ట తీసివేసి యధే చ్ఛగా గ్రామాలలో నడచినట్లు పట్టణాలలో నగరాలలో నడిచేవీలులేదు. దానికి కారణం ఒక్కటే. ఒక్కొక్క మోరీ ఎన్నోరోజులదాకా సాఫ్ చేయక అట్లనే ఉంటుంది. దుర్వాసన దుర్గంధం ప్రబిలిఉంటుంది. అందుకోసం కొద్దిమొత్తాలు ప్రభుత్వంనుంచి grants రూపేణాగాని, loans రూపేణాగాని మునిసిపాలిటీలకు యిచ్చినట్లయితే మునిసిపాలిటీలు drains అన్నీ ఒకసారి బాగుచేయించేవీలు ఏర్పడుతుంది. మనకు ఉన్న towns చాల తక్కువ. ఉన్న towns యింతహీన స్థితిలోఉన్నాయి. కనుక ప్రభుత్వం వీని విషయంకూడ విచారణ చేయాలని నేను కోరుతున్నాను. Obligatory expenditure అని ప్రభుత్వం చెప్పింది. అక్కడక్కడ ఉద్యాన వనాలు పెంచాలని చెప్పారు. ఎక్కడెక్కడనో ప్రభుత్వమే ఖిళదీకరిస్తే బాగుండేదని తమ ద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. సదుద్దేశముతోనే పెద్దఏరియాను తీసుకుని చెట్లు వే స్తున్నారు. తర్వాత వాటినిచూసిన పాపానపోరు. ఒకమనిషికి గుండుచేసి అక్కడ యింత యిక్కడ యింత జుట్టువదిలేస్తే ఎలావుంటుందో యీ పార్కులు ఆ విధంగావుంటు న్నాయి. ఈ హీనపరిస్థితిని తొలగించాలి. అయిదారు లక్షల ప్రజల ఆరోగ్యం కాపాడ

వలసిన బాధ్యత తనపై వున్నదని ప్రభుత్వం అనుకుంటే పార్కు విషయంలో గట్టి శ్రద్ధతీసుకోవాలని మనవిచేస్తున్నాను. అంతేగాక ఇందులో కంపల్సరిగా యింత జనాభా కలిగిన ప్రాంతంలో యిన్నిపార్కులువుండాలనే విధంగా వ్రాయకపోయినట్లయితే వారు మరచిపోతారు. తమరాజకీయాలలో పడిపోయినవాటిని గుర్తించరు. ఆ విధముగా యిందులో పొందుపరచవలసిందిగా కోరుతున్నాను.

లేకపోయినట్లయితే ఆ విషయంలో వారు నిర్లక్ష్యభావంతో మెలగుతారని మరొకసారి మనవిచేస్తున్నాను. ఇంతకుముందు శ్రీ విశ్వనాథంగారు చెప్పినట్లుగా అసెంబ్లీకి, పార్లమెంటుకు, లేక యితరసంస్థలకు ఏ అధికారాలు వున్నవో ఆప్రాంతంలోని జనాభాకు సంబంధించినంతవరకు ఆ మునిసిపాలిటీకి కూడా ఆ అధికారాలు వుండాలి. ఎందుకంటే —— గ్రామపంచాయతీ ఆక్టు చేశాము. పంచాయతీలకు గ్రామాలలో కొన్ని అధికారాలను యిచ్చాము. మునిసిపాలిటీల విషయం వచ్చేటప్పటికి కొన్ని అధికారాలను తీసుకోవాలనే విధంగా ఆక్టు చేయబడుతున్నదా అనే ఊహ తట్టకపోవడం లేదు. ఈ పద్ధతిని ప్రభుత్వం వదలిపెడితే బాగుంటుందని తమద్వారా మనవిచేస్తున్నాను. ఎందుకంటే—డెమోక్రసీ మనదేశంలో శాశ్వతంగా వుండాలంటే గ్రామాలలో మునిసిపాలిటీలలో, మన future legislative, parliamentarians ఎవరయితే కోరుతున్నారో వారికి అది training groundగా మునిసిపాలిటీలను. పంచాయతీలను వాటు కోవలసివుంటుంది. ఆచిన్న పరిధిలో వారికి సర్వాధికారాలు వుండకపోతే ప్రజాస్వామ్య తంత్ర సామ్యవాదానికి మొట్టమొదటనే గొడ్డలి దెబ్బగా అవుతుందని మనవిచేస్తున్నాను. అందుచేత, ప్రభుత్వం యీ మెంటల్ రిజర్వేషన్స్ పోగొట్టుకుని ప్రజలను పూర్తిగా నమ్మి. వారికి పూర్తి హక్కులు అప్పగిస్తే దేశాభివృద్ధికి మేలుచేసిన వారమవుతామని మనవిచేస్తున్నాను. ఎవరు పోయి సప్రెండు చేయమంటారో, వ్యతిరేక పార్టీవారు డిసాల్యూజన్ చేయమంటుందేమోననే భయంతో కౌన్సిల్ చైర్మన్లు వుండవలసి వస్తున్నది. కేరళలో ప్రభుత్వం డిస్మాల్ చేయాలంటే ఎంతో తర్జనభర్జన జరిగి సుప్రీంకోర్టుకు రిఫరుచేయవలసి వచ్చింది కూడా. ఇక్కడ దీని గూర్చి లీగల్ డిపార్టుమెంటుకు రిఫర్‌చేస్తాం, తర్వాత దాని రద్దుచేస్తాం, వారు హైకోర్టుకు పోయి రిట్ వెయ్యాలా; అని చాలా అవస్థ పడతారు. అందువల్ల, యిది [illegible] దోహదం యిచ్చినట్లుగా అవుతుంది కాబట్టి, సర్వాధికారాలు వారికి యిచ్చి [illegible] యింటర్‌ఫియరెన్స్ తక్కువచేస్తే వారు బాగా ప్రవర్తించడానికి [illegible] మనవిచేస్తున్నాను. ప్రతినిత్యం వారిని [illegible] అని చెబుతూవుంటే వారు స్వశక్తితో [illegible] వచ్చే పదిసంవత్సరాలలో యీదేశంయొక్క [illegible] వచ్చే ఇరవై సంవత్సరాలలో ఎట్లావుండాలో [illegible] చేస్తే.

దృఢతరం అవుతుంది. ప్రభుత్వం సంకుచితబుద్ధితో, లోపలభయంపెట్టుకుని చేస్తున్నట్లు యీ అక్టు బుజువుచేస్తుందేమో కాబట్టి ప్రభుత్వం వారికి సర్వాధికారాలను యిస్తామని శాసనాన్ని తీసుకువస్తే మన ఆశయాలను సాధించినవారం అవుతామని మనవిచేస్తున్నాను. ఇతరదేశస్థులు అప్పుడప్పుడు వస్తూవుంటారు. ఇతరదేశాలు, ఇంగ్లండు, అమెరికా మొదలైన దేశాలలో యింత అనారోగ్యమైన పరిస్థితులుంటే అక్కడ ఒక్కరు కూడా మిగలకుండా చనిపోయి వుండేవారు. ఇక్కడ యింత uncleanliness వున్నప్పటికి మనకు సూర్యరశ్మి ఎంతో ఎక్కువగా వుండుటచేత క్రిమికీటకాలు నశించిపోతుండడం వలన కొంతవరకైనా ఆరోగ్యంగా బ్రతుకుతున్నాం. కనుక వారికి సర్వాధికారాలు యిస్తూ ఒకమంచిశాసనాన్ని అమలుజరపడానికి ప్రయత్నించవలసిందిగా కోరుతున్నాను. మిమ్ములను నమ్మి మీకు సర్వాధికారాలుయిస్తూ మేము అటువంటి శాసనాన్ని తీసుకొచ్చాము. అని మనం చెప్పుకోటానికి కూడా అవకాశం కలుగుతుందని మనవిజేస్తున్నాను. అందువలన ప్రభుత్వం అన్ని అధికారాలు తన చేతిలో పెట్టుకొనకుండా, ప్రజాప్రతినిధులపై నమ్మకంవుంచి ప్రజలకు మీరు సేవచేసే అవకాశాలు కల్పించవలసిందిగా తమద్వారా ప్రభుత్వాన్ని మరొకసారి కోరుతూ విరమిస్తున్నాను.

శ్రీ పి. రాజగోపాలనాయుడు :— అధ్యక్షా, ఈ మునిసిపాలిటీబిల్లు తీసుకువచ్చినందుకు యిద్దరిని అభినందించవలసివున్నది. ఆ ఇద్దరు ఒకచోటనేకూర్చున్నారు. దీనిని రూపొందించటానికి శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డిగారు ప్రయత్నించేశారు. దానికి తిరిగి రూపకల్పన చేసినవారు వెంకట్రామయ్యగారు. అందుచేత ఆ యిద్దరిని అభినందించవలసివున్నది. ఈ అభినందన ఒక్కవిషయాన్నిగురించి అదీ-ఈ రెండు ప్రాంతములలోని శాసనాలను ఏకీకరణచేసినందుకు సెలెక్టు కమిటీలోగాని యితరత్రాగాని యిందులో చాల మార్పులు చేయబడినట్లు చాలా మంది చెప్పారు. అయితే, ప్రభుత్వం యింకా కొన్ని విషయాలలో కఠినంగానే వున్నదని చెప్పవలసివస్తుంది: సిద్ధాంతానికి సంబంధించిన విషయాలు సాధారణంగా వారు వొప్పుకుంటారు. వాటిని కన్సెషన్స్ అనుకొనవలసిన అవసరంలేదు. Fundamental principles లో మార్పులుతెస్తే కన్సెషన్సుచూపించినట్లు అనుకోవచ్చు. అటువంటి కన్సెషన్స్ ఏమీ ఇవ్వలేదని చెప్పవలసివస్తున్నది, శ్రీ చలపతిరావుగారు మాట్లాడుతూ 'వావిలాల గోపాలకృష్ణయ్యగారు కౌన్సిలర్‌గా కూడలేరు' అన్నారు. కౌన్సిలర్‌గా ఎవరువుండినా లేకపోయినా పరిపాలనలో వారెటువంటి కష్టాలు ఎదుర్కొనవలసి వస్తున్నదో ప్రభుత్వం ఎవరిని, ఎప్పుడెప్పుడు తీసివేయడానికి ప్రయత్నిస్తుందో అనుభవంలో చూడడమేగాక, చలపతిరావుగారి వంటి స్నేహితులుకూడ చెబుతున్నారు కాబట్టి దానిని గురించి ప్రభుత్వం గమనించాలని చెబుతున్నాం. వార్డుల విభజనలో చాలచోట్ల అన్యాయాలు జరిగినవిషయం మంత్రిగారికి కూడా తెలుసు, ఎందుకంటే-మునిసిపల్‌ఎన్నికలలో ఆయన ఎక్కువ

రాజకీయజీవితములో గడిపివున్నారు. వార్డులవిభజనములో ఎన్నోకష్టాలు అనుభవించినవారు. చైర్మన్‌కావలసివచ్చినప్పుడు ఎన్నోచిక్కులు పడవలసివచ్చింది అందువలన తమ అనుభవాన్ని దీని రూపకల్పనలో పొందుపరిస్తే బాగుంటుంది. పంచాయతీల వార్డుల విభజన చాలవరకు ఒక దశకు తెచ్చారు. వార్డుల విభజన చేయడంలో ఏ మాత్రం పక్షపాతానికి కూడ వీలులేకుండా పోయింది. ఇప్పటికి రీజనలు కమిటీకి పోతున్నది కాబట్టి పంచాయతీలకు వార్డుల విభజనలో రూపొందించిన రూల్సు వంటివి యిందులోకూడ పెట్టడానికి ఆలోచించాలని కోరుతున్నాము. సెలక్టు కమిటీలో కన్సెషన్సు యిస్తూవచ్చారు. అట్లాగే. రీజనలు కమిటీ ఆలోచించి తిరిగి అసెంబ్లీకి వచ్చినతరువాత మేము చేప్పే సవరణలుకూడ సక్రమంగా వున్నాయని వారికి తోచినప్పుడు కారీ అని చేయడానికికూడ వీలు కలిగించాలని కోరుతున్నాను. వార్డుల విభజన విషయంలో పరిపాలనలో వున్నవారికీ, ఇతరులకుకూడ ఏలాంటి పక్షపాతం జరగకుండా వుండాలంటే పంచాయతీల నిర్మాణానికి సంబంధించి చేసిన రూల్సువంటివి చేయాలని కోరుతున్నాను. ఎక్జిక్యూటివ్ కమిటీ విషయం ఒకటున్నది. చైర్మనుమీద విశ్వాసరాహిత్య తీర్మానం తేవడానికి వీలున్నది. అట్లా తీర్మానంవచ్చి చైర్మను దిగిపోయినా, ఆ ఎక్జిక్యూటివ్ కమిటీయే వుంటుంది. చైర్మనుయొక్క బలాన్నిబట్టి ఎక్జిక్యూటివ్ కమిటీ ఏర్పడుతుంది. విశ్వాసరాహిత్య తీర్మానంవల్ల దిగిపోయిన చైర్మనుతోపాటు వారు ఏర్పాటుచేసిన ఎక్జిక్యూటివ్ కమిటీకూడ పోయేటట్లు చేస్తే, డెమొక్రటిక్‌గా వుంటుంది. పాత ఎక్జిక్యూటివ్ కమిటీయేవుంటూ, దానితో కొత్తగా చైర్మనుగా వచ్చినవారు పనిచేయాలంటే యిబ్బంది అవుతుంది. వారికి అంతరాయం కలిగించినట్లు అవుతుంది. కొత్తగా చైర్మను వచ్చినప్పుడు మరల ఎక్జిక్యూటివ్ కమిటీ ఎన్నుకోబడేటట్లు పెట్టితే డెమక్రసీకి దగ్గరగా వుంటుందని అభిప్రాయపడుతున్నాను. చైర్మనుమీద విశ్వాసరాహిత్యతీర్మానం తెచ్చే విషయంలో చలపతిరావుగారు చెప్పిన విషయాలతో నేను ఏకీభవిస్తున్నాను. పంచాయతీ సమితుల్లో మాదిరిగా తక్కువగాఉంటారు, దాచిపెట్టుకోవచ్చు, ఒకరిద్దరిని తారుమారు చేయవచ్చు. ఏ మునిసిపాలిటీలలో అయినా ఒకటిరెండు ఓట్ల తేడాతోనే మునిసిపల్ చైర్మను అవుతూ వుంటారు. 6 నెలలకొకసారి విశ్వాసరాహిత్య తీర్మానం తేవడానికి అవకాశం వుంటే, ప్రతిసారి తీర్మానం తెచ్చి, వారిని కదలిస్తూవుంటే అడ్మినిస్ట్రేషను జరగడం కష్టం. కలతలు ఎక్కువకావడానికే అవకాశం వుంటుంది. మధ్యమధ్యలో ఎన్నికలు రావడం వల్ల యిబ్బందివుంటుంది కాబట్టి యిప్పుడువున్నట్లే వుంటే మంచిదని అభిప్రాయపడుతున్నాను. శాసనం అంటే ఎవరికి అధికారం యివ్వాలి. ఎవరు చెలాయించాలి. ఎవరిని తీసేయాలి అనేది బాగా, ఆలోచించాలి. ఈ నాడు మంత్రిగావున్న శ్రీ వెంకటరామయ్యగారు మునిసిపల్ చైర్మనుగా వున్నారు. వారు మునిసిపల్ చైర్మనుగా

వున్నప్పుడు ఇటువంటి చట్టం చేయాలంటే, బహుశః సూపర్‌సెషను పవర్సు వారు పెట్టివుండేవారుకాదేమో ననిపిస్తుంది. సూపర్‌సెషను పవరు ఎందుకు? చలపతిరావుగారు మునిసిపాలిటీలు కొత్తగా వచ్చాయి, ఎక్స్‌పెరిమెంటల్‌గా వుంటున్నాయి కాబట్టి అది చేర్చారని చెప్పారు. అడల్ట్ ఫ్రాంచైజ్ వచ్చింది కనుక సామాన్యజనం ఓటు చేస్తున్నారు, వారివల్ల యివి వచ్చాయి, కొత్త కాబట్టి మరి కొంతకాలం సూపరిసెషన్ పవర్స్ ప్రభుత్వం చేతిలో వుండాలని చెప్పారు. నేను దానితో ఏకీభవించలేకుండా వున్నాను. వందసంవత్సరాలకు పైగా మునిసిపాలిటీస్ వస్తున్నవి. అందువల్ల యివి కొత్తవి, అనుభవం కావాలి అనేదానికి ఆస్కారంలేదు. అడల్ట్ ఫ్రాంచైజ్ ద్వారా వచ్చిన మునిసిపాలిటీలయితేనే సరైనవారు రావడానికి వీలుంటుంది. పట్టాదారును, ఆస్థిపాస్థులు వున్నవారు మాత్రమే ఓటింగు చేయాలనే కాలంలో అది సరైన ప్రజాస్వామికం కాదు. అందులో సరైన ప్రతినిధులు రారని ఒకప్పుడు ఒప్పుకున్నాము. ప్రజల్లో విశ్వాసం వుంచాలి, ప్రజలే సావరిన్ బాడీ అనుకున్నాము సార్వభౌమత్వం కలిగిన ప్రజలచే ఎన్నుకోబడిన కౌన్సిలర్సు తప్పనిసరిగా బాధ్యతాయుతంగా పని చేస్తారని అనుకోవాలి, మునిసిపాలిటీలు పనిచేస్తున్నప్పుడు సూపరుసీడ్ చేయవలసిన అవసరం ఏమీవుండదు. దేనికోసమైనాసరే తీసేయవచ్చుట, ఏ ఛార్జి అయినా మోపవచ్చు, స్పెసిఫిక్‌గా ఏమీ లేదు. విశ్వనాథంగారు చెప్పినట్లుగా సూపరుసెషను అనేది ఎప్పుడంటే అప్పుడు ప్రయోగించి, వ్యతిరేకంగావున్నవారిని అణచడానికే వున్నట్లున్నది. దీనిని తీసేసినట్లయితే ప్రభుత్వం వ్యతిరేకులను అణచడానికి ప్రయత్నం చేస్తోందనే అపవాదుకూడ తప్పిపోతుంది. కాబట్టి అది తీసేయాలి. ఈ బిల్లులోని బాగోగులను గూర్చి రీజినల్ కమిటీ డిస్కస్ చేయబోతోంది. మరల వివరాలగురించి తర్జనభర్జనలు జరుగుతాయి కాబట్టి అప్పుడు మాట్లాడుకోవచ్చు. ఈ నాడు యింత స్కీము పెట్టి యీ శాసనంద్వారా సాధించదలచుకున్నది ఏమిటంటే — యీనాడు అనేక మునిసిపాలిటీలు పారజైట్స్‌గా తయారవుతున్నాయి. ప్రజలంతా మునిసిపాలిటీలు యిట్లా తయారవుతున్నాయేమిటి అనుకుంటున్నారు. మేజర్ పంచాయతీలుగా వున్న వాటిని మునిసిపాలిటీలుగా కన్వర్ట్ చేస్తామంటే అవసరంలేదు అని వారంతా రిజల్యూషనులు పాస్ చేసి పంపుతున్న విషయం మంత్రిగారికి తెలియనిదికాదు. ఎందువల్ల అట్లా చేస్తున్నారు? మేజరు పంచాయతీ కంటే మునిసిపాలిటీవుంటే బాగుండును అనకుండా మునిసిపాలిటీ వద్దంటున్నారంటే — పన్నులు హెచ్చుడమేకాకుండా మేజర్ పంచాయతీలోవుండే సౌకర్యాలుకూడ దొరకవని భయమన్నమాట. పన్నులు వసూలు చేయడానికి మునిసిపాలటీ గాని సౌకర్యాలు కలిగించడానికి కాదని తేలిపోతున్నది. బిల్లు పెట్టినప్పుడే మునిసిపల్ ఫైనాన్సెస్, రిసోర్సెస్ అన్నీ యిచ్చినట్లయితే తర్జనభర్జనలు చేయడానికి వీలుండేదేమో, కాని అలాంటిది జరగలేదు. అది కన్వెన్షన్ కాదు

కాబట్టి మంత్రిగారు అట్లా చేయలేదనుకుంటాను. అడ్మినిస్ట్రేటివ్ రిపోర్టులు అసెంబ్లీకి యివ్వడంలేదు. ఇలాంటి బిల్లులు వచ్చినప్పుడు ప్రత్యేకంగా యిస్తే మంచిదనుకుంటాను. తిరుపతి యూనివర్శిటీలో ఒక స్టూడెంటు రిసెర్చి చేశాడు. దానివల్ల తేలిందేమంటే_ మునిసిపల్ రివిన్యూలో నూటికి 70_90 రు.ల వరకు అడ్మినిస్ట్రేషను ఖర్చులు అవుతున్నాయట. ఇంత ఎస్టాబ్లిష్‌మెంట్ ఛార్జెస్ ఎందుకు అవుతున్నయో మంత్రిగారు పరిశీలన చేయించవలసిందని కోరుతున్నాను. ప్రజలు కట్టుతున్న పన్నులన్నీ ఉద్యోగస్థులకివ్వడానికే సరిపోతే ఇక ఎమినిటీస్ కలుగజేయడానికి అవకాశం ఏమి వుంటుంది? అడ్మినిస్ట్రేటివ్ ఛార్జెస్ తగ్గించకపోతే చైర్మను, ఎక్జిక్యూటివ్ కమిటీ కూర్చొని ప్రజలకు చేసేదిఏమి వుంది? సౌకర్యాలు చేయాలంటే డబ్బు కావాలి. పోర్స్పెప్ వున్నా, ఎట్లాపొదుపుచేయాలో మంత్రిగారు తీవ్రంగా ఆలోచించాలి. ఒక కమిటీనివేసి పరిశీలించడంకూడ మంచిదని అభిప్రాయపడుతున్నాను. కొన్ని మునిసిపాలిటీలలో త్రాగడానికి నీరు చాలడం లేదు. గ్రౌండ్ వాటర్ సర్వే ఇతరదేశాలలో చేయించారు. అందువల్ల ఆ మునిసిపాలిటీలు, కార్పొరేషనులు మంచినీటి సౌకర్యం కలుగజేయగలిగాయి. మన రాష్ట్రంలో గ్రౌండ్ వాటర్ సర్వే చేయించడానికి మంత్రిగారు ప్రయత్నం చేయాలని కోరుతున్నాను.

Mr. Speaker :— The House adjourned to 8.30 a. m. tomorrow, the 30th June, 64.

12- 50 P.M:— The House adjourned till Half Past Eight of the clock on Tuesday the 30th June, 64.

[redacted]